సాహిత్య గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 106 పేజీలు : 10+4 వెల : 6.50



అమెరికా వెళ్లిన మంత్రి కెటిఆర్ 2లో

అవినాష్ రెడ్డికి మళ్లీ సిబిఐ తాఖీదులు 7లో


## తేలీతేలని కన్నడ సిఎం

### ఖర్గేను కలిసిన డికె, సిద్దరామయ్య

### ఎవరి వ్యూహాలు వారివే..



**న్యూఢిల్లీ, మే 16:** కర్ణాటక ఎన్నికల్లో బిజెపి హైకమాండ్‌ను సైతం షాక్ తినిపించిన కాంగ్రెస్ అనూహ్యవిజయం సాధించి 135 స్థానాల్లో గెలిచి ఇపుడు పాలన పగ్గాలకు సిద్ధం అవుతోంది. ముఖ్యమంత్రి అభ్యర్థిత్వాన్నే పార్టీ హైకమాండ్ ఇప్పటికీ తేల్చ లేకపోతోంది. గడచిన మూడు రోజులుగా పార్టీకేడర్‌కు తీవ్ర ≫2



ప్రమాదానికి గురైన డిసిఎం

## ఉపాధి కోసం వెళ్లి.. మృత్యు ఒడిలోకి

### డిసిఎంను ఢీ కొట్టిన లారీ

### నలుగురు మృతి.. మరో నలుగురికి గాయాలు

2లో



# వడగాడ్పులతో విలవిల

## నిప్పుల కొలిమిలా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

48$^{0}$లకు చేరిన ఉష్ణోగ్రతలు

వడదెబ్బకు ఎపిలో ఆరుగురు, తెలంగాణలో ముగ్గురు మృతి

పోలవరంలో వంద ఎకరాల్లో వరికుప్పలకు మంటలు

మరో 3 రోజులు ఇదే పరిస్థితి

**న్యూస్‌నెట్ వర్క్ / ప్రభాతవార్త**

వాయువ్య భారతదేశం నుంచి వీస్తున్న ఉష్ణగాలుల ప్రభావంతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటు స్థాయిని మించి గరిష్టానికి చేరుకున్నాయి. ఏకంగా 45 నుంచి 48 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు రోడ్లపైకి రాలేని పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో సముద్ర తీరంలోని ప్రాంతాల్లో తేమతో కూడిన వాతావరణం కొనసాగడంతో ఉక్కపోతలు అధికంగాఉన్నాయి. రాత్రివేళల ఉష్ణోగ్రత్తల్లో కూడా స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి. ఉత్తరాంధ్ర, కోస్తా ఆంధ్రప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగానమోదుఅవుతున్నాయి. రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. తెలంగాణలో ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్,నల్గొండ ప్రాంతాల్లోవడగాలుల ప్రభావం అధికంగాఉంది. మంచిర్యాలలో ≫2



# నైరుతి పవనాలు 4 రోజులు ఆలస్యం!

## జూన్ 4న కేరళలోకి ప్రవేశం?

ఈ యేడు సగటున సాధారణ వర్షపాతమే

సీజన్ ద్వితీయార్థంలో 67% వర్షపాతం ఉండొచ్చని అంచనా

కొన్నిచోట్ల అధిక వర్షపాతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది కేరళలోకి కొంచెం ఆలస్యంగా ప్రవేశిస్తాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. జూన్ 4వ తేదీకి నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించే అవకాశం ఉందని వెల్లడించింది. సాధారణంగా ఏటా జూన్ 1నకేరళలోకి రుతుపవనాలుప్రవేశిస్తాయి. ఈఏడాది మాత్రం కాస్త ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. 2022లో మే 29న,2021లో జూన్ 3న,2020లో జూన్1న కేరళలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ≫2

# నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

## చెక్‌పోస్టుల ఏర్పాటుతో నిఘా పెంచండి

### వ్యవసాయ, టాస్క్‌ఫోర్స్ అధికారులతో మంత్రి నిరంజన్‌రెడ్డి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** ముందస్తు ప్రణాళికతో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్ శాఖలమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నకిలీ విత్తనాలు సరఫరా చేసే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బిఆర్ ఆంబేడ్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర డిజిపి అంజనీకుమార్,రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు,పోలీస్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై జిల్లా వ్యవసాయ అధికారులు. టాస్క్‌ఫోర్స్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయం బాగుండాలంటే రైతులకు సకాలంలో విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉండాలని అన్నారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని రసాయన ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికతో వ్యవహరిస్తున్నామని చెప్పారు. తెలంగాణలో వ్యవసాయానికి తొలి ప్రాధాన్యమని, ఈ వానా కాలానికి పత్తి,మిరప,కందులు,వరి సహా మిగిలిన అన్ని రకాలు కలిపి 18 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయని అంచనా వేశామని తెలిపారు. దేశంలో ఉన్న విత్తన అవసరాలలో దాదాపు 60శాతం మేర తెలంగాణ నుంచి సరఫరా చేస్తున్నామని, దేశానికి విత్తన భాండాగారంగా తెలంగాణ ఆవిర్భవించిందని తెలిపారు. వ్యవసాయరంగం ప్రాధాన్యతను గుర్తించిన సర్కారు 9ఏళ్లలో ఉచితకరెంటు, పంటల కొనుగోళ్లు, ≫2



# మరిన్ని వరాలు!

## రేపు రాష్ట్ర కేబినెట్ భేటీ, పలు కీలక నిర్ణయాలు

### నేడు తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్‌ఎల్పీ, ఎంపీలతో సిఎం సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** కర్ణాటక ఎన్నికలు ముగిసిన తర్వాత దేశంలో తెలంగాణతో పాటు నాలుగైదు రాష్ట్రాల్లో ఈ ఏడాది చివరలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధమవుతోంది. ఈసారిహాట్రిక్ సాధించాలని, మూడోసారి అధికారంలోకి రావాలని యోచన చేస్తున్న బిఆర్ఎస్ అందుకు అనుగుణంగా ప్లాన్ చేసుకుంటోంది.ఎన్నికవేళ ఓటర్లను మరింతగా ఆకర్షించేందుకు కొన్ని కొత్త వరాలు ముందస్తుగానే ప్రకటించేందుకు సన్నద్ధమవుతోంది. ఈనేపథ్యంలో కొత్తగా ఏర్పాటుచేసిన సచివాలయంలో తొలిసారి మంత్రివర్గ సమావేశం నిర్వహించనుంది. ఈనెల 18న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం నిర్వహించనున్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ నూతన సచివాలయంలో తొలిసారి మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయడంతో.. ఇది కూడా రెండు సంవత్సరాలు తర్వాతనే జరగనుండటం గమనార్హం. ఈ కేబినెట్ భేటీలో సిఎం కెసిఆర్ ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమావేశం చర్చించనున్నారు. జూన్ 2వ తేదీ నుంచి 21 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయించారు. అందుకు సంబంధించి కేబినెట్‌లో చర్చించి మంత్రులు,అధికారులకు ముఖ్యమంత్రి ≫2





VISIT YOUR NEAREST NEXA DEALERSHIP OR LOG ON TO www.nexaexperience.com TO AVAIL EXCITING OFFERS UP TO ₹ 49 000#.

Contact us at 1800-200-[6392] 1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

HYDERABAD: NEXA LB NAGAR (KALYANI MOTORS PH: 04071326633), NEXA MUSHEERABAD (THE MITHRA AGENCIES PH: 04067263455), NEXA RAIDURGAM (PAVAN MOTORS PVT. LTD. PH: 04071327134), NEXA LUMBINI PARK (RKS MOTORS PH: 04067263307), NEXA MALAKPET (GEM MOTORS INDIA PVT LTD PH: 04047474949), NEXA KUKATPALLY (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326576), NEXA GACHIBOWLI (JAYABHERI AUTOMOTIVE PH: 04067263427), NEXA QCITY ROAD (SAI SERVICE PVT LTD PH: 04066588133), NEXA BANJARA HILLS (VARUN MOTORS PH: 04067263433), NEXA JUBLIEE (RKS MOTORS PH: 04066588489), BEGUMPET: NEXA BEGUMPET (VARUN MOTORS PH: 040-71327598), ATTAPUR: NEXA ATTAPUR (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071328907), MIYAPUR: NEXA MIYAPUR (JAYABHERI AUTOMOTIVE PH. 9100053502), SECUNDERABAD: NEXA SAINIKPURI (VARUN MOTORS PH: 04071326630), NEXA BOWENPALLY (AUTOFIN LIMITED PH: 04071326637), WARANGAL: NEXA WARANGAL EAST (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326593), KARIMNAGAR: NEXA RAMPUR (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326572), NIZAMABAD: NEXA NIZAMABAD EAST (VARUN MOTORS PH: 04071326631), NALGONDA: NEXA NALGONDA NORTH (PAVAN MOTORS PVT LTD PH: 04071326557), KHAMMAM: NEXA WYRA ROAD (PARAMSHIVA MOTORS PH: 04071326638), MAHABUBNAGAR: NEXA MAHABUBNAGAR SOUTH (SRI JAYARAMA MOTORS PVT. LTD. PH: 04071326553), MANCHERIAL: NEXA MANCHERIAL CENTRAL (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04067263320).

SMART FINANCE
AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION
Scan to know more.
Multiple financiers
Digital Document Upload
Live Loan status
Complete transparency (associated fees & charges)

*Finance scheme details mentioned above are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. For more details, please contact your nearest NEXA dealership. Features and accessories shown may not be part of standard fitment. Black glass shade on the vehicle is due to the lighting effect. Images used are for illustration purposes only. Offers vary across variants. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice.




మంగళవారం రాజ్‌భవన్‌లో నిర్వహించిన సిక్కిం అవతరణ దినోత్సవంలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై

## మహారాష్ట్ర నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే16:** మహారాష్ట్ర నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతున్నది. మహారాష్ట్ర నుంచి ఇప్పటికే పలు రాజకీయ పార్టీలు, వివిధ వృత్తులకు చెందిన మేధావి వర్గాలు, ప్రజా సంఘాలు,తెలంగాణ అభివృద్ధిని,సిఎం కెసిఆర్ ప్రజా సంక్షేమ పాలనను చూసి బిఆర్ఎస్‌లో పార్టీలో చేరుతున్నట్లు ఆ పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇదే పరంపరలో చైతన్యవంతులైన పలు పార్టీలకు చెందిన మహిళా నేతలు బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రకు చెందిన పలు రాజకీయ పార్టీలకు చెందిన పలువురు మహిళా రాజకీయ నేతలు సహా ఇతర ముఖ్యనేతలు మంగళవారంనాడు బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ,అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వ పథకాలల్లో సింహభాగం మహిళలకే ప్రాధాన్యత కల్పించడం సిఎం కెసిఆర్ దార్శనికతకు నిదర్శనమని మహారాష్ట్ర మహిళా నేతలు స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో కారంజా కార్పొరేటర్ మాలతై సరోదే,మంగళాతాయి అడ్వికర్, శివసేన మహిళా అఘాడి అధ్యక్షురాలు వనితా తై ధోక్, ఆశి తాలుకా అధ్యక్షురాలు ఆశాతాయి రావుత్, బిఎస్పీ పార్టీ సభ్యులు శిలాతై మెహరే,బెలోరా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ చాండతై జాకే తదితరులు ఉన్నారు.

## అమెరికా వెళ్లిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** ప్రపంచ వేదికపైన తెలంగాణ సాధించిన జల విజయాన్ని చాటేందుకు మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అమెరికా పర్యటనకు మంగళవవారం బయలుదేరి వెళ్లారు. అమెరికాలోని నెవడా రాష్ట్రంలోని హెండర్సన్ నగరంలో జరుగుతున్న అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ రిసోర్సెస్ కాంగ్రెస్ సదస్సులో ప్రారంభోపన్యాసం చేసేందుకు ఆ సంస్థ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా వెళ్లారు. సాగునీటి రంగంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులు,ప్రభుత్వ ప్రణాళికల గురించి 2017లో అమెరికా శాక్రమెంటో వేదికగా జరిగిన ఏఎస్‌సీఈ సదస్సులో మంత్రి కెటిఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భారీ సాగునీటి ప్రాజెక్టుల ప్రణాళికలు,అందరికీ సురక్షిత తాగునీరు అందించే మిషన్ భగీరథ లాంటి బృహత్ పథకాల గురించి ఆ రోజు కెటిఆర్ వివరించినప్పుడు ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఏఎస్‌సీఈ, ఆ తర్వాత 2022లో తెలంగాణలో పర్యటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును స్వల్ప కాలంలోనే పూర్తిచేయడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసిన అమెరికన్ సివిల్ ఇంజనీర్స్ సొసైటీ సంస్థ, తెలంగాణ సాధించిన జల విజయాన్ని అమెరికాలో వివరించేందుకు రావాలని ప్రత్యేకంగా మంత్రి కెటిఆర్‌కు ఆహ్వానం పంపింది. అమెరికాలోని దాదాపు అన్ని ప్రాంతాల నుంచి హాజరయ్యే సివిల్ ఇంజనీర్ల సమక్షంలో మంత్రి కెటిఆర్ సాగునీటి రంగంలో తెలంగాణ సాధించిన విజయాలను వివరించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు దాని ద్వారా అందుతున్న ఫలాలు,ఇతర ప్రణాళికలను ఒక ప్రజంటేషన్ రూపంలో అందించనున్నారు. కాళేశ్వరంతో పాటు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ నీళ్లు అందించిన విధానం, ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన సామాజిక ఆర్థిక ప్రగతిని మంత్రి కెటిఆర్ వివరించనున్నారు.

## కన్నడ సిఎం

≫ ఉత్కంఠను పెంచుతోంది. సీఎంరేసులో ఉన్న ఇద్దరినీ ఢిల్లీకి పిలిపించిన ఎఐసిసి అధ్యక్షుడు ఇద్దరినుంచి అభిప్రాయాలను కూడా సేకరించారు. పరిశీలకుల బృందం నివేదికలను కూడా పరిశీలించిన ఖర్గే ఇక రానున్న 24 గంటల్లో సిఎల్‌పినేత నుప్రకటించాల్సిన సమయం వచ్చింది. ముందు రోజు ఢిల్లీ పర్యటన ఉన్నా నిలిచిపోయిన కెపిసిసి చీఫ్ డికె శివకుమార్ మంగళవారం ఢిల్లీకి చేరుకుని మల్లిఖార్జున్‌ఖర్గేను కలిసి చర్చలుజరిపారు. తనకు ముఖ్యమంత్రి అయ్యే సామర్థ్యం పట్టు ఉందని నిరూపించేవిధంగా ఆయన తన వివరాలను చెప్పినట్లు సమాచారం. మరోపక్క మాజీ సిఎం సిద్ధరామయ్యసైతం ఢిల్లీలోముందురోజునుంచే మకాం వేసి సీనియర్లు అందరితోనూ చర్చలుజరిపారు. మల్లిఖార్జున్‌ఖర్గేగకు తన అభ్యర్థిత్వానికి ఉన్న సానుకూతలగురించి వివరించినట్లు తెలుస్తోంది. అయితే సిద్ధరామయ్యతో తీవ్రపోటీలో ఉన్నప్పటికీ వెనక్కు తగ్గేదేలేదన్నట్లుగా డికెఎస్ ఉన్నారు. ముఖ్యమంత్రి పదవి రాకుంటే తాను సామాన్య ఎమ్మెల్యేగానే పనిచేసేందుకు సిద్ధమని ఖర్గేకు తేటతెల్లంచేసారు. ఈసందర్భంగానే తనకు హోదా, స్థాయి ఉన్నప్పటికీమల్లిఖార్జున్‌ఖర్గే ఇప్పటికీ ముఖ్యమంత్రి కాలేకపోయారని కూడా ఖర్గేకి స్పష్టంచేసినట్లు తేలింది. రెండురోజులుగా ఢిల్లీలోనే ఉన్న సిద్దరామయ్య మీడియా ప్రశ్నలకు సమాధానాలు దాటవేసారు. వేచి చూడండి, ప్రస్తుతం నాకేమీ తెలియదు అని సమాధానాలను చెపుతూ తప్పించుకున్నారు. రాష్ట్రానికి పంపిన పరిశీలకుల బృందం కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలను కూడా సర్వేచేసి నివేదికలు హైకమాండ్‌కు ఇచ్చింది. ఖర్గే, సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీ, కెసి వేణుగోపాల్ తర్వాత ఉన్నతపదవికి సంబంధించిన ఇరువురి వైఖరిలపై చర్చలుజరిపారు. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలపై ముఖ్యమంత్రిఅభ్యర్థి ప్రభావం చూపించకూడదన్న లక్ష్యంతో ఉండాలని కూడా కర్ణాటక నేతలు ఈసందర్భంగా హైకమాండ్‌కు సూచించారు. ఇక రాజకీయంగా అత్యంత ప్రభావవంతమైన వొక్కలిగ వర్గానికి చెందిన డికెశివకుమార్ పార్టీకి ఎన్నికల్లో వెన్నుదన్నుగా నిలిచారు. ఇక సిద్దరామయ్య పరంగా మైనార్టీలు, వెనుకబడిన తరగతులు, దళితుల పాత సామాజిక కలయికలేనని తెలుస్తోంది. మరోపక్క రాజకీయంగా కీలకమైన లింగాయత్ వర్గంకూడా ముఖ్యమంత్రిపదవిపై కన్నేసింది. 46 మంది లింగాయత్ నాయకుల్లో కాంగ్రెస్ తరపున పోటీచేసినవారిలో 34 మంది విజయం సాధించినట్లు అఃలభారత వీరశైవ మహాసభ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేకు లేఖరాసింది. సిఎం పదవికి వీరశైవ లింగాయత్ నాయకుడిని పరిశీలించాలనికోరింది.

## వడగాడ్పులతో విలవిల

≫ సోమవారం కానిస్టేబుల్ మృతి చెందగా, మంగళవారం అదే జిల్లా జాఫర్‌నగర్‌లో సలీం అనే యువకుడు, హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్‌లో ఒక మహిళ వడదెబ్బ బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. వడదెబ్బ కారణంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడలో 20 మంది ఆసుపత్రిలో చేరారు. ఉష్ణోగ్రతల పరంగా పరిశీలిస్తే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో 45 నుంచి 48 డిగ్రీలు నమోదు అయ్యాయి. ఏలూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. గుంటూరు, చిలకలూరిపేటలలో 47, తిరుపతిలో 46, కొత్తగూడెం, మిర్యాలగూడలలో 47 డిగ్రీలు, పాల్వంచలో 46 డిగ్రీలు, నల్గొండ, ములుగు ప్రాంతాల్లో 46, వరంగల్‌లో 43 డిగ్రీలు నమోదు అయ్యాయి. ఏలూరు జిల్లా పోలవరం మండలంలో సుమారు వంద ఎకరాల్లో వరికుప్పలు మంటల బారిన పడ్డాయి. ఎండల వేడిమికి మంటలు వ్యాపించాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచిర్యాల జిల్లా రాంపూర్‌లో వరికోత మిషన్ మంటలబారిన పడింది. అదేసమయంలో ఆ మార్గంలో అగ్నిమాపక శకటం వెళుతూ మంటలు గమనించి అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే వరికోత యంత్రం 60 శాతం తగలబడిపోయింది. రెండు రాష్ట్రాలో ఇప్పటి వరకు తొమ్మిది మంది వరకు మృతి చెందారు. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాబోయే మూడు రోజుల పాటు ఇదేస్థాయిలో ఎండలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 19వ తేదీ నుంచి ఉష్ణోగ్రత్తలు మరింతగా పెరిగే అవకాశం ఉందని ప్రకటించారు. వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు ఎండల్లో తిరగరాదని, వడదెబ్బ తగలకుండా చూసుకోవాలని హెచ్చరించారు. వేసవి సెలవులు ఇచ్చిన కారణంగా పిల్లల్లో మైదానాల్లో ఆటలకు వెళ్లడానికి ఆసక్తి చూపుతారని, వీరిని మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు వెళ్లనీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. మధ్యాహ్నం సమయంలో సాధ్యమైనంత వరకు బయటకు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు.తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే తగినంతమోతాదులో మంచినీరు తీసుకోవాలని, ఎండ నేరుగా తలపై పడకుండా టోపీలు గాని, గొడుగులు కాని ఉపయోగించాలని సూచిస్తున్నారు. వడదెబ్బ తగిలిన సూచనలు కనిపించిన వెంటనే నీడ ఉన్న స్థలానికి చేరుకుని సుమారు అరగంట వరకు సేదతీరాలని, ఆ సమయంలో నీటిని తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. నీటిని గాని, కొబ్బరిబోండం గాని, పండ్ల రసాలు కాని సేవించాలని, ఎట్టిపరిస్థితుల్లో కూల్‌డ్రింక్స్ తీసుకోకూడదని వారు హెచ్చరిస్తున్నారు. ఓఆర్ఎస్ డ్రింక్‌లు కాని, ఓఆర్ఎస్ కలిపిన నీటిని కాని తీసుకోవడం ద్వారా వడదెబ్బ ప్రభావం నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఎండలో వచ్చిన వెంటనే నీరు తాగడం చేయకూడదని, పది నిమిషాలు ఆగిన తరువాతే నీటిని సేవించాలని సూచించారు.

## నైరుతి పవనాలు 4 రోజులు ఆలస్యం!

≫ భారత్‌లోకి భూభాగంపై తొలుత కేరళలో ప్రవేశిస్తాయి. నైరుతి రుతుపవనాల రాకతో వర్షాలు పడే అవకాశాలు ఉంటాయి. అందుకే నైరుతి రుతుపవనాల రాకకోసం రైతులు ఆశగా ఎదురు చూస్తుంటారు. ఇదిలా ఉండగా, 2023లో నైరుతి రుతుపవనాల కారణంగా సాధారణ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. హిందూ మహాసముద్ర ద్విధ్రువ,ఉత్తర అర్థగోళంలోని పరిస్థితుల కారణంగా ఎల్‌నినో ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. సీజన్ ద్వితీయార్థంలో ఈ ప్రభావం కనిపించవచ్చని వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో భారత వాతావరణ శాఖ ఈ వివరాలను తెలియజేసింది. ఈ ఏడాది లోటు వర్షపాతం ఉంటుందని,కరువు ఏర్పడే అవకాశాలు కూడా ఉన్నాయని ప్రైవేటు వాతావరణ సంస్థ అయిన స్కైమెట్ వెల్లడించిన మరుసటి రోజే ఐఎండీ ఈ మేరకు ప్రకటన చేసింది. ఐఎండి అంచనాల ప్రకారం: భారత్‌లోని వాయవ్య,పశ్చిమ,మధ్య,ఈశాన్య ప్రాంతాల్లో సాధారణం నుంచి లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.

తూర్పు భారతం, ఈశాన్య,వాయవ్య భారతంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం ఉంటుంది. వర్షాకాలంలో ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడవచ్చు. సీజన్ ద్వితీయార్థంలో ఈ ప్రభావం కనిపించవచ్చు. సాధారణ కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం 67శాతం ఉందని ఐఎండీ వాతావరణ శాస్త్ర డైరెక్టర్ జనరల్ ఎం.మోహపాత్ర వెల్లడించారు. ఉత్తరార్థగోళంలో యురేషియాపై హిమపాతం ఉండే ప్రాంతం.. డిసెంబర్ 2022 నుంచి మార్చి 2023 వరకు సాధారణ కంటే తక్కువగా ఉందన్నారు. ఇది భారత్‌లో నైరుతి రుతుపవనాల వర్షపాతానికి అనుకూలమైనదిగా పరిగణించవచ్చని ఆయన వివరించారు.

## మరిన్ని వరాలు!

≫ కెసిఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. సచివాలయం ఎదుట సిద్దమైన తెలంగాణ అమరవీరుల స్మారకం ప్రారంభం తేదిని ఖరారు చేసే అవకాశం ఉంది. పోడు పట్టాల పంపిణీ తేదీలను ఖరారు చేసే అవకాశం ఉంది. గృహలక్ష్మి పథకం మార్గదర్శకాలను ప్రకటించి అమలు కార్యాచరణను ప్రకటించే అవకాశం ఉంది. పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ విషయమై కూడా కేబినెట్‌లో చర్చ జరిగే అవకాశం ఉంది. గవర్నర్ నామినేటెడ్ కోటా ఎమ్మెల్సీలు రాజేశ్వరరావు, ఫారూఖ్ హుస్సేన్ పదవీకాలం ఈనెల 27వ తేదీతో ముగియనుంది. ఈ రెండు స్థానాలకు ఎమ్మెల్సీల పేర్లను కేబినెట్ ఆమోదించి గవర్నర్‌కు సిఫారసు చేసే అవకాశం ఉంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అందుకు సన్నాహక ప్రణాళికపై కేబినెట్‌లో చర్చించనున్నారు. ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లడం,సమర్థంగా పథకాలు,కార్యక్రమాలు అమలు చేసి లబ్ది చేకూర్చడం లాంటి వాటిపై మంత్రులకు సిఎం మార్గనిర్దేశం చేయనున్నారు. ఎన్నికల కోణంలో కొన్ని నిర్ణయాలు తీసుకునే అవకాశం కూడా లేకపోలేదు.

**ఈనెల 17న ఎమ్మెల్యేలు,ఎంపీలు,పార్టీ వర్గ సభ్యులతో సమావేశం**

కేబినెట్ సమావేశానికి కంటే ఒక రోజు ముందు బిఆర్ఎస్ లెజిస్లేచర్ పార్టీ,పార్లమెంటరీ పార్టీల సమావేశం ఈనెల 17వ తేదీన తెలంగాణ భవన్‌లో నిర్వహించనున్నారు. ఈ బుధవారం పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పార్టీ వర్గ సభ్యులతో పాటు జిల్లా అధ్యక్షులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, పాల్గొనున్నారు. కాగా. అంతకు ముందు ఏప్రిల్ 27న వీరందరితో మాట్లాడిన కెసిఆర్... 20 రోజులు తిరగకుండానే మళ్లీ సమావేశం నిర్వహించడం అందరికీ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. అదీగాక కర్ణాటక ఎన్నికల ఫలితాల అనంతరం జరుగనున్న సమావేశంలో ఏయే అంశాలపై చర్చిస్తారనే విషయం ఆసక్తిని రేకెత్తిస్తోంది. జూన్ 2 నుంచి జరిగే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రజల్లోకి నేరుగా తీసుకువెళ్లాలనే ప్రధానాంశంతో ఇతర అంశాలపై సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.




మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో
అర్హులకు నియామక పత్రాలను అందజేస్తున్న ప్రధాన మంత్రి మోడీ

## నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

≫ రైతుబంధు,రైతుభీమా,సాగునీరు,విత్తనాలు,ఎరువుల రాయితీ, యాంత్రీకరణ, పంటల మార్పిడి కోసం 4.50లక్షల కోట్లు ఖర్చు చేశామని మంత్రి పేర్కొన్నారు. దేశంలో మనకంటే రెండు,మూడు రెట్లు పెద్ద రాష్ట్రాల్లో సైతం ఇంత భారీగా ఖర్చు చేయలేదని అన్నారు.

పోటీ ప్రపంచంలో విత్తనాల తయారీలో ప్రైవేటు కంపెనీలదే పైచేయిగా ఉందని, వాటిని నియంత్రించే బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అభిప్రాయపడ్డారు. నకిలీ విత్తనాలు సరఫరా చేసే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణలో ఉన్న విత్తన ఉత్పత్తి పరిశ్రమకు ఇబ్బంది కలగకుండా,నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలని,నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి నిఘా పెంచాలని మంత్రి తెలిపారు. గతంలో పోలిస్తే నకిలీ విత్తనాలు దాదాపు కనుమరుగతయ్యాయని అన్నారు. మీ విషయంలో టాస్క్‌ఫోర్స్,వ్యవసాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నకిలీ విత్తనాలను అరికట్టే ప్రయత్నంలో అమాయకులను బలి చేయవద్దని ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా గుజరాత్, ఆంధ్రప్రదేశ్ నుంచి నకిలీ విత్తనాల బెడద అధికంగా ఉందని అధికారులతో చర్చించారు. హెచ్‌టీ పత్తి విత్తనాల విషయంలో రైతులను చైతన్యం చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో కనిపించే చిన్న చిన్న లోపాలు,తప్పిదాలపై కఠినంగా వ్యవహరించకుండా ట్రేడర్లు,విత్తన వ్యాపారులకు సమయం ఇచ్చి సరిచేసుకునేందుకు అవకాశమివ్వాలని తెలిపారు.

## వారం - వర్జ్యం

**17-5-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
త్రయోదశి రా.10-06; రేవతి ఉ.07-46
వర్జ్యం తె.03-19 ల 04-52
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి. ఉన్నతాధికారులను కలుస్తారు.

**వృషభం:** ఖర్చులధికం. శారీరక, మానసిక వత్తిడి ఉంటుంది.

**మిథునం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు. ఓర్పు అవసరం.

**సింహం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కన్య:** ముఖ్యమైన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**వృశ్చికం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన లాభం.

**ధనస్సు:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**మకరం:** ఊహించని వార్తలు వింటారు. సంయమనంతో వుండండి.

**కుంభం:** ఉన్నతాధికారుల ప్రశంసలు లభిస్తాయి. సామాన్య ధన లాభం.

**మీనం:** ముఖ్యమైన సమస్యలు పరిష్కారం. అకారణంగా ఆందోళనకు లోనవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఉపాధి కోసం వెళ్లి.. మృత్యు ఒడిలోకి

### డిసిఎంను ఢీ కొట్టిన లారీ

### నలుగురు మృతి.. మరో నలుగురికి గాయాలు

**ఇబ్రహీంపట్నం, మే 16, ప్రభాతవార్త:** ఉపాది కోసం వెళ్లి నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు.ఈ ఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగర్జునాసాగర్ రాహదారిపై తుర్కయాంజాల్ చౌరస్తా వద్ద చోటు చేసుకుంది.హైదరాబాద్ జీయగూడాకు చెందిన ఐనాల మహేష్(21) పంపనోల్ల మహేష్(55) లతో పాటు మరికొంతమంది ఇబ్రహీంపట్నంలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో డిజె సౌండ్స్ పెట్టడానికి వెళ్ళి అర్ధరాత్రి పనులు ముగించుకొని ఎపి31టిటి1204గల డిసిఎంలో డిజె పరికరాలతో హైదరాబాద్‌కు బయలుదేరారు.తుర్కయాంజాల్ తులిప్స్ గ్రాండ్ హోటల్ వద్ద లిఫ్ట్ కోసం ఆవగా డిసిఎంను నిలిపారు.ఎల్.బి.నాగర్ వెళ్లాలని డిసిఎంను ఆపి నాగసాయి రెడ్డి,శివారెడ్డి,లింగారెడ్డిలు అనే యువకులు ఎక్కుతుండగా మాచర్ల నుండి సిమెంట్ లోడ్‌తో వస్తున్న టిఎస్15యు ఏ2851గల లారీ వేగంగా వచ్చి డిసిఎంను ఢీ కొట్టింది.డిసిఎంలో ఉన్న డిజె ఆపరేటర్ ఐనాల మహేష్(21) పంపనోల్ల మహేష్(55) గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం పాతమల్ల య్యపాలెంకు చెందిన నాగ సాయిరెడ్డి(22)లు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.మంగళవారం ఉదయం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నాగర్‌కర్నూల్ జిల్లా,కల్వకుర్త మండలం,తోటపల్లి గ్రామానికి చెందిన లక్మయ్య మరణించాడు.గుంటూరు జిల్లాకు చెందిన శివారెడ్డి(22),లింగా రెడ్డి(23) వీరిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.జియగూడాకు చెందిన అబిలాష్ చెవి తెగిపోయింది.సురేష్ కాలు విరిగింది.లారీ డ్రేవర్ రవీందర్ మద్య సేవించి నడపడమే ప్రమాదానికి కారణం.పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరిక్ష నిర్వహిస్తే 161ఎంజి వచ్చినట్లు తెలిపారు.నాలుగు మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి చేసి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సిఐ రవికుమార్ తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య ఛైర్మన్‌గా పిట్టల రవీందర్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే16:** తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య రాష్ట్ర చైర్మన్‌గా తెలంగాణ ఉద్యమకారుడు,మత్స్య రంగ నిపుణుడు పిట్టల రవిందర్‌ను వైస్ చైర్మన్‌గా గంగపుత్ర సంఘాల సీనియర్ నాయకుడు దీటి మల్లయ్యను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. సిఎం నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:16/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 847435
2nd Prize Rs.7000/- 81741
3rd Prize Rs.3500/-
25824 26349 30108 38047 42868
50556 67993 76170 77987 89254
4th Prize Rs.200/-
0458 2453 2697 5563 5676 5765 5780
6749 7055 8468
5th Prize Rs.100/-
0256 0343 0427 0970 3802 3849 7457
8716 8835 9519
6th Prize Rs.50/-
0195 1546 2547 4307 5863 6949 9150
0307 1561 2674 4363 5905 6968 9163
0395 1624 2718 4540 5932 7133 9333
0574 1731 2904 4699 5957 7140 9450
0583 1796 2982 4728 6034 7340 9489
0666 1802 3087 4995 6104 7378 9528
0714 2072 3112 5096 6300 7748 9562
0747 2088 3285 5375 6372 7802 9601
0758 2109 3427 5541 6387 7914 9668
0875 2211 3451 5565 6407 7960 9675
0974 2298 3860 5575 6421 8096
0977 2412 3923 5647 6432 8444
1230 2457 3941 5721 6643 8450
1323 2481 4257 5737 6715 8900
1443 2504 4295 5810 6938 9112

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 512756
2nd Prize Rs.7000/- 11396
3rd Prize Rs.3500/-
06814 23215 33436 58993 61086
75616 76895 77283 85104 92989
4th Prize Rs.200/-
0778 1964 2410 3566 5569 5733 6662
7033 8225 8524
5th Prize Rs.100/-
2141 2960 3413 5614 6152 7674 8004
8079 8440 8475
6th Prize Rs.50/-
0336 1405 3143 4690 6220 7407 9291
0456 1508 3145 4744 6384 7422 9365
0492 1775 3189 4981 6479 7444 9505
0643 1821 3259 5137 6504 7726 9584
0667 2073 3431 5293 6713 8035 9635
0824 2292 3440 5300 6755 8255 9692
0870 2420 3650 5686 6942 8326 9699
0874 2459 4207 5751 6987 8348 9752
0943 2815 4227 5816 7175 8596 9756
1020 2849 4272 5846 7176 8690 9846
1049 2873 4282 5936 7231 8922
1116 2975 4335 5991 7329 8949
1144 2997 4380 6017 7355 9064
1291 3029 4400 6034 7365 9086
1375 3137 4606 6054 7373 9265

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:16/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 267182
2nd Prize Rs.7000/- 85455
3rd Prize Rs.3500/-
07482 26987 28498 30299 47925
55141 76707 76972 81370 82292
4th Prize Rs.200/-
0020 0203 0379 1810 2341 4596 4677
4952 7593 7995
5th Prize Rs.100/-
0060 0682 1746 2654 2811 4569 4761
7665 7708 8239
6th Prize Rs.50/-
0025 0997 2314 3614 5453 6741 8792
0052 1181 2344 3743 5592 6860 8950
0089 1206 2432 3803 5607 6988 9026
0145 1392 2451 4380 5650 7113 9195
0167 1530 2452 4425 5774 7322 9221
0240 1612 2532 4699 5926 7514 9244
0262 1683 2564 4713 6001 7528 9422
0304 1843 2578 4758 6111 7540 9453
0315 1867 2586 4918 6309 7784 9607
0348 1892 2699 5041 6421 8062 9861
0456 2009 3049 5084 6487 8145
0513 2046 3142 5087 6612 8270
0701 2050 3263 5212 6643 8422
0746 2109 3532 5259 6686 8549
0868 2234 3613 5383 6705 8615

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 518785
2nd Prize Rs.7000/- 08930
3rd Prize Rs.3500/-
16464 17206 25305 47485 50005
59629 66712 69768 85121 89630
4th Prize Rs.200/-
1774 3355 6443 6820 7394 7608 7780
8057 8401 9242
5th Prize Rs.100/-
0504 0988 1704 3548 5007 5036 5875
6771 7034 7261
6th Prize Rs.50/-
0037 1390 2745 5003 6293 7859 9174
0042 1497 2778 5177 6297 7885 9201
0121 1543 2819 5383 6361 7910 9306
0210 1567 2880 5420 6397 7956 9357
0294 1763 2950 5449 6420 8205 9391
0339 1815 3327 5497 6589 8252 9591
0485 1901 3626 5512 6713 8374 9615
0794 2029 3687 5520 6890 8404 9650
0836 2164 3750 5582 6937 8545 9673
0881 2320 3926 5652 6979 8576 9952
1002 2343 4010 5852 6997 8591
1084 2434 4036 5872 7186 8660
1088 2645 4228 5944 7187 9070
1182 2732 4498 6078 7532 9097
1287 2733 4734 6280 7815 9107

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:16/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 614999
2nd Prize Rs.7000/- 61755
3rd Prize Rs.3500/-
15946 17390 23294 25642 36985
54785 55688 62179 95846 97763
4th Prize Rs.200/-
0782 0807 1624 1940 2846 4853 5249
5790 6101 9790
5th Prize Rs.100/-
1054 1545 1595 2847 4210 4992 5262
9014 9074 9269
6th Prize Rs.50/-
0149 1862 3051 4355 5591 7550 9077
0232 1902 3142 4377 5673 7631 9142
0344 1983 3164 4441 5815 7851 9145
0587 2116 3211 4693 5932 7973 9403
0683 2143 3221 4842 6058 8010 9452
0740 2195 3379 4928 6201 8112 9576
1059 2324 3489 4969 6220 8308 9655
1076 2387 3500 5141 6290 8390 9769
1174 2447 3843 5219 6376 8466 9802
1189 2516 3897 5251 6558 8472 9808
1235 2578 4139 5352 6706 8536
1407 2708 4160 5480 6771 8678
1444 2804 4183 5505 6907 8695
1706 2884 4213 5509 6986 8829
1804 2925 4352 5542 7064 8897

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 822528
2nd Prize Rs.7000/- 95270
3rd Prize Rs.3500/-
29664 30777 35833 40393 42011
71693 86072 87685 94295 97515
4th Prize Rs.200/-
1644 2893 3673 3761 4382 4686 5121
7493 7818 9970
5th Prize Rs.100/-
0369 2176 2614 5918 6115 7553 8205
9340 9679 9742
6th Prize Rs.50/-
0068 1495 3144 4984 6034 7613 8736
0165 1621 3243 5003 6188 7664 8961
0180 1679 3260 5084 6234 7674 9001
0258 1776 3575 5282 6252 7745 9090
0271 1806 3604 5374 6455 7792 9208
0281 1997 4064 5415 6646 7799 9291
0338 2086 4269 5477 6779 7828 9327
0444 2242 4354 5604 6906 7856 9352
0536 2368 4484 5683 6945 7959 9672
0990 2451 4517 5723 6962 8139 9868
1023 2510 4611 5735 7109 8158
1076 2742 4621 5749 7129 8403
1087 2753 4634 5859 7312 8432
1138 3036 4779 5872 7416 8660
1160 3108 4876 5897 7471 8734

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:16/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 441981
2nd Prize Rs.7000/- 45179
3rd Prize Rs.3500/-
05601 13824 17536 19869 32997
38531 42805 57170 62026 72904
4th Prize Rs.200/-
0524 1057 2796 2893 5070 5225 5504
8571 8979 9025
5th Prize Rs.100/-
0393 0676 1013 2259 4348 5250 5277
6798 9414 9590
6th Prize Rs.50/-
0462 1415 3609 5296 6383 8371 9530
0500 1499 3646 5322 6427 8397 9556
0587 1920 3697 5383 6474 8453 9674
0664 1973 3982 5389 6498 8513 9735
0717 2232 4007 5497 6517 8763 9762
0726 2256 4126 5540 7066 8787 9901
0925 2304 4385 5617 7122 8833 9919
1052 2432 4393 5655 7175 8844 9938
1063 2534 4438 5723 7185 9102 9968
1090 2817 4443 5862 7295 9105 9969
1137 2988 4575 5866 7346 9129
1225 3229 4598 5888 7374 9131
1243 3353 4761 6038 7393 9190
1272 3387 4833 6223 8021 9337
1309 3547 5054 6373 8149 9474

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 235101
2nd Prize Rs.7000/- 55221
3rd Prize Rs.3500/-
01954 31477 53351 53593 67875
74697 78295 80868 82661 95245
4th Prize Rs.200/-
0557 1996 2972 5241 6660 6944 8355
8535 9035 9289
5th Prize Rs.100/-
0310 1572 2357 2622 3417 6610 6693
7306 8063 9532
6th Prize Rs.50/-
0003 1476 2923 4186 5601 7192 9133
0030 1502 2947 4313 5642 7372 9135
0240 1633 2998 4314 5816 7562 9223
0383 1756 3032 4414 5825 7764 9429
0455 1827 3039 4591 5840 7805 9617
0505 1911 3077 4596 5866 7889 9648
0508 2059 3123 4891 5964 7914 9834
0664 2080 3392 4931 6036 8043 9840
0672 2138 3501 4943 6116 8226 9954
0841 2475 3525 4955 6166 8231 9964
0940 2593 3669 5006 6670 8441
0985 2596 3671 5052 6702 8576
1138 2782 3783 5351 6784 8588
1154 2830 3804 5515 6949 8917
1430 2876 4025 5540 7147 9059

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:16/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 652837
2nd Prize Rs.7000/- 42406
3rd Prize Rs.3500/-
06520 11972 16233 21839 32289
34752 43332 49025 72033 95640
4th Prize Rs.200/-
0173 0384 0695 1868 1897 2029 4829
4953 5385 8063
5th Prize Rs.100/-
3897 4601 4657 4962 5215 5474 6085
8638 9715 9897
6th Prize Rs.50/-
0279 1731 3368 4414 5415 7101 9197
0404 1753 3416 4456 5504 7106 9216
0469 1783 3513 4558 5637 7182 9248
0543 1789 3600 4621 5649 7350 9253
0552 1818 3611 4780 5717 7371 9258
0701 1954 3613 4814 5781 7408 9564
0884 2100 3680 4895 6033 7567 9587
0955 2134 3777 4934 6052 7598 9712
0967 2207 3834 5025 6151 7734 9935
1221 2348 3874 5060 6450 8318 9960
1308 2353 3945 5107 6860 8360
1411 2383 3968 5122 6983 8411
1432 2921 4055 5194 7020 8778
1500 3186 4176 5272 7028 8972
1556 3318 4366 5308 7040 9183

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 138410
2nd Prize Rs.7000/- 54221
3rd Prize Rs.3500/-
00133 08484 14016 48526 69780
75918 81132 81146 89201 97373
4th Prize Rs.200/-
0068 1147 4250 4335 7028 7128 7145
7751 9041 9351
5th Prize Rs.100/-
0482 1420 3644 3727 3743 4339 4763
7864 8547 9409
6th Prize Rs.50/-
0111 1506 2961 4243 6043 7621 9046
0125 1627 3057 4323 6176 7794 9239
0169 2013 3069 4377 6191 8056 9252
0421 2029 3077 4544 6249 8112 9447
0532 2039 3269 4615 6432 8167 9465
0622 2066 3508 4860 6565 8329 9565
0692 2069 3602 4861 6569 8342 9623
0711 2227 3714 4979 6640 8345 9645
0913 2242 3730 5102 6752 8378 9702
0992 2479 3771 5216 6876 8668 9785
1051 2503 3839 5361 6918 8828
1054 2578 3886 5516 7404 8901
1062 2660 3888 5670 7571 8926
1271 2733 3971 5937 7577 8946
1372 2908 4020 6001 7607 9033

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:16/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 859926
2nd Prize Rs.7000/- 72112
3rd Prize Rs.3500/-
15922 26739 37538 48534 59240
61434 72437 83301 94131 94848
4th Prize Rs.200/-
0104 1179 1828 2092 2151 2798 4799
6653 8157 8922
5th Prize Rs.100/-
0059 2077 3259 3703 4611 5321 6099
6349 6809 8347
6th Prize Rs.50/-
0010 1619 4034 5104 6605 7797 9222
0100 2108 4138 5385 6622 8034 9224
0171 2214 4173 5729 6734 8064 9255
0181 2400 4270 5960 6790 8105 9337
0413 2435 4330 5974 6869 8140 9455
0524 2473 4416 5984 6901 8296 9456
0628 2783 4426 6026 7069 8342 9719
0842 2909 4430 6034 7134 8381 9813
0843 3034 4593 6148 7274 8415 9850
1161 3226 4631 6237 7296 8463 9980
1207 3366 4647 6346 7401 8802
1311 3490 4659 6473 7484 8821
1520 3636 4661 6482 7494 8904
1559 3743 4923 6489 7573 9039
1618 4000 4979 6563 7765 9218

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 558707
2nd Prize Rs.7000/- 82576
3rd Prize Rs.3500/-
14395 14878 25674 36112 47123
58359 69125 69709 71829 93141
4th Prize Rs.200/-
0925 2903 3457 6168 6711 8415 8525
8535 8646 9528
5th Prize Rs.100/-
1004 1050 1073 1832 2994 3038 3640
5894 5900 7403
6th Prize Rs.50/-
0240 0935 2456 4116 5540 7283 9151
0338 0957 2480 4166 5627 7320 9276
0379 1081 2525 4428 5755 7622 9282
0463 1224 2892 4648 5844 7697 9445
0534 1649 2900 4689 6063 7950 9458
0546 1710 3121 4747 6113 7973 9644
0608 1787 3246 4797 6310 8074 9662
0674 1903 3377 4807 6524 8124 9788
0720 1912 3530 4912 6564 8164 9837
0783 1921 3578 4958 6859 8581 9955
0813 1996 3600 4968 6862 8617
0854 2008 3629 5058 6985 8649
0869 2023 3756 5155 7083 8933
0883 2115 3941 5290 7172 9022
0917 2297 3995 5451 7205 9076

## వాగులో ఈతకు వెళ్లి ఇద్దరు మృతి

**మిరుదొడ్డి, మే 16, ప్రభాతవార్త :** సరదాగా అన్నదమ్ములు వాగులో ఈతకని వెళ్లి ఇద్దరు మృతి చెందిన సంఘటన మిరుదొడ్డి పోలీసు స్టేషన్ పరిధిలోని కూడవెల్లి పెద్దవాగు బ్రిడ్జి సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక మండలం చెర్వాపూర్‌కు పిట్టలవాడకు చెందిన గుజరాతి సుధాకర్ అతని స్వంత తమ్ముడు మల్లేశంతో పాటు పిన్ని కుమారుడైన విష్ణులు కలిసి లింగుపల్లిలోని తమ సమీప బంధువులు మామిడి తోటను లీజుకు తీసుకోగా పని నిమిత్తం వచ్చి మధ్యాహ్నం సమీపంలోని పెద్దవాగులోకి సరదాగా ఈతకని వెళ్లి ముగ్గురు అన్నదమ్ములు వెళ్లగా గుజరాతి సుధాకర్ గట్టుపైనే ఉండగా తమ్ముళ్లయిన గుజరాతి మల్లేశం(17), విష్ణు(17) వాగులో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. ఇద్దరి తమ్ముల కోసం అన్న సుధాకర్ ప్రయత్నించిన లాభం లేకుండా పోయిందని తెలిపారు. సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్‌గౌడ్ తెలిపారు.

**కొహేడలో..**

మండల పరిధిలోని శనిగరంగ్రామానికి చెందిన బొడిగే రాజు(35) సోమవారం ఉదయం జగదేవాపూర్ మండలం ధర్మారంలోని బొరబండ చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయాడు. మృతుడు రాజు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. చేపల వేటకు వెళ్తూ జీవనం సాగించే రాజు కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



రోడ్డు పక్కన విసిరేసిన పసికందును అక్కున చేర్చుకున్న మహిళలు

## పసిగడ్డును రోడ్డు పాల్జేసిన కసాయి తల్లి

### బాబు కాలిపై మిస్బా సన్ ఆఫ్ ఆమీర్ అనే ట్యాగ్

**షాద్‌నగర్, మే 16, ప్రభాతవార్త :** ఓ కసాయి తల్లి నవమాసాలు మోసి కని ఆపై బిడ్డను తమకేమి సంబంధం లేదనట్లు రోడ్డు పక్కన విసిరేసి వెళ్లిన సంఘటన ఫరూఖ్‌నగర్ మండలం విర్యాల గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ హృదయ విదారకమైన దృశ్యాన్ని చూసిన పలువురి మనస్సు కలిచివేసింది. క్షణకాలం పాటు చేసే పాపం వల్ల నవమాసాలు మోసి ఆపై బిడ్డను కని తమకేమీ సంబంధం లేదన్నట్లుగా నేటి సమాజంలో కొంత మంది తల్లులు వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన వివరాల్లోకి వెళితే ఫరూఖ్‌నగర్ మండలం విర్యాల గ్రామంలో రోడ్డు పక్కన ఓ కసాయి తల్లి బిడ్డను వదిలివెళ్లింది. అనంతరం ఆ బిడ్డ ఏడుపు స్థానికులకు వినిపించడంతో అటువైపు వెళ్లి చూస్తే పసికందు కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే ఆ పసికందుకు కొంత మంది మహిళలు పాలు తాపి కాపాడారు. బాబు కాలిపై మిస్బా సన్ ఆఫ్ అమీర్ అనే ట్యాగ్ వేసి ఉంది. పోలీసులు ప్రాథమిక సమాచారం సేకరించారు.

## దేశవ్యాప్తంగా పేలుళ్లకు హెచ్‌యుటి ఉగ్రవాదుల కుట్ర!

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన హిజ్బ్ ఉత్ తహ రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదుల కార్యకలాపాలలో కొత్త కోణం వెలుగు చూసింది. ఈ నెల తొమ్మిదవ తేదీన ఈ సంస్థ ఉగ్ర కుట్రను మధ్యప్రదేశ్ పోలీసులతో పాటు తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు రట్టు చే యడం తెలిసిందే. ఈ సందర్భంగా మొదట ఐదుగురిని ఆ తరువాత మరొకడిని, అనంతరం మరో ఇద్దరిని అరెస్టు చేయడం తెలిసిందే. ఇందులో మొదట అరెస్టయిన ఐ దుగురిలో భోపాల్‌కు చెందిన మహమ్మద్ సలీం (ఇతను నగరంలోని వైద్య కళాశాలలో ఓ కీలక విభాగానికి హెచ్‌ఓడిగా వున్నాడు)తో పాటు ఒడిషాకు చెందిన అబ్దుల్ రెహమాన్ (ఇతను నగరంలోని ఓ బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్నాడు), పాతబస్తీకి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ అబ్బాస్‌లు జన్మతా హిందువులు అయి నప్పటికీ మతం మార్చుకుని ముస్లిం మతంలోకి మారినట్లుగా పోలీసుల విచారణలో తేలింది. దీనిపై ఓవైపు విచారణ సాగుతుండగానే మధ్యప్రదేశ్ పోలీసులు మరిన్ని విషయాలను నిగ్గు తేల్చారు. హెచ్‌యుటి ఐసిస్ యూరప్ దేశాల్లో మారణహోమానికి పాల్పడిన తరహాలో దేశంలోని అనేకచోట్ల వరుస పేలుళ్లకు పాల్పడేందుకు కుట్ర ప న్నిన విషయాన్ని వెలుగులోకి తెచ్చారు ఈ మొత్తం వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేసేందుకు మధ్యప్రదేశ్ సర్కారు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పా టు చేసింది. ఈ మేరకు ఆ రాష్ట్ర సర్కారు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. హెచ్‌యుటి కార్యకలాపాలపై సిట్ అటు మధ్యప్రదేశ్‌తో పాటు ఇటు తెలంగాణలో కూ డా పర్యటించి విచారిస్తుంది. ఈ కేసులో తెలంగాణలో పట్టుబడ్డ ఎనిమిది మంది, భోపాల్‌లో పట్టుబడ్డ 11 మందిని మధ్యప్రదేశ్ పోలీసులు విచారిస్తున్నారు. కాగా ఈ కేసులో తెలంగాణలో అరెస్టయిన ఎనిమిది మంది వికారాబాద్‌తో పాటు సిద్దిపేట్ అడవుల్లో ఉగ్ర శిక్షణ పొందినట్లు మధ్యప్రదేశ్ పోలీసులు తేల్చారు.

**కేసు విచారణకు సిట్ ఏర్పాటు చేసిన మధ్యప్రదేశ్ సర్కార్**

**హైదరాబాద్‌లో పట్టుబడిన ఎనిమిది మంది**

**వికారాబాద్, సిద్దిపేట అడవుల్లో ఉగ్ర శిక్షణ**

**హెచ్‌యుటిలో మతమార్పిడి వ్యవహారం..**

**తెరపైకి జాకీర్‌నాయక్ పేరు**

ఇదిలా ఉండగా హెచ్‌యుటి ఉగ్ర కుట్ర వ్యవహారంలో మతమార్పిడి ద్వారా ముస్లిం మతంలోకి మారిన ముగ్గురు ఉగ్రవాదుల ఉదంతంలో మలేషియాకు పారిపోయి న ముంబాయికి చెందిన కరుడుగట్టిన ఛాందస వాదుడు, పలు ఉగ్ర కేసుల్లో నిందితుడుగా వున్న జాకీర్ నాయక్ పేరు తెరపైకి వచ్చింది. హిందు మతం నుంచి ముస్లిం లోకి మారి తన పేరును సలీంగా మార్చుకున్న తన కుమారుడు వైద్య, కోడలు గురించి అతని తండ్రి మీడియాతో మాట్లాడుతూ దీనికంతటికీ జాకీర్ నాయక్ కారణమ ని చెప్పాడు. తన కుమారుడు, కోడలు జన్మతా హిందువులు అయినా 2013లోనే మత మార్పిడి ద్వారా ముస్లింలుగా మారారని, తాను ఎంత చెప్పినా వినకపోవడం తో ఇద్దరిని ఇంటి నుంచి గెంటి వేశానని తెలిపాడు. తన కుమారుడిలాగే అనేక మంది హిందువులను జాకీర్ నాయక్ మత మార్పిడి ద్వారా ముస్లింలుగా మార్చాడని అతను వాపోయాడు. దీంతో దీనిపైనా మధ్యప్రదేశ్ పోలీసులు విచారణ చేయసాగారు. మరోవైపు ఈ కేసులో మత మార్పిడి ద్వారా ముస్లింలుగా మారిన ముగ్గురు ఎందుకు మతం మారారు...? దీని వెనుక ఎవరున్నారు...? కేవలం ఉగ్రవాద సంస్థలో చేరేందుకే వీరు మతం మారారా...? మరేదైనా కారణాలు వున్నాయా...? అనే విషయమై మధ్యప్రదేశ్ పోలీసులతో పాటు తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇదే విషయమై కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు సైతం వివరాలు సేకరించారు.

## ధాన్యం కొనుగోలులో అవకతవకలను సరిచేయాలి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ధాన్యం కొనుగోలులో జరుగుతున్న అవక తవకలను సరి చేయాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ధాన్యం కొనుగోలులో జరుగుతున్న అవక తవకలను సరి చేసి.. రైతులకు న్యాయం జరిగేల చూడాలని కోరుతూ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు మంగళవారం సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా 7వేల కేంద్రాలు తెరచి కోటి టన్నుల యాసంగి ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. వరికోతలు ప్రారంభించి 20 రోజులు గడుస్తున్నా.. ఇంత వరకు లక్ష్యంలో 10 శాతం కూడా సేకరించలేదన్నారు. మార్కెట్‌కు వచ్చిన ధాన్యం అకాల వర్షాలకు తడవటమే కాక.. నీటిలో కొట్టుకుపోయి రైతులకు భారీ నష్టం వాటిల్లిందని తమ్మినేని లేఖలో పేర్కొన్నారు. కొనుగోళ్లల్లో ఐకేపీ, సొసైటీ, మార్కెట్ కమిటీ మరియు మిల్లర్లు మిలాఖత్ అయి తేమ, తాలు, తరుగు పేరుతో రైతులను మోసిగిస్తున్నారని పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలను పాటించి ధాన్యం కొనుగోలు చేసినా.. తేమ శాతం ఎక్కువగా ఉన్నదని క్వింటాల్‌కు 4 కిలోల వరకు తగ్గించి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు చెల్లించాల్సి న డబ్బులలో 10 శాతం కోత పెడుతున్నారని అన్నారు. రైతుల చెల్లింపులలో కోత విధించడంపై మార్కెట్లలో పెద్దఎత్తున నిరసనలు కొనసాగుతున్నాయని .. రాస్తారోకోలు, దర్నాలు జరుగుతున్నాయని లేఖలో గుర్తు చేశారు. ఇంత జరుగుతున్నా మోసాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదని తమ్మినేని వీరభద్రం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి విజిలెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయాలని.. ప్రతి మార్కెట్‌లో క్వాలిటీ ఇన్‌స్పెక్టర్‌ను నియమించి ధాన్యం నాణ్యతా ప్రమాణాలను సర్టిఫై చేయాలన్నారు. రైతులకు జరుగుతున్న నష్టాలను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

**సిఎం కెసిఆర్‌కు తమ్మినేని వీరభద్రం లేఖ**



సతీమణి కావ్యతో కలిసి 'కేరళ స్టోరీ' సినిమా వీక్షిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,

## 'కేరళ స్టోరీ' వీక్షించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** కేరళ స్టోరీ సినిమాను వాస్తవానికి అనుగుణంగా తీసినట్లు దేశ ప్రజలు భావిస్తున్నారని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్, నారాయణగూడ శాంతి థియేటర్‌లో కిషన్‌రెడ్డి తన సతీమణి కావ్య, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు తదితరులతో కలిసి' కేరళ స్టోరీ' సినిమాను వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సినిమా గురించి ప్రసార మాద్యమాల్లో వచ్చిన వార్తలు చూసి చూడాలనుకున్నానని, పార్టీ కార్యకర్తల కోరిక మేరకు వారితో కలిసి చూసినట్లు ఆయన తెలిపారు.

కేరళ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా కేరళ స్టోరీ సినిమాలో చూపించినట్లుగా ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఈ చిత్రాన్ని వాస్తవ కథ ఆధారంగా తెరకెక్కించినట్లు దర్శక, నిర్మాతలు చెప్పారని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దేశంలో కొంతమంది మతం పేరుతో కుట్రలు చేస్తున్నారని, అలాంటి ఘటనలను యావత్ సమాజం ఖండించాలన్నారు.ఆడ బిడ్డలను కాపాడుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఐసిస్ తీవ్రవాదులు మహిళలను ఏ విధంగా హింసించారో చూశామని, మహిళలను మత మార్పిడులు చేయిస్తున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం.. మరో ముగ్గురి అరెస్టు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో అరెస్టుల పర్వం ఇంకా కొనసాగుతూనే వుంది. ఈ కేసులో తాజాగా మంగళవారం నాడు మరో ముగ్గురిని ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు అరెస్టు చేశారు. ఈ స్కాంలో డిఓఎ పరీక్ష ప్రశ్నా పత్రం లీ కేజికి సంబంధించి క్రాంతి, శశిధర్ రెడ్డి, రవితేజా అనే ముగ్గురిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. ఈ ముగ్గురిలో క్రాంతి, శశిధర్ రెడ్డిలు మురళీధర్ అనే వ్యక్తి నుంచి డిఓఎ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని కొనుగోలు చేయగా రవితేజా మాత్రం సాయి లౌకిక్ అనే వ్యక్తి నుంచి కొన్నట్లు సిట్ అధికారులు తేల్చారు. కాగా అరెస్టు చేసిన ముగ్గురు ని ందితులను నాంపల్లి కోర్టులో హాజరు పరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం.. మరొకరి అరెస్టు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో వ్యక్తిని సిబిఐ అరెస్టు చేసింది. ఢిల్లీకి చెందిన చరణ్ ప్రీత్‌సింగ్ అనే వ్ యక్తిని మంగళవారం సిబిఐ అధికారులు అరెస్టు చేశారు. కాగా చరణ్ ప్రీత్‌సింగ్‌ను సిబిఐ అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరచగా తదుపరి విచారణ నిమిత్తం రెండు రోజుల సిబిఐ కస్టడీకి ఇస్తూ న్యాయస్థానం ఆదేశించింది. కాగా ఇదే కేసులో సోమవారం నాడు అరెస్టయిన ఇండియా ఎ హెడ్ ప్రతినిధి అరవింద్ కుమార్ సింగ్ తో పాటు చరణ్ ప్రీత్‌సింగ్‌ను కలిసి విచారించేందుకు సిబిఐ సన్నద్ధమవుతోంది.

## అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో ఎలుగుబంటిని విడిచిపెట్టిన జూపార్కు బృందం

**హైదరాబాద్ (చార్మినార్), మే 16, ప్రభాతవార్త :** సూర్యాపేట్‌లోని ఓ ఇంట్లో దాక్కని ఉన్న పది సంవత్సరాలు వయస్సు గల ఎలుగు బంటిని సోమవారం ఉదయం సూర్యాపేట్ జిల్లా ఫారెస్ట్ అధికారి ఆదేశాలు మేరకు అటవీ సిబ ్బంది ఆ ఎలుగు బంటిని హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుకు అప్పగించారు.జూపార్కుకు చెందిన యానిమల్ వైద్యులు ఎలుగు బంటికి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఎలుగు బంటి ఆరోగ్యంగా ఉండటంతో రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ అధికారుల ఆదేశాలు అనుసారం జూపార్కుకు చెందిన రెస్యూ ్య టీమ్ సిబ ్బంది సూర్యాపేట్ నుంచి జూపార్కుకు తీసుకు వచ్చిన ఎలుగు బంటిని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌కు వాహనంలో తీసుకెళ్లి సోమవారం రాత్రి విడిచి పెట్టారు.

## కుల వృత్తులకు ఆదర్శంగా తెలంగాణ

- **ఉప్పల్ భగాయత్‌లో నూతన గౌడ హాస్టల్ భవనం ప్రారంభించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**హైదరాబాద్ (తార్నాక), మే 16, ప్రభాతవార్త:** కుల వృత్తులకు ప్రోత్సహిస్తూ అందరికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం ఉ ందని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఉప్పల్ భగాయత్‌లో నూతనంగా నిర్మించిన గౌడ హాస్టల్ భవన ప్రారంబోత్సవ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, ఏపీ మంత్రి జోగి రమేష్ గౌడ్‌తో కలిసి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కోకాపేట్‌లో రూ. 500 కోట్ల విలువజేసే భూమిలో మరొక గౌడ భవనాన్ని నిర్మించబోతున్నామని చెప్పారు. గౌడ్ విద్యార్థులతు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరారు. గౌడ కులవృత్తికి వన్నెతెచ్చింది సీఎం కేసీఆర్ అని కొనియాడారు. గౌడన్నలు తలెత్తుకొని జీవించేవిదంగా ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. వైన్‌షాపుల్లో రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. త్వరలో నీరా ఐస్ క్రీమ్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నామన్నారు. అనంతరం డిప్యూటీల స్పీకర్ పద్మారావుగౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని కులాలు, మతాలను గౌరవిస్తూ వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. గౌడకులస్థులు ఐక్యంగా ఉండాలని విద్యార్థులు కష్టపడి చదువాలని కోరారు. ప్రతి జిల్లాలో హాస్టల్ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్థుల్లో ఐక్యత లేకనే ప్రాధాన్యత కోల్పోతున్నామన్నారు. మాజీ ఎమ్మెల్సీ స్వామి గౌడ్ మాట్లాడుతూ కొంత మందికి బందుల పేరుతో చేయుత నిస్తున్న ప్రభుత్వం గౌడకులస్థులకు మాత్రం ఇన్సూరెన్స్ పేరుతో మరణించిన తరువాత ఇస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు మునుగోడులో ఇచ్చిన హామిలను తీర్చాలని డిమాండ్ చేశారు. గౌడ్ హాస్టల్ అధ్యక్షులు పల్లె లక్ష్మన్ గౌడ్ మాట్లాడుతూ గౌడకులస్థుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నివిదాలుగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ సహకారంతో గౌడ కులస్థులు ఆర్థికంగా ఎదుగాలని కోరారు. రూ.3 కోట్లతో హాస్టల్ నిర్మాణం జరిగిందన్నారు. దాతలు కూడా తమకు సహకరిస్తున్నారని పేర్కోఆన్నరు. అనంతరం ఏపీ మంత్రి జోగి రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడకులస్థుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని వాటిని ఏపీలో కూడ అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సినీనటుడు సుమన్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్, సాట్స్ చైర్మన్ డా. ఆంజనేయ గౌడ్, కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్,జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డా. వట్టికూటి రామారావుగౌడ్, మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్, గౌడ హాస్టల్ ప్రధాన కార్యదర్శి లింగాల జ్ఞానేశ్వర్ గౌడ్, కోషాదికారి సోమ శైలజ గౌడ్, కిషోర్ గౌడ్, రాజేశం గౌడ్‌తో పాటు పలువురు గౌడ కులస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఉప్పల్ భగాయత్‌లో గౌడ హాస్టల్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, ఎపి మంత్రి జోగి రమేష్ తధితరులు

## అవసరం ఉంటేనే బయటికి రండి

### తరచుగా నీళ్లు తాగాలి.. సీజనల్ పండ్లను తినాలి

### వైద్య, ఆరోగ్య శాఖ ప్రజలకు సూచనలు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రజలకు పలు సూచనలు చేసింది. ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున ప్రజలు అవసరం అయితేనే బయటికి రావాలని.. లేకపోతే ఇళ్లల్లోనే ఉండాలని పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున తెలంగాణ రాష్ట్రానికి ఎల్లో అలర్ట్‌ను కేంద్ర వాతావరణ శాఖ జారీ చేసిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అత్యధికంగా 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్నారు. ఎండల తీవ్రత నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో బయటికి వెళ్లాల్సి వస్తే ప్రజలు తరచుగా నీటిని తాగుతూ ఉండాలని సూచించారు. దాహం వేయక పోయినప్పటికీ నీరు తాగాలన్నారు. అవకాశం ఉంటే ఓఆర్ఎస్ వంటి వాటిని కూడా ఉపయోగించుకోవాలన్నారు. సీజనల్‌గా వచ్చే పండ్లను కూడా తినాలని సూచించారు. వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలన్నారు. బయటికి వెళ్లేటప్పుడు తలకు రుమాలు చుట్టుకోవడం, టోపీ పెట్టుకోవడం, గొడుగు ఉపయోగించడం వంటివి చేయాలన్నారు. తాజాగా ఉన్న కూరగాయలను తీసుకోవాలని.. నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను తినాలని సూచించారు. మధ్యాహ్నం 12-3 గంటల మధ్యలోబయటికి వెళ్లవద్దని సూచించారు.

## ఉత్తమ్‌పై ట్రోలింగ్.. కాంగ్రెస్ వార్‌రూం ఇన్‌ఛార్జి ప్రశాంత్‌పై అధిష్ఠానం వేటు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో కొన్ని నెలల క్రితం ఎంపి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహా పలువురు నాయకులపై సోషల్ మీడియాలో అదేపని గా వచ్చిన అనుచిత ట్రోలింగ్‌పై మిస్టరీ వీడింది. ఈ గోల్‌మాల్ కార్యకలాపాలకు పాల్పడింది యువజన కాంగ్రెస్ వార్ రూం ఇంఛార్జి ప్రశాంత్‌తో పాటు అతని అనుచ రులు నలుగురుగా పోలీసులు తేల్చారు. ఇందుకుగానూ వీరందరిపై సిసిఎస్‌లో ఐపిసి 154, 157 సెక్షన్ల కింద కేసులు సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రశాంత్‌తో పాటు అతని సహచరులు నలుగురిని బుధవారం నాడు విచారణకు రావాలని సిసిఎస్ పోలీసులు ఆదేశించారు. ఇదే సమయంలో ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహా కాంగ్రెస్ సీనియర్ నాయకులపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు ఇష్టానుసారంగా ట్రోలింగ్ చేసిన ప్రశాంత్‌పై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వేటు వేసింది. అతనిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కొన్నినెలల క్రితం ఉత్తమ్ కుమార్ రెడ్డి, సిఎల్‌పి నేత బట్టి విక్రమార్క, ఎంఎల్ఎ జగ్గారెడ్డి సహా ఇంకొందరిపై జరుగుతున్న ట్రోలింగ్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫిర్యాదు మేరకు సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. దీనిపై విచారణ చేబట్టిన సిసిఎస్ పోలీసులు అసలు విషయాన్ని నిగ్గు తేల్చేందుకు రంగంలో దిగగా బంజారా హిల్స్‌లోని ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇంటికి సమీపంలోనే గల ఫ్లాట్ నుంచి ఈ వ్యవహారం సాగుతున్నట్లు గుర్తించారు. అనంతరం సోమవారం అర్ధరాత్రి దాటాక సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు షాకింగ్ నిజాలు వెలుగు చూశాయి. ఈ ఫ్లాట్ యువజన కాంగ్రెస్ వార్ రూం ఇన్‌ఛార్జి ప్రశాంత్ పేరుతో వుందని తేలింది. దీంతో సిసిఎస్ పోలీసులు ప్రశాంత్‌తోపాటు అతని అనుచరలు నలుగురిపై కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం నోటీసులు జారీచేశారు.

**సిసిఎస్‌లో కేసులు నమోదు, నేడు విచారణ**

## ఎన్టీఆర్ అందరివాడు, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక

### సభ ఏర్పాట్లపై కాసాని సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** ఎన్టీఆర్ అందరివాడని, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన శతజయంతి ఉత్సవాల సావనీర్,వెబ్‌సైట్ ఆవిష్కరణ సభను రాజకీయాలకు అతీ తంగా విజయవంతం చేయా లని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈనెల 20న కూకట్‌పల్లి హౌజింగ్ బోర్డులోని కైతలా పూర్ మైదానంలో ఎన్టీఆర్‌పై ప్రత్యేకంగా రూపొందించిన శకపురుషుడు సావనీర్ ప్రత్యేక సంచిక. జయహో ఎన్టీఆర్ వెబ్‌సైట్ ఆవిష్కరణ కార్య క్రమాన్ని విజయవంతం నిర్వ హించేందుకు సంబంధించి ఆయన అధ్యక్షతన మంగళ వారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో సన్నాహక సమావేశం జరి గింది. ఈ నెల 20న హైద రాబాద్‌లో నిర్వహించే ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు పార్టీ అధినేత చంద్రబాబు సూచనల మేరకు ఎన్టీఆర్ కుమారులు నందమూరి బాల కృష్ణ, రామకృష్ణ సహకారంతో ఎన్టీఆర్ కుటుంబంలోని అన్ని తరాలను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

## అంతర్రాష్ట్ర గంజాయి ముఠా పట్టివేత

**మహిళ సహా ఆరుగురు నిందితుల అరెస్టు**

**10 లక్షల విలువైన 103 కిలోల గంజాయి, 5 సెల్‌ఫోన్‌లు స్వాధీనం : ఎస్.పి. కె.అపూర్వరావు**

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర గంజాయి ముఠాను అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ. 10లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి కె. అపూర్వరావు తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పూర్తి వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాదకద్రవ్యాల నిర్మూలలో భాగంగా రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపి నిరంతర నిఘాలో భాగంగా టాస్క్‌ఫోర్స్ బృంధం, కేతేపల్లి పోలీసులు విశ్వసనీయ సమాచారంతో మంగళవారం తెల్లవారుజామున కేతేపల్లి పిఎస్ పరిధిలోని ఎన్‌హెచ్ 65 కొర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద వాహానాలు తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. పోలీసులను చూసి కొద్ది దూరంలో బస్సు ని ఆపి పారిపోయేందుకు యత్నించగా వారిని పట్టుకొని తనిఖీ చేయడం జరిగిందన్నారు. గంజాయి రవాణా చేస్తున్న వారిలో ఒడిస్సా స్టేట్ మాల్కంగిరి జిల్లా పోడియాకు చెందిన సెంట్రింగ్ వర్కర్ అశోక్ తారప్దర్, అదే ప్రాంతానికి చెందిన స్టూడెంట్ అబిజిత్ తారప్దర్, సెంట్రింగ్ వర్కర్ ఫణి తారప్దర్, మధ్యప్రదేశ్ స్టేట్ శాజాపూర్ జిల్లా అగర్‌మాల్వా మండలం లక్ష్మికేదాకు చెందిన జీవన్ సింగ్ యాదవ్, ఒరిస్సా రాష్ట్రం కలిమెల బాసన్నపల్లికి చెందిన సెంట్రింగ్ వర్కర్ ధనుంజయ బిశ్వాస్, అదే ప్రాంతానికి చెందిన శిఖా భిశ్వాస్‌లను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. ఒరిస్సాకు చెందిన వినయ్, హైద్రాబాద్‌కు చెందిన వివేక్లు పరారీలో ఉన్నారని వివరించారు. నిందితుల వద్ద ఉన్న బ్యాగులో సుమారు రూ. 10లక్షల విలువైన 43 గంజాయి ప్యాకెట్లు (103కిలోల) గంజాయిని స్వాదీనం చేసుకొని వీరిని అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. ఒరిస్సా నుండి హైద్రాబాద్‌కి వెళ్తున్న ప్రైవేట్ బస్సులో ఒరిస్సా రాష్ట్రంలోని మల్కాంగిరి నుండి గంజాయిని హైద్రాబాద్‌కు తరలిస్తున్నామని ఒరిస్సా స్టేట్ మాల్కంగిరికి చెందిన గంజాయి వ్యాపారం చేసే వినయ్ ద్వారా గంజాయిని హైద్రాబాద్‌లో వినయ్‌కి తెలిసిన వ్యక్తి వివేక్‌కు సరఫరా చేయుటకు వెళ్తున్నామని చెప్పారన్నారు. వీరికి ఒక్కొక్కరికి రూ. 10లక్షలతో పాటు ప్రయాణ ఖర్చులు కూడా ఇస్తారని తెలిపారు. అదే విధంగా జీవన్ సింగ్ కూడా మాల్కంగిరిలోనే గంజాయిని కొని ఇదే బస్సులో గంజాయిని హైద్రాబాద్‌కి అక్కడి నుండి మధ్యప్రదేశ్‌కు తీసుకెళ్ళి చిన్ని చిన్న ప్యాకెట్లు చేసి అక్కడ తెలిసిన వారికి ఎక్కువ లాభానికి అమ్ముకుంటాడని చెప్పగా వీరి వద్ద నుండి సుమారు రూ. 10లక్షల విలువైన గంజాయితో పాటు 5 సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు పంపించామన్నారు. కేసులో నల్లగొండ డిఎస్పి నర్సింహారెడ్డి పర్యవేక్షణలో చేధించిన శాలిగౌరారం సిఐ రాఘవరావు, కేతేపల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి, సిబ్బంది అంజద్, నాగేశ్వర్‌రావు, కిశోర్, సురేష్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని అభినందించారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్
(1) సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B), సర్కిల్ ఖమ్మం నిట్ నెం.05/SEK/2023-24 తేదీ: 12.05.2023 ప్రకారం ఖమ్మం జిల్లాలో 1నం॥ FDR పని, అదే జిల్లాలో 6నం॥ల PR పనులకు టెండర్లు కోరబడుతున్నవి. (2) టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్‌ను www.tender.telangana.gov.in డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేదీ: 23.5.2023 సా.4.00గం. వరకు. తదుపరి వివరాలు www.tender.telangana.gov.in వద్ద.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీరు (R&B) ప్రాంతీయ కార్యాలయం, ఖమ్మం.
DIPR.No.372-DP/CL/Advt/1/2023-24 తేదీ: 16.05.2023

తెలంగాణ ప్రభుత్వం
నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయం, ఇరిగేషన్ డివిజన్ నెం.3, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, ఫోన్ నెం.9100049855
పనిపేరు:1. నల్గొండ జిల్లా, దామరచర్ల మండలంలో వజీరాబాద్ మేజర్ యొక్క L8 మైనర్ యొక్క R1 సబ్-మైనర్ 3.990 కి.మీ. వద్ద ఆనకట్ట పైప్‌కు మరమ్మతులు. 2) అదే జిల్లా మండలం అదే R1 సబ్-మైనర్ యొక్క 2.678 కి.మీ. వద్ద ఆనకట్ట పైప్‌కు మరమ్మతులు. 3) అదే R1 సబ్-మైనర్ యొక్క 3.797 కిమీ వద్ద ఆనకట్ట పైప్‌కు మరమ్మతులు. ECV: మొత్తం: 1) రూ.2,08,782/-. 2) రూ.2,93,708/-. 3) రూ.1,54,294/-. టెండరు నోటీసు సంఖ్య: 1) 05/2023-24, తేదీ: 08.05.2023. 2) 06/2023-24, తేదీ:08.05.2023. 3) 07/2023-24, తేదీ: 08.05.2023. రిజర్వేషన్: 1) ఎస్‌సి. 2) ఎస్.టి. 3) ఎస్‌సి. గమనిక: మరిన్ని వివరాలకు దయచేసి https://eprocurement..telangana.gov.in కు లాగిన్ అవ్వండి లేదా ఇరిగేషన్ డివిజన్ నెం.3, మిర్యాలగూడను పనివేళలలో దర్శించండి.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, ఇరిగేషన్ డివిజన్ నెం.3, మిర్యాలగూడ.
DIPR.No.1757-PP/CL/Advt/1/2023-24 తేదీ: 16.05.2023

వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్‌రోగర్స్

# పంచాయతీలను పటిష్టం చేయాలి!

జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేస్తున్నట్లు ఎప్పటికప్పుడు అధికారంలో ఉన్న నాయకులు చెప్తున్నా, నేటికీ గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉన్నది. రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానికసంస్థల ప్రతినిధులకు పూర్తిగా అప్పగించని దురదృష్ట పరిస్థితులు కొనసాగుతూనేఉన్నాయి. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు చెప్తూనే ఉన్నారు. వాటి పటిష్టతే తమ ధ్యేయమని పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. వాటికి కేటాయించిన నిధులు, విధులు అప్పగిస్తామని ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. కానీ వారి మాటలకు, చేతలకు పొంతన లేకుండాపోతున్నది. గ్రామసర్పంచులకు ఒక వ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూ వస్తూనే ఉన్నారు. అధికారంలేని ఉత్సవ విగ్రహాలుగా మార్చే ప్రయత్నం నిరంతరం కొనసాగుతూనే ఉన్నది. వాస్తవంగా ఒకనాడు సర్పంచులకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. కానీ అది నేడు కానరావడం లేదు. ఇందుకు కారణాలు వారూవీరూ అనే దానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారనే చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగుదేశంకాలంలో గ్రామస్థాయిలో ఎన్నో కమిటీలు పెట్టి సర్పంచుల ప్రాధాన్యత తగ్గించారు.వారి ప్రమేయం లేకుండానే ఎన్నో కార్యక్రమాలు ఆయా గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకువచ్చారు. ఒకరకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. దీంతో సర్పంచులకు అంతకుముందు ఉన్న ప్రాధాన్యత కూడా తగ్గడం ప్రారంభమైంది. కానీ భారతదేశంలో స్థానికసంస్థలకు ప్రాచీన చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందునుంచే గ్రామాలు,గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి.గ్రామసభల నిర్ణయమే కీలకం.వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరికపువ్యవస్థ ఎంతోప్రాముఖ్యత ఇచ్చింది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో ఒకరూపంలో భారతదేశంలో కొనసాగుతూనే వస్తున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తికల్పించారు.గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్య లక్ష్యంలో స్థానిక సంస్థలను పరిపుష్టి చేయాలన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనిసూచించారు. 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలో కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్య క్రమాన్ని ప్రారంభించింది. గ్రామాలనుపటిష్టం చేసి వాటిని నిర్మాణాత్మకంగా అభివృద్ధిచేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. లక్ష జనాభాతో ఒక యూనిట్ ఏర్పాటు చేసి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.ఇలా కొంతకాలంసాగిన తర్వాత అవి ఏమేరకు ప్రజలకుఉపయోగపడుతున్నాయి? అసలుఅవిప్రజలకు చేరి,ఉపయోగపడుతున్నాయా?లేవా? వాటిని మరింత దగ్గర చేసేందుకు ఏమైనా మార్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు 1957లో ఒక కమిటీనివేశారు. బల్వంత్‌రాయ్ మెహతా అధ్యక్షతన ఈబృందం దేశంలోని అనేకప్రాంతాల్లో పర్యటించి క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించి 1958లో ఒక సమగ్రమైన నివేదికను సమర్పించింది.గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునేఅధికారం, స్వేచ్ఛ,స్థానిక సంస్థలకుఉండాలని స్పష్టంగా సూచించింది. అవి మూడంచెల విధానం ఉంటే బాగుంటుందని కూడా తమ నివేదికలో పేర్కొన్నారు. ఆ నివేదిక సూచనల మేరకేదేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మొదటిగా రాజస్థాన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు.1964లో గ్రామపంచాయతీ చట్టం, ఎం.పి పాయ్ కమిటీ నివేదికను అనుసరించి బ్లాక్‌ల కుదింపు, 1985లోసమితుల రద్దు,1986లో మండలప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్ ఏర్పాటు ఇలా ప్రభుత్వాలు మారినప్పుడు వారి ఆలోచనావిధానాలు మారినప్పుడు పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నోమార్పులు చేర్పులు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులోఉండాలని ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించి 1994 మే 30వ తేదీ నుంచి ఈ శాసనం అమలులోకి వచ్చింది. ఈచట్టం ప్రకారం ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రాదేశిక నియోజక వర్గాలను ఎంపిటిసిలు,జెడ్పీటీసీలు అని కొత్తపదవులు సృష్టించారు. ఒకపక్క సర్పంచ్, మండలాధ్యక్షుడుఉండగా వీరు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తారో?, అసలు వారు ఏం చేయాలో? ప్రజలకే కాదువారికి కూడా తెలియకుండాపోయింది. ఇది ఓవర్‌లాపింగ్ అవుతుందని, ఎంతో మంది ఎన్నిసార్లు, ఎన్ని విధాలుగా చెప్పినా పాలక పెద్దలకు చెవికెక్కలేదు. ఏదిఏమైనా రానురాను పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీ ర్యం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు చేపడుతున్న ఎన్నో పథకాలకు స్థానిక సంస్థల భాగస్వామ్యమే లేకుండాపోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో వలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టడంతో సర్పంచ్‌ల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది వంటిది. అందులో సర్పంచులు చాలా కీలకం. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని కేంద్రముందు గావుకేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన అధికారాలు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి.

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.



ఎసెన్‌బర్గ్

ఒక మనిషిని అతని శత్రువులను బట్టి మాత్రమే గాక స్నేహితులను బట్టి కూడా నిర్ణయించాలి.



జోసెఫ్ కన్రాడ్

## ప్రజావాక్కు

### విద్యాశాఖలో ఇన్‌ఛార్జీలే చిక్కు

తెలంగాణ రాష్ట్రంలో 33జిల్లాలుంటే 12మందే రెగ్యులర్ డిఈవోలు పనిచేస్తున్నారు.మిగిలిన 21 జిల్లాలకు ఇంఛార్జీలే దిక్కు. తెలంగాణలో 66 డిప్యూటీఈవో పోస్టులుంటే ఇద్దరే రెగ్యులర్ డిప్యూటీ ఈవోలుఉన్నారంటే పరిస్థితిఎలా ఉందో అర్థంచేసుకోవచ్చు. రాష్ట్రంలోని 596 మండలాలుంటే 20 మందే రెగ్యులర్ ఎంఈవోలున్నారు.మిగిలినచోట్ల ఉన్నత పాఠశాలల్లో పని చేసే సీనియర్ హెచ్‌ఎంలకు ఇంఛార్జీ ఎంఈవోలుగా బాధ్యతలు అప్పగించారు. వీరిలో ఒక్కొక్కరికీ రెండు నుంచి 12 మండలాల బాధ్యతలు ఉన్నాయి. ఏకీకృత సర్వీస్ రూల్స్ ఉండటంతో ఎంఈవోల నియామకం జరగడం లేదు. మరో వైపు టీచర్ పోస్టులు రాష్ట్రంలో 16,122 ఖాళీగా ఉన్నట్లు సమగ్ర శిక్షా అభియాన్ పిఎబి సమావేశంలో కేంద్రం తెలిపింది. టీచర్ సంఘాలు మాత్రం సుమారు 21వేల వరకు టీచర్ పోస్టులురాష్ట్రంలో ఖాళీగా ఉన్నాయని పేర్కొంటున్నాయి. పండిట్, పీఈటి అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పెండింగ్‌లోనే ఉంది. 5571ప్రాథమిక పాఠశాలహెచ్‌ఎంపోస్టులనూ ప్రభుత్వం మంజూరు చేయాల్సిన ప్రతిపాదన ఇంకా పెండింగ్‌లోనే ఉంది.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### ప్రజాస్వామ్యం గెలిచింది!

కర్ణాటక రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కర్ణాటక ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వడం సంతోషకరం. ప్రజాబలం లేకపోయినా దురాశ, పదవీ వ్యామోహంతో పెత్తనం చేద్దామనుకున్న వారికి ఈ తీర్పు కనువిప్పు. ఇదే సందర్భంలో ప్రజాస్వామ్య విలువలకుపాతరవేసి,ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ సంస్కృతిని అమలు చేస్తున్న బిజెపికి గట్టిగా బుద్ధి చెప్పిన వైనం రాజకీయ పార్టీలకు గుణపాఠం కావాలి. ప్రజలు కూడా ప్రలోభాలకు,ఉచితాలకు తలొగ్గక ప్రగతికాముకలకు అవకాశం ఇవ్వాలి. తద్వారా సమాజానికి, భావితరాలకు మేలు కలగాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### సజ్జల భాష అభ్యంతరకరం!

ప్రభుత్వ సలహాదారు సజ్జల ప్రతిపక్షాలను తోడేళ్ల మంద అని వ్యాఖ్యానించడం వారి దురహంకారానికి అద్దంపడుతున్నది. ప్రభుత్వ వైఫల్యంతో రైతులు,గ్రామీణ పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల పాత్ర కీలకం. పాలకపక్షం వారి సలహాలను, సూచనలను, విమర్శలను హుందాగా స్వీకరించాలి. దురదృష్టవశాత్తు పాలకపక్షంలో పరిపక్వత లోపించింది.ఈ కాలంలో కూడా ఇలాంటి అనాగరికులు ఉన్నారా అన్న భావన ప్రతి ఒక్కరిలో కలుగుతుంది.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### కమలానికి పాఠం, కాంగ్రెస్‌కు ఊతం

కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆధిక్యాన్ని కట్టబెట్టారు అక్కడి ప్రజానీకం. రాష్ట్ర పాలనా పగ్గాలు చేతికి అందించి కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ మీద నమ్మకం నిలిపారు.బిజెపి జైత్రయాత్రకు బ్రేక్‌వేశారు. తొలుత నుండి అక్కడి ఫలితాలు కాంగ్రెస్‌పార్టీకి అనుకూలంగా రానున్నట్లు అంచనాలు ఎక్కువే ఉన్నప్పటికీ ఈ తరహా ఘనవిజయం మాత్రం ఎవరూ ఊహించలేదు. అక్కడి రాష్ట్రప్రభుత్వం పగ్గాల్ని ప్రతి ఎన్నికలకీ మార్చి ఇవ్వడం 1985 నుండి ఆనవాయితీ. ఈసారి ఆ ఆనవాయితీని తిరగరాసేలా అధికారంలో ఉన్న బిజెపి ఏమీ అద్భుతాలు సృష్టించలేదు. పైగా అవినీతి ముద్ర, భావోద్వేగాల అంశాలపై అతిగా ఆధారపడే ధోరణి, బలహీనమైన రాష్ట్ర నాయకత్వం ఆ అవకాశాన్ని మరింత క్లిష్టతరం చేశాయి. కనుకనే జాతీయ నాయకత్వం తీవ్రంగా శ్రమించాల్సివచ్చింది. జెడిఎస్ ఐదు శాతం ఓట్లు గతం కన్నా కోల్పోగా, అంతే శాతం ఓట్లు కాంగ్రెస్‌కి కలపడం విశేషం.

-డా.డి.వి.జి.శంకరరావు,పార్వతీపురం

### జనరిక్ మందులనే రాయండి!

కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లోని కొందరు వైద్యులు రోగులకు బ్రాండెడ్ మందులు రాస్తున్న దృష్టాంతాల నేపథ్యంలో వీటికి బదులు చౌకగా లభించే జనరిక్ మందులనే రాయాలని కేంద్ర ప్రభుత్వంహెచ్చరిక జారీచేయడంతోపాటుగా ఆస్పత్రుల ప్రాంగణాలకు మెడికల్ రిప్రజెంటేటివ్‌ల రాకపోకలను పూర్తిగా తగ్గించేలా చూడాలని సూచించడం చాలా హర్షణీయం. దీనివలన రోగులపై ఆర్థికభారం తగ్గుతుంది. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రులలోనే కాకుండా దేశం మొత్తం మీద ఉన్న అన్ని ఆస్పత్రులకు కూడా వర్తించే విధంగా పేదలకు వైద్య ఖర్చులు తగ్గుతాయి. దీనిని కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

### బాలకార్మికులకు విముక్తి కల్పించాలి

బాల కార్మికులను వారికి ఆ శ్రమ నుండి విముక్తి కలిగిస్తున్నాం అని చెబుతున్నా కూడా ఇంకా వారు షాపుల్లో, వేరే దుకాణాల్లో పనిచేస్తూనే ఉన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలు వారి బంధువుల నిరాదరణకు గురై షాపుల్లో చేరి పనిచేస్తున్నారు. ఇలాంటి వారినిగుర్తించి పాఠశాలలో చేర్పించి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలి. కొంతమందికి తల్లిదండ్రులు ఉన్నా కూడా వారే జీతం డబ్బులకోసం తమ పిల్లలజీవితాన్ని పాడు చేస్తు న్నారు. అధికారులు బాలకార్మికుల్ని గుర్తించి వారికి ముక్తి కలిగించాలి. వారిని పనిలో చేర్చుకున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-ఎస్.కె. యాకూబ్, ఖమ్మం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతులు 'కాడి' వదిలితే ఆహార సంక్షోభమే!

ప్రపంచవ్యాప్తంగా ఏడాది రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీని కారణంగా కరవుపరిస్థితులు ఏర్పడి వ్యవసాయ దిగుబడులు తగ్గుతాయని కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ హెచ్చరించింది. ధరల పెరుగుదలతో ఆహారం అందని పరిస్థితులు నెలకొంటాయని మంత్రిత్వశాఖ ముందుగానే హెచ్చరిస్తుంది. గత సంవత్సరం వరదలు సంభవించి పాకిస్థాన్‌లో పంటలు మొత్తం పాడవడంతో అక్కడ ప్రజలు ఆకలితో అలమటించారు.ప్రభుత్వం ఇచ్చే రొట్టెల పిండికోసం తొక్కిసలాట జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఒకసారి గమనించాలి. ఆరుగాలం కష్టించి పండించిన పంట నేలపాలు అయితే ఏ రైతుభరిస్తాడు! అతని బతుకు తెరువు ఎలా?అతని కుటుంబ పోషణ ఎలా? ఆలోచనల్లో ఈ సమాజంఉందా అన్న ప్రశ్న తలెత్తక తప్పదు.

డాక్టర్ రిక్కిరెడ్డిఆదిరెడ్డి

వాతావరణ మార్పుల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో కురిసిన భారీ వర్షాలకు, వడగండ్ల వానకు, ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి రైతులను నిండా ముంచుతున్నాయి. కళ్లాల్లో ఉన్న ధాన్యం. పొలాల్లో ఉన్న వరి, మొక్కజొన్న, వేరుశనగ మామిడితోటలు, మిరప, కూరగాయలు తోటలు ఒక్కమాటలో చెప్పాలంటే రైతు పండించే ప్రతి పంట మట్టిపాలు అయిందని చెప్పాలి. మార్చి 16 నుంచి 19వ తేదీ వరకు కురిసిన అకాల వర్షాల వల్ల 2.28 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారికంగా ప్రకటించింది. గతంలో ఎన్నడూ రైతులకు నష్టపరిహారం చెల్లించని ప్రభుత్వం మార్చినెలలో వరంగల్,మహబూబాబాద్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో జరిగిన పంట నష్టం స్వయంగా ముఖ్యమంత్రి పరిశీలించారు. పంట నష్టపోయిన రైతుల గోడును చూసి తాను స్వయంగా రైతుని రైతు నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వ నష్టంగా భావిస్తూ పంట నష్టపోయిన ప్రతిరైతుకు ఎకరానికి పదివేల రూపాయలు చెల్లిస్తున్నట్లు ఈమొత్తం వెంటనే రైతుఖాతాలో జమ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. మొత్తం రాష్ట్రంలోని 22 జిల్లాల్లో పంటలు కోల్పోయారని ప్రభుత్వం సూచాయగా అంగీకరించింది. కౌలు రైతులకు కూడా నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. 2.28 లక్షల ఎకరాలలో 1.51 లక్షల ఎకరాలకు నష్టపరిహారం చెల్లించే విధంగా అంగీకారం కుదిరింది. ఇందులో 77 ఎకరాలకు కోతపడింది. కానీ ఇప్పటివరకు పంట నష్టపోయినరైతులకు రైతుల ఖాతాల్లో ఒకపైసా కూడా జమ కాలేదు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి అందకుండాపోతుందని, దంచికొట్టిన వానలకు వానల్లో కొట్టుకుపోయిన ధాన్యాన్ని చూసి, పంటలను చూసి రైతు గుండెలు బాదుకున్నాడు. రాష్ట్రంలో రైతుల కోసం పల్లెల్లో 572 కోట్ల ఖర్చుతో 2601 రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించి రెండు సంవత్సరాలు దాటినా వీటిలో ఎటువంటి కార్యక్రమాలు జరగక నిరుపయోగంగా ఉన్నాయి. అదేవిధంగా పనికిరాని పనులపై ప్రభుత్వం డబ్బులు కుమ్మరిస్తుందని విమర్శలు ఉన్నాయి. ఎల్‌నీనో వాతావరణ పరిస్థితులు కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏడాది రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీని కారణంగా కరవు పరిస్థితులు ఏర్పడి వ్యవసాయ దిగుబడులు తగ్గుతాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ హెచ్చరించింది. ధరల పెరుగుదలతో ఆహారం అందని పరిస్థితులు నెలకొంటాయని మంత్రిత్వశాఖ ముందుగానే హెచ్చరిస్తుంది. గత సంవత్సరం వరదలు సంభవించి పాకిస్థాన్‌లో పంటలు మొత్తం పాడవడంతో అక్కడ ప్రజలు ఆకలితో అలమటించారు. ప్రభుత్వం ఇచ్చే రొట్టెల పిండికోసం తొక్కిసలాట జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఒకసారి గమనించాలి. ఆరుగాలం కష్టించి పండించిన పంట నేలపాలు అయితే ఏ రైతు భరిస్తాడు! అతని బతుకు తెరువు ఎలా? అతని కుటుంబ పోషణ ఎలా? ఆలోచనల్లో ఈ సమాజం ఉందా అన్న ప్రశ్న తలెత్తక తప్పదు.సమాజం ఆలోచన ఎప్పటికప్పుడు తాజా పరిస్థితులను బట్టి ఉండాలి. లేకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న రాజకీయ నాయకుల మాటలకు మోసకపోకతప్పదు.ముఖ్యంగా అత్యధికంగా ఈ సమాజంలో ఎక్కువ మోసపోతున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే కేవలం వ్యవసాయదారుడు మాత్రమే అని చెప్పాలి. ఇటువంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న వ్యవసాయరంగానికి ప్రస్తుత పాలకులు ఏమాత్రం స్పందించక నష్టపోయిన రైతుకు పంట నష్టపరిహారం చెల్లించాల్సిన ఆలోచన లేకపోవడం దురదృష్టకరం. కేవలం నామమాత్రపు మాటలు, నామమాత్రపు పర్యటనలు తప్ప రైతుకు భరోసా ఇచ్చి ఆదుకునే నాథుడు లేకపోవడం ఈ దేశంలో రైతులు



చేసుకున్న పాపం అనేచెప్పాలి. వేదికలెక్కి రైతే రాజు దేశానికి అన్నం పెట్టే వ్యక్తి అనిచెప్పగానే చప్పట్లు కొట్టడమే తప్ప చప్పట్లు కొట్టిన చేతితో మనం ఐదు సంవత్సరాలకు ఒకసారి వేస్తున్న ఓటును గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది. ఈ దేశాన్ని ఏలుతున్నవారు ఎవరు? లాభపడుతున్నవారెవరు?ముందు చూపు లేకపోతే మనం ఆలోచన చేయకపోతే ఈ సమాజంలో నెలకొన్న పరిస్థితులు మరింత పెరిగిపోయే ప్రమాదం లేకపోలేదు. సమాజంలో అట్టడుగువర్గాల అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోని ప్రభుత్వాలు ప్రస్తుతం పరిపాలిస్తున్న నాయకులలో రైతుల పట్ల సానుభూతితో పరిపాలించే వ్యక్తులు ఎవరు లేరు.ఎందుకంటే గడిచిన 75 సంవత్సరాల కాలంగా రైతును రోజూ పొగుడుతున్నారే తప్ప రైతుకు చేయూత అందించడంలో విఫలమవుతున్నారు. ఎందుకంటేరైతుల పరిస్థితులు దేశంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రైతులు తీవ్రంగా వ్యతిరేకించి చట్టాలు రద్దు చేసే వరుకు ఉద్యమించిన విషయాన్ని మనం ఒక్కసారి ఆ స్ఫూర్తిని నెమరవేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెట్టిన పెట్టుబడి, చేసిన కష్టం, పండించిన పంట అమ్ముకోవడానికి పోతే కొనేవారు లేక, సరైన ధర లేక తెచ్చిన అప్పులు తీర్చలేక రైతు తన పొలంలోని తుమ్మ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకుపాల్పడుతున్నారు. ఇది గమనించనంత కాలం రైతుల పరిస్థితులు ఈ విధంగానే కొట్టుమిట్టాడుతాయి. అటవిక సమాజం నుండి నాగరిక సమాజానికి నాంది పలికిన వ్యవసాయ రంగం లాభసాటిగా ఉంటుందా అన్న ప్రశ్న తలెత్తక మానదు. ఎందుకంటే ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు అంగట్లో రైతు పడుతున్న కష్టాలు, ఒక్కసారి నెమరవేసుకుంటే స్పష్టంగా తెలుస్తుంది. వ్యవసాయరంగం అంత అనుకున్నంత సులువుగా ఉండదు.మట్టిలో పుట్టి,మట్టిలోపెరగాలి. అప్పుడే వ్యవసాయరంగం అనే పేరు దానికి సరిపోతుంది. ఈ దేశంలో చాలా అమాయకంగా మోసపోతున్నది ఎవరు అనుకుంటే అది రైతే. కాబట్టి రైతును మనం గౌరవించాలి. సహాయపడాలి. రైతుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగాప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశంలో 85 శాతం చిన్న, సన్నకారు రైతులు పంటలు సాగు విషయంలో వెనుక ముందు ఆలోచించవలసి వస్తుంది. ఎందుకంటే ఆరుగాలం కష్టపడితే చేతికి అనేది ఎంత అన్న విషయాన్ని రైతు ఆలోచన చేయాల్సిన రోజులున్నాయి. పంటలు సాగు విషయంలో రైతులు అనుసరిస్తున్న విధానం తరతరాలుగా వస్తున్న విధానాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ఆధునిక కాలంలో యంత్రాల వినియోగం పెరిగిపోయిందని చెప్పవచ్చు. చాలా మంది రైతులు అమాయకులని, నిరక్షరాస్యులని మోసం చేసే వారు ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వపరంగా రైతులకు అందుతున్నది ఒక వెంట్రుక శాతంమాత్రమే అనిచెప్పాలి. ఎందుకంటే రైతులకు భరోసా కల్పించడంలో సాగు విధానంలో ఆధునిక పద్ధతుల వివరాలను రోజు మనం పత్రికల్లో మీడియాలో ఊకదంపుడు ఉపన్యాసాలు చూస్తున్నవే, చదువుతున్నవే.2016లో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకాన్ని ప్రారంభించింది. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బ తింటే ఈ పథకం కిందరైతులకు నష్టపరిహారం అందిస్తారు. ఈ పథకం వలన రైతులకు ఎటువంటి ప్రయోజనం కలగడం లేదని మెరుగైన బీమా పథకాన్ని తెస్తామని 2019లో దీని నుంచి రాష్ట్ర ప్రభుత్వం వైదొలిగింది. 2018 ఎన్నికల సమయంలో లక్ష రూపాయల రైతుల రుణమాఫీ ఏకమొత్తంలో మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఐదేళ్లు గడిచిపోతున్నా ఇప్పటివరకు బ్యాంకుల్లో ఉన్న రైతుల లక్ష రూపాయల రుణమాఫీ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెచ్చిన అప్పులు తీర్చడమే కాకుండా కొత్తగా తెచ్చుకున్న రుణాలు కూడా ఈపంటతో తీరుస్తామని రైతులు ఎంతగానో భావించినా అకాల వర్షాల వల్ల అది సాధ్యం కాలేదు. రైతుల్లో మొత్తం రుణమాఫీ కావాలంటే రూ. 20,351 కోట్లు ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు కేవలం రైతులకు రూ. 6,385 కోట్లు మాత్రమే కేటాయించింది. ఇప్పటికైనా ప్రభుత్వం పంటనష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. లేదంటే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు అంటున్నారు. ●

# ప్రజాస్వామ్యం గాడిన పడేదెప్పుడు?


పూసాల సత్యనారాయణ

ఎంకిపెళ్లి సుబ్బిచావు కొచ్చినట్లు హైటెక్ అభివృద్ధి మనిషిని మరణం అంచునకు రాకెట్స్ స్పీడ్‌లో తీసుకెళుతుంది. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా పరిపాలకులకు అధికారం చెలాయించడం తప్ప కమ్ముకొస్తున్న కాలుష్యాన్ని తరిమి కొట్టలేకపోయారు. స్త్రీలపై లైంగిక వేధింపులకు అత్యాచారాలకు కళ్లెం వేయలేకపోయారు. స్మశానంలో గుట్టలుగా పోగు అవుతున్న శవాలుఅభివృద్ధి కింద లెక్కవేయడమా? మతాలను రెచ్చగొట్టే రాజకీయ పార్టీలుదేశంలో శాంతి మంత్రాన్ని జపించగలవా? జాతీయ గీతం భరత మాత బిడ్డలకు మధుర సంగీతం వినిపించాలి. కాని ఐక్యతలో అపశృతి ఎందుకు? 143.86 కోట్ల వరకు జనాభాను పెంచి చైనాను మించి రికార్డు బద్దలు కొడితే అది అభివృద్ధేనా? దేశంలో మూఢనమ్మకాలు పిజ్జాసెంటర్‌లా విస్తరించితే పెట్రోల్ బంకుల్లా ఆకలి చావులు సంఖ్య పెరిగితే అది కూడా ఒక హైటెక్ అభివృద్ధిగా పిలువబడుతుందా? పాలకులు మతాలకతీతంగా ఉండి నిష్పక్ష పాతంగా నీతివంతంగా పరిపాలిస్తున్నారా? లౌకిక ప్రజాస్వామ్యంలో కులాల చిచ్చు ఎందుకు? పాలకులను ఎన్నుకున్నది ప్రజలే కనుక ఒక్కసారి ఆలోచించి సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి. అక్షరాస్యత ఉన్నవాళ్లు మేధావులు ఎట్టిపరిస్థితుల్లో కూడా నోట్ల కొరకు ఓట్లు అమ్ముకోవద్దు. అప్పుడే ప్రజాస్వామ్య పరిపాలన గాడిలో పడుతుంది. రాజకీయ నాయకులందరూ పాదయాత్రలు చేసేవారే ప్రజలపక్షం ఉన్నవారే. ఎవడు దొంగో ఎవడు దొరో అర్థం అయితే ఒట్టు. మనిషి తింటున్న ప్రతి దానిలో తాగే పానీయాలలో కల్తీ కరోనాలా అభివృద్ధి చెందుతుంది. చట్టాలు ఉన్నా అమలుకు నోచుకున్న పాపాన పోలేదు. మూల్యం చెల్లించుకునేది ప్రజలే కనుక నిగ్గదీసి అడగాలి. ప్రశ్నించే గొంతుక ఉండాలి. ఉద్యమాలు హోరెత్తాలి, పోరాటాలు చేయాలి. అప్పుడే పాలకుల అధికారుల ఆటలు సాగవు. శిలాజ ఇంధనాల వినియోగం కార్బన్ డైక్సైడ్ వంటి గ్రీన్‌హౌస్ వాయువులు ఉద్గారాలు అడవుల నరికివేతలు నదులలో సముద్రాలలో కలుస్తున్న పరిశ్రమల వ్యర్థాలు వాడి పారేస్తున్న ప్లాస్టిక్ విచ్చలవిడిగా వేస్తున్న బోర్లు క్రిమి సంహారక మందులు మొదలైనవి భూగోళాన్ని నిప్పుల కొలిమిలా చేసి భగభగ మండిస్తుంది. ప్రకృతితో గిల్లికజ్జాలు పెట్టుకొని తన గొయ్యిని తానే తవ్వుకునే మనిషి మారేది ఇంకెప్పుడు? ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరాలు మన్‌కిబాత్‌లో ఉన్నాయా? ప్రజలే గ్రహించాలి. కోట్లు కుమ్మరించి ఖజానా ఖాళీ చేసి ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళారులకు పంచిన ఫలహారమే అయినప్పుడు వాటితో లబ్ధిపొందిన వారెవ్వరూ! ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసి ఆర్థిక మాంద్యం సృష్టించి ప్రజలపై పన్నుల విధించే పాలకులు నేరస్తులు కాదా? రుతువులు గతులు తప్పడానికి అకాల వడగళ్ల వర్షాలకు ప్రకృతి బీభత్సవానికి కారుకులెవ్వరు? చట్టాలు కఠినతరం చేసి ఉక్కుపాదం మోపి పర్యావరణ రక్షణకు చర్యలు వెంటనే చేపట్టాలి. అవగాహన సదస్సులు పెట్టి ప్రజలలో చైతన్యం తీసుకొని రావాలి. గంజాయి మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరుగుతుంటే ప్రపంచమంతా తెలంగాణవైపు చూస్తుంది. ఇదేనా హైటెడ్ అభివృద్ధి? ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఫీజులు ఇష్టారాజ్యంగా పెంచుతుంటే మధ్య తరగతి పోలీసుస్టేషన్‌లు మూఢనమ్మకాల లా వ్యాపిస్తున్న కోర్టులు వీధికో దేవాలయంలా వెలిగిపోతున్న హాస్పిటల్స్ అభివృద్ధికి ఐకాన్ అనుకునేరు సుమీ! ఎంతమాత్రం కాదు. చావు డప్పులతో స్మశానం వైపు తీసుకెళ్లుతున్న దారులు మాత్రమే. కోర్టు తీర్పుల కొరకు రెండు శతాబ్దాలు నిరీక్షించాలా? ఎక్కడుంది లోపం. కోర్టుల పనిదినాలు ఎందుకు పెంచడం లేదు. బడిపిల్లలకు సెలవులు ఇచ్చినట్లు కోర్టులకు అన్ని సెలవులు ఎందుకు? అమూల్యమైన జీవితాలు నిరీక్షణలో గడపాలా?ఇంటి ముందు ఇంకుడు గుంత తవ్వకుండా మొక్కలు పెట్టకుండా ఆస్తిపన్ను కట్టకుండా ఉండే వారిపై చర్యలేవి?ప్రతియేటా నాలాల మరణాలను ఆపలేకపోతుంది ఎందుకు? ఇది జిహెచ్‌ఎంసి చేస్తున్న నిర్వాకమే కదా. చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగానే అవుతుంది. బంగారు తెలంగాణకు మచ్చతెచ్చే అధికారులు ఉన్న ఒక్కటే లేకున్నా ఒక్కటే. ఎక్కడున్నావ్ కంబళి అంటే వేసిన చోటనే ఉన్నాను గొంగళి అన్నదట అలా ఉంది అధికారుల నిర్లక్ష్యానికి అమాయకమైన ప్రజలు బలైపోతున్నరన్నది నగ్నసత్యం. ఆ దృశ్యాలు ప్రసార మాధ్యమాలలో చూస్తూనే ఉన్నాం. వాహనాల అమ్మకాల జోరెందుకు?కాలం చెల్లిన వాటికి రోడ్డుపై నడిపే అనుమతి ఎందుకు? కొంతకాలం నిషేధించితే కాలుష్యం తగ్గుముఖం పట్టదా? జనావాసాల్లో సెల్ టవర్లు ఎందుకు? విడుదల చేసే రేడియేషన్ మెదుడు కేన్సర్‌కు తలనొప్పికి, గుండె జబ్బులకు కారణం అవుతుందని ఉన్నతాధికారులకు తెలియదా? నేటి టీవీ సీరియల్స్‌లో చేతబడులు, దయ్యాలు, భూతాలు విరివిగా చూపెట్టడమెందుకు?రచయితలు, నిర్మాతలు శాస్త్రీయ దృక్పథం అలవరుచుకోవాలి.డబ్బు సంపాదించడమే లక్ష్యంగా కాకుండా సమాజంలో చైతన్యంతెచ్చి మానవీయ విలువలను కాపాడుటకు నడుంబిగించాలి.మతాలతోముడిపడి ఉన్న ఏ రాజకీయపార్టీఅయినా అందరి మన్ననలను పొందలేదు.అధికారం ఎక్కువకాలం నిలబెట్టుకోలేదు. ఇది జగమెరిగిన సత్యం.ఆధ్యాత్మిక ముసుగులో స్వామీజీలు బాబాలు మఠాధిపతులు చేస్తున్న హత్యాచారాలు, హింసలు వెలుగులోకి వస్తున్నాయి.వారికి జైలు జీవితం తప్పడంలేదు. అట్టివారికి సాష్టాంగ నమస్కారం చేయడం, ఎర్రతివాచీలు పరచి స్వాగతం చెప్పడం నివ్వెరపోయే విషయం.ప్రజలు చైతన్యవంతులై పట్టాలు తప్పుతున్న ప్రభుత్వాన్ని సరైన దారిలో పెట్టి నడిపించాలి. ●

# బెడిసి కొట్టిన 'నట రాజకీయం'

సంపత్ గడ్డం

నటనతో ఒకటి, రెండు సార్లు గెలవచ్చు. అలా అనీ ప్రతీసారి నటనతో గెలుస్తామంటే కుదరదు. అటువంటి నట రాజకీయాలకు ప్రజలు సందర్భాన్ని బట్టి ధీటైన సమాధానం ఇస్తూనే ఉంటారు. అధికారాన్ని దుర్వినియోగం చేయడం, కుల, తమ, విద్వేషాలతో ప్రజాస్వామ్యంలో గెలుస్తామనుకోవడం భ్రమే. అందుకు కర్ణాటక ఫలితాలే సాక్ష్యం. కక్ష సాధింపులు, ప్రశ్నిస్తే ఈడీలు, ఐటీల చేత దాడులు చేయించే కక్ష రాజకీయాలు ఎప్పటికీ మంచివి కాదు. ఎన్నికలలో గెలవడం కోసమే బిజెపి పార్టీ ఎత్తులు వేస్తూ అధికారం కోసమే కాచుకొని చూస్తుంటుంది. అలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా అనేక అవినీతి రాజకీయాలకు బిజెపి పాల్పడింది. ప్రత్యక్షంగా స్పష్టమైన మెజారిటీతో గెలవలేని చోట ఇతర పార్టీలను నిలువునా ముక్కలు చేసి, తమ పార్టీని అధికారంలోకి తెచ్చేలా చర్యలను చేపట్టింది. ఇవేకాకుండా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా విద్వేషాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని చూస్తుంది. కానీ వాటన్నింటినీ కన్నడ ప్రజలు గమనించారు. విద్వేషాలు రెచ్చగొట్టే వారిని పక్కకుపెట్టి మానవత్వ విధానాలకు శ్రీకారం చుట్టారనిపిస్తుంది. మతం కంటే మానవత్వమే ముఖ్యమన్నట్లు స్పష్టమైన తీర్పునిచ్చారు. గతంలో 2018లో బిజెపి 224 స్థానాలకుగాను 104 స్థానాలలో గెలిచింది. కాంగ్రెస్, జెడిఎస్, ఇతరులు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేసినప్పటికీ అధికార బలంతో అలా కుదరదని ఎక్కువ స్థానాలు సాధించిన రెండో పార్టీగా బిజెపికి అవకాశం ఇచ్చింది. దీంతో యాద్యురప్ప బిజెపి నుంచి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటికీ కేవలం ఆరురోజులు మాత్రమే ఆ ప్రభుత్వం కొనసాగింది. ఆ తరువాత కాంగ్రెస్, జెడిఎస్‌లు కలిసి స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. కాగా కూటమి సిఎం అభ్యర్థిగా కుమారస్వామి బాధ్యతలు చేపట్టారు. కాగా కొన్ని నెలలపాటు కొనసాగిన ఈ సంకీర్ణ ప్రభుత్వంలో మళ్లీ రాజీనామాలతో మొదలైన డ్రామా తిరిగి 2019లో బిజెపి సభ్యులను పెంచుకొని విశ్వాస పరీక్షల్లో నెగ్గి మళ్లీ బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి యాద్యూరప్పకు ముఖ్యమంత్రి బాధ్యతలు తిరిగి అప్పగించేలా చేశారు. కాగా రెండు సంవత్సరాల తరువాత తిరిగి బిజెపి అధిష్టానం ఒప్పందంలో భాగంగా బసవరాజ్ బొమ్మైని




2021 జూన్‌లో ప్రకటిస్తూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించారు. తెలంగాణ రాష్ట్రానికి అనుకొని ఉన్న ప్రాంతం కావడంతో మోడీ, అమిత్‌షా, ఇతర కేంద్ర మంత్రులుస్వయంగా రంగంలోకి దిగారు. అయినా ప్రజలు మాత్రం బిజెపి కుట్రలను పసిగట్టారనే చెప్పొచ్చు. కుల,మత, విద్వేషాలు రెచ్చగొట్టే ప్రచారానికి బిజెపి పాల్పడింది. సామాజిక వర్గాల వారిగా ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నం చేసినప్పటికీ బిజెపి కుట్రలను, నాటకాలను కన్నడ ప్రజలు పసిగట్టారని చెప్పవచ్చు. అధికారాన్ని వాడుతూ ప్రతిపక్ష నాయకులపై ఈడీతో దాడులకు పాల్పడింది. అందులో భాగంగా కర్ణాటక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిపై సైతం ఈడీ దాడి చేసింది. ఇదంతా బలమైన నాయకత్వాన్ని అణచాలనే ప్రయత్నం. ఇటువంటి నాటకాలతో అధికారాన్ని చేపట్టగలరేమో కానీ ప్రజల మనస్సులను మాత్రమే గెలవగలరు. గతంలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లో ఆయా పార్టీలను చీల్చి తమ ప్రభుత్వాలను బిజెపి ఏర్పాటు చేసుకుంది. ఇటువంటి అనేక సంఘటనలతో ప్రజలు విసుగు చెందుతున్నారు. కర్ణాటక ఎన్నికలలో దక్షిణ ప్రాంతంలో బలపడాలని చూసిన బిజెపికి ఇక్కడ చోటు లేదనే స్పష్టమైన తీర్పును ఇచ్చారు. గతంలో అనేకసార్లు రాష్ట్రపతి పాలనకు కేంద్రంగా మారింది. అటువంటి పరిస్థితి రాకుండా స్పష్టమైన మెజారిటీ ఇస్తూ మరోసారి కుట్ర రాజకీయాలకు తావు లేకుండా చేశారు. ఎన్నికల సమయాల్లో హామీలు ఇవ్వడం, విద్వేషాలు, మత రాజకీయాలతో ప్రజల బతుకుల్లో మార్పురాదు. ప్రజల కోసం ఏర్పడాల్సిన ప్రభుత్వం అధికారం కోసం కుట్రలకు పాల్పడడం నిజంగా దురదృష్టకరం. అవకాశం ఇచ్చిన సమయంలో ప్రజలకు చేసే సంక్షేమం,అభివృద్ధితోనే ప్రజల మన్ననలు పొందుతారు తప్పా నాటకాలతో కాదు. పార్టీ అధికారంలోకి రావాలని కోరుకోవడం తప్పులేదు. కానీ తమ పార్టీని అధికారంలోకి తెచ్చేలా కుట్రలకు పాల్పడడం మంచిదికాదు. ప్రజాస్వామ్యంలో ఎవరెన్ని చేసినా ప్రజలే న్యాయనిర్ణేతలు. నాయకులను కొనుగోలు చేయవచ్చు. కానీ ప్రజలను కొనుగోలు చేయడం ఎవరి వల్ల సాధ్యంకాదు. ఎందుకంటే ప్రజలకు కావాల్సింది సంపద కాదు. సంక్షేమం, ప్రభుత్వం తీసుకునే సంక్షేమ చర్యల వల్లే ప్రజల జీవన స్థితిగతులు మారుతాయి. అటువంటి నిర్ణయాలు తీసుకొని ప్రజలను సామాజిక, ఆర్థిక, సంక్షేమ భద్రత కల్పనతోనే వారి మనసులను గెలుచుకోగలుగుతారు. కక్ష, మత, విద్వేష రాజకీయాలు కాకుండా ప్రజల బతుకులు మార్చే రాజకీయాలకే ప్రజలు పట్టం కడతారు. భవిష్యత్తులో ఇటువంటి తీర్పులే ప్రజా సంక్షేమం కోరే వారినే ఎన్నుకునే అవకాశం ఉంది. ●

# ఢిల్లీలో పాఠశాలకు బాంబు బెదిరింపు

**న్యూఢిల్లీ, మే 16:** దేశ రాజధాని నగరం ఢిల్లీలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టిస్తోంది. పుష్పవిహార్ ప్రాంతంలోని అమృత పాఠశాలకు ఉదయం 6.35 గంటల సమయంలో ఇ-మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయని అధికారులు తెలిపారు. దీనిపై అప్రమత్తమైన యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. పాఠశాలను ఖాళీ చేయించింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, బాంబ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. అయితే ఇప్పటి వరకు ఎటువంటి పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు. ఇటీవల ఈ తరహాలో ఢిల్లీలోని పాఠశాలలకు తరచూ బెదిరింపు మెయిల్స్ వస్తున్నాయి. సుమారు నెల రోజుల వ్యవధిలో ఇది మూడో ఘటన. ఏప్రిల్‌లో మథురా రోడ్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, సాదిఖ్ నగర్‌లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌కు ఇలాగే మెయిల్స్ వచ్చాయి. అప్పుడు కూడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 653, మృతులు 9

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,82,131

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 653 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,82,131కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,37,304మంది కోలుకోగా 13,037 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 790 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,425కి చేరగా,80,19,071మంది వరకు కోలుకున్నారు. 1,48,545మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69, 03,675కి చేరింది. అందులో 68,27,969 మంది కోలుకున్నారు. 71,900మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,834కి చేరింది. అందులో 40,47,160 మంది కోలుకున్నారు. 40, 353మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,318కి చేరింది.

# ప్రయాణికుడికి గుండెపోటు

## ఎయిర్‌పోర్టు, ఇండిగో సంస్థకు రూ.12.10లక్షల జరిమానా

**బెంగళూరు, మే 16:** విమానంలో ప్రయాణించేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడు అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. సిబ్బంది సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల తన భర్త మృతి చెందారంటూ బాధితుడి భార్య కోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల వాదనలు విన్న వినియోగదారుల కోర్టు బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు, ఇండిగో విమానయాన సంస్థలకు సంయుక్తంగా రూ.12.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ




ఘటనకు సంబంధించి చంద్రశెట్టి అనే వ్యక్తి తన భార్య సుమతి, కుమార్తె దీక్షితతో కలిసి 2021 నవంబర్‌లో మంగళూరులోని తమ స్వగ్రామానికి వెళ్లేందుకు బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. చెక్ ఇన్ ప్రక్రియ కొనసాగుతుండగానే చంద్రశెట్టి ఛాతీలో నొప్పితో నేలపై కుప్పకూలిపోయాడు. ఆందోళనకు గురైన అతడి భార్య, కుమార్తె ఇండిగో గ్రౌండ్ స్టాఫ్‌ను, విమానాశ్రయ సిబ్బందిని సహాయం కోరారు. అయితే వారు సహాయం చేయడంలో విఫలమయ్యారని బాధితుడి భార్య ఆరోపించారు. తన భర్త పరిస్థితి మరింత దిగజారిందని, వాళ్ల కనీసం వీల్‌చైర్ కూడా అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 45 నిమిషాల తర్వాత ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చంద్రశెట్టి ప్రాణాలు విడిచారు. బాధిత కుటుంబం ఆ తర్వాత కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది. ఇండిగో సంస్థపై, ఎయిర్‌పోర్టుపై ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత కేసులో పురోగతి కనిపించకపోవడంతో 2022 మార్చిలో బెంగుళూరు అర్బన్ జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించింది. విమానాశ్రయ అధికారులు కోర్టులో బాధితుడి కుటుంబసభ్యుల ఆరోపణలను తిరస్కరించారు. విమానాశ్రయ సిబ్బంది వెంటనే స్పందించి ప్రయాణికుడిని టెర్మినల్‌లోని క్లినిక్‌కు తీసుకెళ్లారని, ఆ తర్వాత ఓ బగ్గీలో సమీపంలోని ఆస్టర్ ఆసుపత్రికి తరలించారని నివేదిక సమర్పించారు. ఇండిగో సంస్థకు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ ప్రతిసనపందించలేదు. బాధితుడి కుటుంబసభ్యుల ఆరోపణలను కోర్టు సమర్థించింది. విమానాశ్రయ సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రవర్తించారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌లైన్స్, విమానాశ్రయ సిబ్బంది ప్రయాణికులకు సురక్షిత వాతావరణాన్ని కల్పించాలని పేర్కొంది. విమానాశ్రయంలో గుండెపోటుతో మరణించిన ప్రయాణికుడి కుటుంబానికి 12.10 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను, విమానాశ్రయాన్ని ఆదేశించింది. పరిహారంగా రూ.12,00,000 కోర్టు ఖర్చులకుగాను రూ.10,000 చెల్లించాలని ఆదేశించింది. తీర్పు ఇచ్చిన నాటి నుంచి 45 రోజుల లోగా ఈ మొత్తం చెల్లించాలని ఆదేశించింది.

# 71 వేల మందికి నియామక పత్రాల పంపిణీ



## ఇప్పుడు అవినీతి, బంధుప్రీతి లేదు: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 16:** దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలకు ఎంపికైన దాదాపు 71 వేల మందికి నియామక పత్రాలను ప్రధాని నరేంద్ర మోడీ పంపిణీ చేశారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవడం కష్టంగా ఉండేదని, దరఖాస్తు పొందేందుకు గంటల తరబడి లైన్‌లో నిలబడాల్సి వచ్చేదని అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం వచ్చాక, రిక్రూట్‌మెంట్ విధానం మారిందని, ప్రభుత్వ ఉద్యోగానికి దరఖాస్తు చేయడం సులభమైందని చెప్పారు. అప్లికేషన్ నుంచి ఫలితాల వరకూ అన్నీ ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయని, కొన్ని ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు కూడా అవసరం లేదని అన్నారు. కొత్త విధానంతో రిక్రూట్‌మెంట్ విషయంలో అవినీతి, బంధుప్రీతిని నిర్మూలించామని వివరించారు. భారత ప్రభుత్వం అందించే ప్రతి పథకం, ప్రతి విధానం యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని చెప్పారు. ఇపిఎఫ్ఒ గణాంకాలను చూస్తే, 2018-19లో 4.5 కోట్ల మందికిపైగా కొత్తగా ఉద్యోగాలు పొందారని తెలుస్తోందని చెప్పారు. స్టార్టప్ సెక్టార్‌లో భారతదేశం విప్లవాత్మక అభివృద్ధి సాధించిందని, 2014 ముందు వందల్లో ఉండేవని, ఇప్పుడు లక్షకుపైనే ఉన్నాయని తెలిపారు. అపాయింట్‌మెంట్ లెటర్లు పొందిన వారు, గ్రామీణ డాక్ సేవకులు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్, కమర్షియల్ కమ్ టిక్కెట్ క్లర్క్, జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్, జూనియర్ అకౌంట్స్ క్లర్క్, ట్రాక్ మెయింటైనర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, లోయర్ డివిజన్ క్లర్క్ సబ్ డివిజనల్ ఆఫీసర్, టాక్స్ అసిస్టెంట్స్, అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్, ఇన్‌స్పెక్టర్స్, నర్సింగ్ ఆఫీసర్స్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ప్రిన్సిపాల్, టిజిటి, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వంటి పోస్టుల్లో చేరనున్నారు. గతేడాది అక్టోబర్‌లో రోజ్ గార్ మేళాను ప్రధాని ప్రారంభించారు. 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటి వరకు మోడీ 2.9 లక్షల మందికి అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారని, తాజా కార్యక్రమంలో ఆ సంఖ్య 3.6 లక్షలకు చేరుకుందని కేంద్రం వివరించింది. అగ్రశ్రేణి గ్లోబల్‌కంపెనీల సిఇఒలను ఇటీవలే తాను కలుసుకున్నానని, వాల్‌మార్ట్, యాపిల్, ఫాక్స్‌కాన్, సిస్కో వంటిసంస్థల సిఇఒలు భారత్‌లో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకు ఎంతో అనువైన వాతావరణం ఉందని తమ సంసిద్ధతను వ్యక్తం చేసారని మోడీ తెలిపారు. దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా పెరిగాయని, దీనివల్ల దేశం నలుమూలలా ఉపాధి పెరుగుతోంద న్నారు. ప్రస్తుత వ్యవస్థలకు అను కూలమైన ఉపాధిని కల్పించేందుకు ప్రభుత్వం వర్ధమాన రంగాలను మరింతగా ప్రోత్సహిస్తోందని, ఇందుకు స్టార్టప్‌లే ఉదాహరణ అన్నారు. 2014నుంచి చూస్తే ఇపుడు లక్షకుపైగా స్టార్టప్‌లు వచ్చాయన్నారు. అందువల్లనే కనీసం పదిలక్షల ఉద్యోగాలు కల్పించగలమని చెపుతున్నామన్నారు. దేశంలో ఎయిర్‌పోర్టులు 74 నుంచి 150కి పెరి గాయని, గ్రామీణ రోడ్లు నాలుగు లక్షల కిలోమీటర్ల నుంచి 7.25 లక్షల కిలోమీటర్లకు వృద్ధి చెందాయన్నారు. నాలుగుకోట్ల పక్కా గృహాలను ప్రభుత్వ స్కీంల కింద నిర్మిస్తున్నా మని, వీటివల్లనే అనేక మందికి ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. అలాగే 720 వరకూ ఉన్న యూనివర్సిటీలు ఇపుడు 1100కి పెరిగాయని అన్నారు. 400గా ఉన్న వైద్య కళాశాలలు కూడా ఇపుడు 700కిపైబడినట్లు ప్రధానిమోడీ వివరించారు.

## జర్నలిస్టుపై దేశద్రోహం కేసు నమోదు

**న్యూఢిల్లీ, మే 16:** కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ ఒక ఫ్రీలాన్స్ జర్నలిస్టుపై దేశద్రోహం అభి యోగాలను నమోదుచేసింది. జర్నలిస్టు వివేక్ రఘువంశిపై కేసునమోదుచేయడంతో పాటు ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, జైపూర్‌ప్రాంతాల్లోని 12 చోట్ల దాడులు చేసింది. డిఆర్‌డిఒకు సంబంధించిన కీలక రహస్య సమాచారాన్ని సంగ్రహించాడని, అలాగే భారత సైనిక దళాల భవిష్యత్తు కొనుగోళ్లనుసైతం సేకరించాడని, మిత్రదేశాలతో జరిపిన సంప్రదింపుల వివరాలను కూడా సంగ్రహించినట్లు సిబిఐ వెల్లడించింది. విదేశాల్లోని నిఘా సంస్థలకు ఈ సమాచారం చేరవేస్తున్నట్లు సిబిఐ అనుమానించింది.

# బొగ్గుగని కోసం రెండు గిరిజన తెగల మధ్య ఘర్షణ :16 మంది మృతి



**పెషావర్, మే 16:** బొగ్గు గని విషయంలో రెండు తెగల మధ్య ఘర్షణకు దారితీసి డజను మందికిపై ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకర ఘటన వాయవ్య పాకిస్థాన్‌లో చోటు చేసుకుంది. బొగ్గు గని పంపకం విషయంలో రెండు గిరిజన తెగల మధ్య ఘర్షణలో 16 మంది ప్రాణాలు కోల్పోగా మరికొందరు గాయపడ్డారు. వాయవ్య పాకిస్థాన్‌లోని కొహాట్ జిల్లా పెషావర్‌కు 35 కిలోమీటర్ల దూరంలోని దారా ఆడమ్ ఖేక్ ప్రాంతంలో సన్నీఖేల్, జార్ఘున్ ఖేల్ గిరిజన తెగల మధ్య ఈ ఘర్షణ జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనా స్థలిలోనే 14 మంది చనిపోగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలో గాయపడిన బాధితులను చికిత్స కోసం పెషావర్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయని, ఈ ఘటనలో ఖచ్చితంగా ఎంతమంది గాయపడ్డారనే విషయంలో స్పష్టత లేదని అధికారులు తెలిపారు. ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే ఘర్షణ స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను నిరోధించారు. కొహాట్ పోలీస్ అధికార ప్రతినిధి మాట్లాడుతూ బులందారిలో రెండు గిరిజనుల మధ్య బొగ్గు గని విభజనకు సంబంధించి రెండేళ్లుగా వివాదం కొనసాగుతోంది. దీంతో వీరి మధ్య సయోధ్య కుదిర్చేందుకు పలుమార్లు జిర్గాస్‌ను నిర్వహించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ వివాదంపై మరోసారి రెండు వర్గాలు సమావేశమైన సమయంలో వాగ్వాదం చోటుచేసుకుని, ఘర్షణకు దారి తీసినట్లు పోలీసులు చెప్పారు. సమాచారం తెలిసిన వెంటనే అక్కడకు చేరుకుని ఇరు వర్గాలను నియంత్రించి, పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని వివరించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం కోసం పెషావర్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



## అర్ధరాత్రి హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం

### 10 మంది దుర్మరణం, పలువురు గల్లంతు

**వెల్లింగ్టన్, మే 16:** అర్ధరాత్రి 12.30 గంటలకు ఓ హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 10 మంది చనిపోయారు. ఈ విషాద సంఘటన న్యూజిలాండ్‌లోని వెల్లింగ్టన్‌లో ఉన్న నాలుగు అంతస్తుల హాస్టల్‌లో చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే అర్బన్ సెర్చ్ అండ్ రెస్క్యూ సిబ్బంది హుటాహుటిన వెల్లింగ్టన్ హాస్టల్ వద్దకు చేరుకున్నారు. హాస్టల్‌లో పొగలు కక్కుతున్న బిల్డింగ్‌లో సహాయక చర్యలు చేపట్టారు. కాగా రాత్రి మొత్తం ఈ సహాయక చర్యలు నిర్వహించిన అధికారులు తెల్లవారే సమయానికి మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను వెలికితీశారు. అలాగే ఈ ప్రమాదంలో మరో 20 మంది ఆచూకీ తెలియలేదు. వెల్లింగ్టన్‌లోని లోఫర్స్ లాడ్జ్ హాస్టల్‌లోని 52 మంది వ్యక్తుల కోసం లెక్కించామని, అయితే అగ్నిమాపక సిబ్బంది ఇతరుల కోసం వెతుకున్నారని వెల్లింగ్టన్ ఫైర్ అండ్ ఎమర్జెన్సీ డిస్ట్రిక్ట్ మేనేజర్ నిక్ ప్యాట్ తెలిపారు.

# బెంగాల్‌ను త్యాగంచేస్తే కాంగ్రెస్‌కు మద్దతిస్తాం

## టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ



**కోల్‌కత్తా, మే 16:** కాంగ్రెస్‌పార్టీ కర్ణాటక ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించిన తర్వాత పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి తన మనసులోని మాట బయటపెట్టారు. బెంగాల్‌ను వదులుకుంటే కాంగ్రెస్‌పార్టీకి తాము పార్లమెంటుఎ న్నికల్లో మద్దతిస్తామని చెప్పారు. బెంగాల్‌లో పార్టీ తమకోసం త్యాగంచేసి రాష్ట్ర ఎన్నికల పరంగా టిఎంసికి మద్దతిచ్చిన క్రమంలో తాము జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆమె స్పష్టంచేసారు. ప్రాంతీయ పార్టీలు సమైక్యంగా ఉండాలని, ఐక్య కూటమికి కాంగ్రెస్ నేతృత్వం అంశంపై ఇప్పటివరకూ మౌనంగా ఉన్న మమతా బెనర్జీ కర్ణాటక ఎన్నికల తర్వాత ఆమె మౌనం వీడారు. కాంగ్రెస్‌కు ఉన్న 200 స్థానాల్లో ఎక్కడైతే బలంగా ఉందో వాటన్నింటిచోట్లా ఆపార్టీ పోరాటానికి మద్దతిస్తామని, మేంకూడా ఆ పార్టీతో కలిసి వెళతామని ఆమె చెప్పారు. అదేవిధంగా ఆ పార్టీ కూడా ఇతర రాజకీయ పార్టీలకు మద్దతివ్వాల్సి ఉంటుందని, కర్ణాటకలో మేం మీకు మద్దతిచ్చాం అయితే మీరు బెంగాల్‌లో మాకు వ్యతిరేకంగా పోటీచేసారు. అలాంటి విధానం ఎంతమాత్రం మంచిదికాదన్నారు. మీరు అనుకున్న లక్ష్యం సాధించాలంటే కొన్ని ప్రాంతాల్లో మీరు త్యాగంచేయాల్సి ఉంటుందని మమతా బెనర్జీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 1:1 విధానంపై ఆమె మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలు పటిష్టంగా ఉన్నటచోట్ల కాంగ్రెస్ పార్టీ త్యాగంచేయాల్సి ఉంటుందన్నారు. కొన్ని ప్రాంతాలు, స్థానాల్లో ఎవరైతే పటిష్టంగాను శక్తివంతంగాను ఉన్నారో వారికి ఆస్థానాలు ప్రాంతాల వదిలివేయాలని, బెంగాల్‌పరంగాచూస్తే మేం బెంగాల్‌ను పూర్తిస్థాయిలో పోటీచేస్తామని, ఢిల్లీలో అయితే ఆమ్ ఆద్మీపార్టీ పోటీలో ఉంటుందని, బీహార్‌లో నితీష్‌కుమార్, తేజస్వీ యాదవ్ పోటీలు చూసుకుంటారని, అలాగే కాంగ్రెస్ కూడా వారి ఫార్ములాను నిర్ణయించుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రాంతీయ పార్టీలు శక్తివంతంగా ఉన్నచోట్ల బిజెపి ఏమీ చేయలేదని ఆమె అన్నారు. కొన్ని వారాల క్రితమే ప్రాంతీయ పార్టీల నాయకులను మమతా బెనర్జీ కలుసు కున్నారు. వారితో ఐక్యతపైనే చర్చలు జరిపారు. మమతా బెనర్జీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అధిర్‌రంజన్‌చౌదరి మాట్లాడుతూ మమతా బెనర్జీ ఎప్పుడూ కర్ణాటక ఓటర్లను కాంగ్రెస్‌కు మద్దతివ్వాలని విజ్ఞప్తికూడా చేయలేదని, ఇపుడు కాంగ్రెస్‌ను అధిగమించి రాష్ట్రంలో ఒక్కరే ఉండాలనుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని తృణమూల్ కేవలం ప్రాంతీయ పార్టీ మాత్రమేనని, టిఎంసి అధినేత్రి నూతిలో కప్ప చందంగా ఇబ్బదిపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి బెంగాల్‌లో ఇద్దరుసభ్యులున్నారు. ఇటీవలే కాంగ్రెస్; వామపక్ష పార్టీలు టిఎంసి అభ్యర్థని ఓడించారు. ముర్షిదాబాద్ జిల్లాలోని సాగర్‌డిగిలో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచిన సంగతి తెలిసిందే. టిఎంసి ఓడించే సత్తా బెంగాల్‌కాంగ్రెస్‌కు ఉందని, ఇటీవలి ఉపఎన్నికలే స్పష్టంచేసాయ న్నారు. గతంలో కూడా సాధించామని గుర్తు చేసారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ సాధిస్తామని చౌదరి వెల్లడించారు. టిఎంసి నాయకులు కార్యకర్తలుమ ద్దతుదారులు ముర్షిదాబాద్‌లో అనేకమంది తమ పార్టీలో చేరారన్నారు.

## ప్రపంచదేశాల్లో 68.83 కోట్లమంది వైరస్‌బాధితులు

## 68.74 లక్షలమందికి చేరిన కరోనా మృతులు

**జెనీవా, మే 16:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో వెల్లువెత్తుతున్న ఇన్‌ఫ్లుయేంజా కేసులు ఇందుకు మరింత తోడవుతున్నాయి.ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.83 కోట్లమందికి కరోనా సోకి వారిలో 68.74 లక్షలమంది చనిపోయారు. మరో 38,999మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.08కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.91 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.56 లక్షలమంది చనిపోయారు. మరో 6296 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51 కోట్లకు పైగా నమోదుకాగా మరో 19.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.31 లక్షలమందిచనిపోయారు. మరో 6324 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25,36 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.71 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,620 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లకుపైగా ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,122 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,15,634 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,750 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,78,185 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు.

# యుపి ఉద్యోగులకు 4% డిఎ పెంపు

**లక్నో, మే 16:** ఉత్తరప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయాలతో ఊపుమీదున్న యోగీ ఆదిత్యనాథ్ ప్రభుత్వం మంగళవారం ఉద్యోగులకు తీపికబురు అందించింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు 4శాతం డిఎ పెంచుతూ మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో 19 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరబోతోంది. యోగీ ప్రభుత్వం తాజా ఉత్తర్వులపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. యుపి ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ యేడాది జనవరి 1 నుంచి వర్తింపచేసేలా 4శాతం డిఎ పెంచుతూ యోగీ ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ పెంపు తర్వాత యుపిలో ఉద్యోగులు, పెన్షనర్ల డికె, డిఆర్‌లు 38 నుంచి 42 శాతానికి పెరగబోతున్నాయి. డిఎ పెంపు ప్రతిపాదనకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తాజా డిఎ-డిఆర్ పెంపుతో యుపిలో 16 లక్షల మంది రాష్ట్ర ఉద్యోగులు, 11.5 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. వాస్తవానికి ఈ యేడాది మార్చి 24న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్ల డిఎను 42శాతానికి పెంచింది. దీంతో యుపిలోనూ ఉద్యోగులు తమకు డిఎ పెంపు అమలు చేయాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో యుపిలో యోగీ సర్కార్ డిఎ పెంపు నిర్ణయం తీసుకుంది. జనవరి 1 నుంచి ఏప్రిల్ 30 వరకు రాష్ట్ర ఉద్యోగులకు పెరిగిన డిఎ వారి జిపిఎఫ్ ఖాతాలోకి వెళ్తుంది. మే నెలలో పెరిగిన డిఎ మే నెల జీతంతో పాటు జూన్‌లో నగదు రూపంలో చెల్లిస్తారు. యుపిలో రెండోసారి అధికారం చేపట్టిన సిఎం యోగీ ఆదిత్యనాథ్, ఉద్యోగుల విషయంలో సానుకూలంగానే ఉన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలకు సంబంధించి ఇప్పటికే పలు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, ఇప్పుడు డిఎ పెంపు నిర్ణయం కూడా అమలు చేయడంతో ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## మూడు నెలల్లో ఫిట్‌గా మారండి, లేదంటే స్వచ్ఛంద పదవీ విరమణే!

## పోలీసులకు అసోం ప్రభుత్వం వార్నింగ్



**డిస్పూర్, మే 16:** పోలీసు బలగాలకు ఫిట్‌నెస్ ఎంతో కీలకం. ఈ క్రమంలోనే రాష్ట్రంలో పోలీసు బలగాలను మరింత ఫిట్‌గా మార్చేందుకు అస్సాం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే మూడు నెలల్లోగా ఐపిఎస్‌లతో సహా పోలీసులందరూ తమ శరీరాన్ని ఫిట్‌గా మార్చుకోవాలని సూచించింది. ఈ మేరకు వారి బిఎంఐ లెక్కగట్టనుంది. బరువు తగ్గనివారికి, మరో మూడు నెలలు అవకాశమిచ్చి, అప్పటికే ఫలితం లేకపోతే స్వచ్ఛంద పదవీ విరమణ దిశగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అస్సాం డిజిపి జిపి సింగ్ ఈ మేరకు ఓ ట్వీట్ చేశారు.' ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఐపిఎస్, ఎపిఎస్ అధికారులతో సహా అన్ని విభాగాలకు చెందిన పోలీసుల బాడీ మాస్ ఇండెక్స్ (బిఎంఐ) నమోదు చేయాలని నిర్ణయించాం. ఆగస్టు 15 వరకు అందరికి మూడు నెలల సమయం ఇచ్చి ఆ తర్వాత బిఎంఐ లెక్కింపు చేపడతాం. ఊబకాయం కేటగిరీలో ఉన్న వారందరికీ బరువు తగ్గించుకునేందుకు మరో మూడు నెలల గడువు ఇస్తాం. అప్పటికీ ఫిట్‌గా మారకపోతే, థైరాయిడ్ సమస్య తదితర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మినహా మిగతా వారికి స్వచ్ఛంద పదవీ విరమణ ఆప్షన్ ఇస్తాం. అస్సాం డిజిపినే ఆగస్టు 16న మొదటగా బిఎంఐ లెక్కింపునకు హాజరవుతారు' అని పేర్కొన్నారు.

# ఆర్జేడి ఎమ్మెల్యే,ఎంపి ఇళ్లల్లో సిబిఐ సోదాలు



**రాంచి, మే 16:** ల్యాండ్‌ఫర్‌జాబ్ కుంభకోణానికి సంబంధించి కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ పలువురు ఆర్జెడి ఎమ్మెల్యేల ఇళ్లపైనా దాడులుచేసింది. ఆర్‌జెడి ఎమ్మెల్యే కిరణ్‌దేవి, రాజ్యసభ సభ్యుడు ప్రేమ్‌చంద్‌గుప్తాల ఇళ్లల్లో సోదాలునిర్వహించింది. రైల్వే మంత్రిగా లాలూప్రసాద్‌యాదవ్ ఉన్న కాలంలో వెల్లువెత్తిన ఈ ఆరోపణలపై సిబిఐ దర్యాప్తుజరుపుతున్న సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే కిరణ్‌దేవి నివాసం ఆమె భర్త అరుణ్‌సింగ్ నివాసాలు కార్యాలయాల్లో సోదాలునిర్వహించారు. బీహార్‌లోని భోజ్‌పూర్, పాట్నాల్లో విస్తృత స్థాయిలో తనిఖీలునిర్వహించారు. అలాగే ఎంపి గుప్తాకు సంబంధించి ఢిల్లీ, గురుగ్రామ్, హర్యానాలోని రేవారి ప్రాంతాల్లో సోదాలునిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోకూడా సిబిఐ అధికారులు సోదాలునిర్వహించారు. 2004 నుంచి 2009మధ్యకాలంలో అనేకమంది అర్హతలేని అభ్యర్థులు రైల్వేగ్రూప్ డిపోస్టుల్లో నియమితులయ్యారు. ఇందుకుగాను ప్రజాప్రతినిధులకు భూములను అప్పగించారు. 2022 అక్టోబరులో సిబిఐ లాలూ ప్రసాద్‌యాదవ్ మరో 15 మంది ఇతరులపైనా కేసులునమోదుచేసారు. ఆయన భార్య రబ్రీదాఏవి, పెద్దకుమారుడు మీసాభారతిలపై కేసులునమోదుచేసిన సిబిఐ అందరినుంచి వాంగ్మూలాలను సేకరించింది. సిబిఐ కేసు ఆధారంగానే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మనీలాండరింగ్‌కేసులు కూడా నమోదుచేసారు. 1.05 లక్షల చదరపు అడుగుల స్థలం పాట్నాలో యాదవ్‌కుటుంబభ్యులు సేకరించారని, అత్యధికకేసుల్లో చెల్లింపులన్నీ నగదురూపంలోనే జరిగాయని గుర్తించింది. అలాగే భూములను కూడా నేరుగా వారికే బదిలీచేసారని, 3.75 లక్షలనుంచి 13 లక్షలమధ్య వాటిని కొనుగోలుచేసినట్లు చూపించారు. అప్పటి సర్కిల్ ధరలతో పోలిస్తే అత్యంత తక్కువకు వీటిని కొన్నట్లుగాచూపించారు. ఇది తన దర్యాప్తులో ఈఅవినీతివల్ల వచ్చిన సొమ్ము సుమారు 600 కోట్లుగా ఉంటుందని అంచనావేసింది.

# జులై నాటికి కొత్త టెలికాం బిల్లు రెడీ

## కేంద్ర టెలికాం మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, మే 16:** భారత టెలికమ్యూనికేషన్ బిల్లు వచ్చే జూలైనాటికల్లా పూర్తిస్థాయిలో విడుదలవుతుందని టెలికమ్యూనికేషన్ల మంది అశ్వినివైష్ణవ్ తెలిపారు. ఇప్పటికే విడుదలయిన ముసాయిదా ప్రతినుంచి వివిధ రంగాల అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. ఈ రంగానికి సంబంధం ఉన్న అన్ని వర్గాలతోను సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలను కూడా సేకరించినట్లు మంత్రి వివరించారు. అంతర్జాతీయ స్థాయికి భారత టెలికాం రంగానికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ఈ రంగంలో మరింత వృద్ధికి ఆస్కారం ఉందని,ముందు వినియోగదారుని వ్యక్తిత్వ పరిరక్షణ ముఖ్యమని ఆదిశగా కూడా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. బుధవారం కేంద్ర మంత్రి సంచార్‌సాథి పోర్టల్‌నుప్రారంభించారు. ఇప్పటికే టాఫ్‌కాప్‌పోర్టల్‌ను ప్రారంభించిన బిఎస్ఎన్ఎల్ ప్రతి కస్టమరు ఎన్ని సిమ్‌కార్డులు వారిపై రిజిస్టరు అయి ఉన్నాయన్న అంశం తెలుసుకోవచ్చని వివరించారు. అలాగే సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌తో కస్టమర్లు తమ ఫోన్ పారేసుకున్నా లేక ఎవరైనా దొంగిలించినా వెంటనే బ్లాక్‌చేసే అవకాశం ఉంటుంది. అలాగే ఎఎస్‌టిఆర్ వ్యవస్థను వినియోగించి ముఖకవళికల గర్తింపు వ్యవస్థను ప్రవేశపెట్టామన్నారు. తొమ్మిదికంటే ఎక్కువ కనెక్షన్లు ఉన్నపక్షంలో కేవలం ఫేస్‌రికగ్నిషన్‌సాయంతోనే రిజిస్ట్రేషన్‌చేసుకునే అవకాశం ఉంది. దీనివల్ల అక్రమ సిమ్‌రిజిస్ట్రేషన్లను గుర్తించే అవకాశం ఉంది. ఒక వ్యక్తి తన పేరుమీద 5900 కనెక్షన్లు ఉన్న అంశాన్ని కూడా టెలికాం గుర్తించిందన్నారు. ఇప్పటివరకూ 40 లక్షల అక్రమ కనెక్షన్లను ఎఎస్‌టిఆర్‌ద్వారా గుర్తించామని, కెవైసి గుర్తింపు పత్రాలనుంచి వీటిని సేకరించినట్లు తెలిపారు.

## యుపిఎస్‌సి ఛైర్మన్‌గా మనోజ్‌సోని

**న్యూఢిల్లీ, మే 16:** విద్యావేత్తమనోజ్‌సోని యూపిపిఎస్‌సి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. యుపిపిఎస్‌లో సభ్యునిగా 2017 జూన్ 28వ తేదీ బాధ్యతలుచేపట్టిన సోని యుపిఎస్‌సి ఛైర్మన్‌గా 2022 ఏప్రిల్ ఐదవ తేదీనుంచి కొనసాగుతున్నారు. కమిషన్‌లో సీనియర్‌సభ్యులు స్మితా నాగరాజ్ ఛైర్మన్‌గా మనోజ్‌సోనిచేత ప్రమాణం చేయించారు.యుపిఎస్‌సి సివిల్‌సర్వీస్ అభ్యర్థులకోసం పరీక్షలునిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఐఎఎస్, ఐఎఫ్ఎస్, ఐపిఎస్ వంటి సర్వీసుల్లో అభ్యర్థుల నియామకానికిగాను యుపిఎస్‌సి పరీక్షలు నిర్వహించి మౌఃక ఇంటర్వ్యూల అనంతరం అభ్యర్థులను ఎంపికచేస్తుంది. ఛైర్మన్‌తోపాటు కమిషన్‌లో పది మందిసభ్యులుంటారు. అంతకుముందు సోని మూడుపర్యాయాలు వైస్‌ఛాన్సలర్‌గాపనిచేసారు.

# కేంద్ర పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలి



సికింద్రాబాద్‌లో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

- కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 16, ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సికిందరాబాద్ ఎస్.వి.ఐటీ, ఆడిటోరి యంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో రోజ్‌గార్ మేళా నిర్వహించగా 71వేలమంది అభ్యర్థులకు నియామకపత్రాలను అందజేశామన్నారు.

శతాబ్ధి స్వతంత్ర వేడుకలు జరుపుకునే సమయానికి భారత్ విశ్వగురు స్థానంలో ఉండాలన్నదే ప్రధాని మోడీ అకాంక్ష అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిసిస్తున్న ఉద్యోగభర్తీలో ఎలా అవకతవకలు జరుగుతున్నాయో ప్రజలు గమనిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో కేంద్రంలో అనేకరంగాలు నిర్లక్ష్యా నికి గురయ్యాయన్నారు. దాంతో మోడీ ప్రభుత్వం పోస్టల్ సెక్టార్‌పై దృష్టి పెట్టిందన్నారు. మన్‌కీబాత్ ద్వారా ఆల్ ఇండియా రేడియోకు ప్రధాన్యత పెరిగిందన్నారు. ఉద్యోగల భర్తీ మిషన్ మోడ్‌లో భారత ప్రభుత్వం చేపట్టిందన్నారు. 4 నెలల క్రితం 10 లక్షలకు పైగా ఉద్యోగాలు అందించే కార్యక్రమం మొదలు పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాలి జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, రాంగోపాల్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర, ప్రాజెక్ట్ అధికారి జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలీసెట్-2023 పరీక్ష

## 296 కేంద్రాలు ఏర్పాటు..

## 1,05,656 మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో పాలిటెక్నిక్ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే పాలీసెట్-2023 పరీక్ష నేడు(బుధవారం) నిర్వహించనున్నారు. పరీక్షకు రాష్ట్ర వ్యా ప్తంగా 1,05,656 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష నిర్వహణ కోసం రాష్ట్రంలో 296 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు సాంకేతిక విద్యా మండలి కార్య దర్శి డాక్టర్ శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 సంవత్సరాల ఇంజినీరింగ్ కోర్సుతోపాటు.. నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలను పాలీసెట్ ద్వారా చేపట్టనున్న సంగతి తెలిసిందే. 10వ తరగతి పరీక్షలు రాసిన వారు, ఇప్పటికే ఎస్ఎస్‌సీ పాసైన వారు కూడా అర్హులని పేర్కొన్నారు. పరీక్ష కోసం రాష్ట్రంలో 1,05,656 మంది దరఖాస్తు చేసు కున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ఎంపీసీలో 83,210 మంది ఉండగా.. బైపీసీలో 22,446 మంది దరఖాస్తు చేసుకున్నారు.

పరీక్షను ఉదయం 11 గంటగల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు. ఉదయం 10 గంటల నుంచే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించనున్నారు. విద్యార్థులు బ్లాక్ పెన్సిల్ లేదా.. బ్లూ,బ్లాక్ బాల్‌పెన్‌ను తీసుకొచ్చుకోవాలని సూచించారు. ఓఎంఆర్ షీట్‌ను రెండు వైపుల జాగ్రత్తగా భర్తీ చేసి సంతకం చేయాలని సూచిం చారు. పరీక్ష అనంతరం 10 రోజుల్లో ఫలితాలను వెల్లడించనున్నారు.

విద్యార్థులు తమ పరీక్షా కేంద్రానికి గుర్తించడానికి ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎస్‌బీటెట్ టీఎస్ యాప్‌ని డౌన్‌లోడ్ అండ్ ఇన్‌స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్‌కై పాలీసెట్ ఎగ్జామ్ సెంటర్ లోకేటర్‌ని తెర,ఇ హాల్ టికెట్ నంబర్‌ను ఎంటర్ చేసి సెర్చ్ బటన్ క్లిక్ చేస్తే వెంటనే పరీక్షా కేంద్రం కోడ్, విద్యార్థి పేరు, సెంటర్ చిరునామా ప్రదర్శితమవుతాయని అధికారులు తెలిపారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా విద్యార్థి తాను ఉన్నచోటు నుంచి పరీక్షా కేంద్రం దూరాన్ని తక్షణమే యాక్సెస్ చేయవచ్చని పాలీసెట్ అధికారులు స్పష్టం చేశారు.

# 25 నియోజకవర్గాల్లో సంత్ సేవాలాల్ గిరిజన భవనాలు

- 2 కోట్ల వ్యయంతో నిర్మాణం
- అచ్చంపేటకు అదనంగా మరో కోటి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు: మంత్రి సత్యవతిరాథోడ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలో గిరిజనులకు ఒక స్వర్ణయుగమని గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మంగళవారం మంత్రి నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూర్, గిరిజన తండాల్లో పర్యటించి 85.5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. దీనితోపాటు సీటీడీఎ ద్వారా చెంచుల జీవనోపాధికై 250 కుటుంబాలకు ఒక్కొ కుటుంబానికి రూ.1లక్ష విలువచేసే యూనిట్లను, ఆర్.డి.టీ ద్వారా 250 కుటుంబాలకు రూ.1లక్ష విలువ చేసే యూనిట్లను అందించారు. మన్ననూర్‌లో చెంచులక్ష్మీ రెస్టారెంట్, గిరిజనాభివృద్ధి శాఖ ద్వారా రూ.90లక్షల వ్యయంతో నిర్మించిన వ్యాధి నిర్ధారణ కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. చెంచులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసిన మంత్రి జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

అనంతరం షెడ్యూల్డ్ ట్రైబల్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి రూ.2.25 కోట్ల అంచనాలతో చెంచు పల్లు తాండ నుంచి లక్ష్మాపూర్ వరకు 2.4 కిలో మీటర్ల బీటీ రోడ్డు, లక్ష్మాపూర్ నుంచి శంకరయ్య గుట్ట తాండకు రూ.105 లక్షలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. లంబాడీ మహిళలతో కలిసి నృత్యం చేసి ఉత్సాహ పరిచారు. జాజాల తాండ వరకు బీటీ రోడ్డుకు రూ.120లక్షలు, సర్వారెడ్డిపల్లి తాండకు రూ.175లక్షలు, దాస్య తాండకు రూ.105లక్షలు, గుట్టమీద తాండకు రూ.70లక్షలు, రెసిడెన్షియల్ స్కూల్‌కు రూ.500లక్షలచే చేపట్టే పనులకు శంకుస్థాపనలు చేపట్టారు. చెంచుల స్వయం ఉపాధి వారి ఆర్థిక సాధికారిత కొరకు అమరగిరి ఫిష్ స్టోరేజ్ యూనిట్‌కు రూ.35లక్షలు, ఎల్లూర్ షిఫ్ స్టోరేజ్ యూనిట్‌కు రూ.35లక్షలు, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్‌కు రూ.5.5లక్షలు, హని యూనిట్‌కు రూ.2.70లక్షలు విలువ చేసే యూనిట్లను పంపిణీ చేశారు. అనంతరం అచ్చంపేట శ్యాం ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ 9 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర పరిపాలన స్వర్ణయుగం లాంటిందన్నారు.



లబ్ధిదారులకు యూనిట్లు అందజేస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

25 నియోజకవర్గాల్లో ఒక్కొ నియోజకవర్గంలో రూ.2కోట్ల వ్యయంతో సేవాలాల్ గిరిజన భవనాలు నిర్మించేందుకు మంజూరు చేశారని, 1976 నుంచి 2023 వరకు గిరిజన రిజర్వేషన్‌పై సమీక్ష నిర్వహించలేదని, తెలంగాణ ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్‌ను 6 నుంచి 10శాతానికి పెంచిందని తెలిపారు. గురుకుల పాఠశాలలకు 240 కోట్లు, ప్రతి యూనివర్సిటీలో హాస్టల్ వసతులకు 140 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్థానిక శాసన సభ్యుల అభ్యర్థన మేరకు అచ్చంపేట సేవాలాల్ భవనానికి అదనంగా రూ.మరో కోటి రూ॥లు, మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవస్థానం దగ్గర భక్తుల సత్రం కొరకు కోటి రూ॥లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ ఈ రోజు శంకుస్థాపన చేసిన పనుల్లో నాణ్యత లోపం లేకుండా దగ్గరుండి పూర్తి చేయిస్తాన్నారు.

వచ్చే నెలలో ముఖ్యమంత్రి అచ్చంపేట నియోజకవర్గానికి వస్తారని, ఉమామహేశ్వరం రిజర్వాయర్, నిరంజన్ షావలి రిజర్వాయర్ ప్రాజెక్టులు మంజూరు చేయించి శంకుస్థాపనలు చేయిస్తామన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ శాంతకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క వర్గానికి సంబంధించిన అవసరాలు, వారి ఆర్థిక సాధికారిత కొరకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అచ్చంపేట శాసన సభ్యులు తన నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. అదనపు కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో 14500 మంది చెంచులు నివసిస్తున్నారని, వారి ఆరోగ్య, విద్య, ఆర్థికాభివృద్ధికి అన్ని రకాలైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. సమావేశంలో గిరిజన శాఖ సంయుక్త కార్యదర్శి సర్వేశ్వర రెడ్డి, సీఈఈ జ్యోతి, మున్సిపల్ ఛైర్మన్ నర్సింహ్మాగౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మార్కెటింగ్ ఛైర్మన్ బి.అరుణ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



నీరా సేవిస్తున్న ఎపి మంత్రి జోగి రమేష్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, హీరో సుమన్

# నీరా కేఫ్ సందర్శించిన ఎపి మంత్రి జోగి రమేష్

**హైదరాబాద్, మే 16,ప్రభాతవార్త:** నీరాలో ఎన్నో ఔషధ గుణాలున్నాయని.. శాస్త్రీయంగానూ ఇది నిరూపితమైందని ఏపీ మంత్రి జోగి రమేష్, సినీ హీరో సుమన్ అన్నారు. నెక్లెస్‌రోడ్‌లో ఇటీవల ప్రారంభమైన నీరా కేఫ్‌ను తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి జోగి రమేష్ ,సుమన్ పరిశీలించారు. నీరా విక్రయం గురించి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వివరించారు. నీరా తాగి అక్కడ విక్రయిస్తున్న తినుబండారాల రుచి చూశారు. నీరా కేఫ్ స్టాళ్లతో పాటు పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోటింగ్ గురించి తెలుసుకున్నారు. వేదాల్లోనూ నీరా గురించి ప్రస్తావన ఉందని, కాల క్రమంలో నీరా గురించి తప్పుడు ప్రచారం జరిగిందని మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, జోగి రమేష్ అన్నారు. గీత కార్మికులను ఆదుకునే విధంగా నీరా పాలసీని ప్రభుత్వం తీసుకువచ్చినట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నీరా కేఫ్‌లను ఏపీలోనూ ఏర్పాటు చేసే విషయాన్ని సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్తానని ఏపీమంత్రి జోగిరమేష్ తెలిపారు.

# బెంగాల్‌లో అదృశ్యమైన యువతి హైదరాబాద్‌లో పట్టివేత

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర దినాజ్‌పూర్‌లో ట్యూషన్ నిమిత్తం ఇంటి నుంచి వెళ్లిన జోహారా ఖాతుం (20) అనే యువతి కనిపిం చకుండా పోయిన ఉదంతం 15 నెలల తరువాత సుఖాంతమయ్యింది. గత ఏడాది ఫిబ్రవరి నెల 25వ తేదీన ఈ యువతి కనిపించకుండా పోతే దీనిపై ఆమె తల్లిదం డ్రులు హేమతాబాద్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ కుమార్తెను ఝార్కండ్‌కు చెందిన అష్రఫ్ అన్సారి అనే యువకుడు కిడ్నాప్ చేసినట్లు వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై హేమతాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టసాగారు. కాగా దీనిపై మనుషుల అక్రమ రవాణా కోణం వుండే వీలుంటుందన్న నేపథ్యంలో రాష్ట్ర మహిళా భద్రతా విభాగం అప్రమత్తమయ్యింది. అనంతరం ఆ యువతి మిస్సింగ్ కేసుకు సంబంధించిన వివరాలను సేకరించి, దీనిపై నెలకొన్న మిస్ట రీని చేధించేందుకు సైబరాబాద్ పోలీసులతో కలిసి నిఘా వుంచగా ఆమె నార్సింగిలో వుంటున్నట్లు తేలింది. దీంతో ఆ యువతి ఆచూకీని పక్కా తెలుసుకున్న మహిళా భద్రతా విభాగం, సైబరాబాద్ పోలీసులు మంగళవారం ఆమెవున్నచోట దాడిచేసి యువతిని అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో ఆ యువతిని కిడ్నాప్ చేసినట్లుగా చెబుతున్న అష్రఫ్ అన్సారిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆ యువతితో పాటు అష్రఫ్ అన్సారిని పశ్చిమ బెంగాల్ పోలీసులకు అప్పగించా రు. మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి శిఖా గోయల్ నేతృత్వంలో ఈ ఆపరేషన్ జరిగింది.

# ఇంటికి నిప్పు పెట్టి తల్లిని హాతమార్చే యత్నం

## ఆమె లేకపోవడంతో తప్పిన ప్రాణాపాయం

## నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు

**నిజామాబాద్, మే 16, ప్రభాతవార్త :** నిజామాబాద్ జిల్లా బీర్కూర్‌లో దారుణం చోటుచేసుకుంది. కన్నతల్లిని హాతమార్చాలని పకడ్బందీ వ్యూహంతో బయట గొళ్లెంపెట్టి ఇంటికి నిప్పు పెట్టాడు ఆమె కుమారుడు. అయితే అదృష్టవశాత్తు ఆమె బట్టలు ఉతకడానికి బయటకువెళ్లడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకోగలిగింది. దీనికి సంబంధించి పోలీసులు, స్థానికులు ఇచ్చిన సమాచారం ప్రకారం బీర్కూరులో చంద్రవ్వ అనే మహిళ నివాసం ఉంటోంది. ఆమెకు అశోక్ అనే కుమారుడు ఉన్నాడు. ఇతనికి వివాహం కూడా అయ్యింది. ఇతను భార్యతో పాటు హైదరాబాద్‌లో నివాసం ఉంటూ ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నారు. అయితే తల్లి చంద్రవ్వకు, కుమారుడు అశోక్‌కు మధ్య గత కొంతకాలంగా గొడవలు ఉన్నాయి. దీనితో ఇద్దరూ మాట్లాడుకోవడం మానివేశారు. దీనితో కుమారుడు ఎక్కువగా ఇంటికి వచ్చేవాడు కాదు. ఒకటి రెండు సార్లు వచ్చినా తల్లితో గొడవ పడి వెళ్లడం జరిగేది. పలుమార్లు ఆమెపై దాడి కూడా చేశాడు. తల్లి మీద పగ పెంచుకున్న అశోక్ ఆమెను ఎలాగైనా అంతమొందించాలని కుట్ర పన్నాడు. ఇందులో భాగంగా అశోక్ రెండు రోజుల క్రితం బీర్కూరు వచ్చాడు. సమయం కోసం వేచి చూసి తల్లి హాతమార్చాలని ప్రయత్నాలు ప్రారంభించాడు. మంగళవారం చంద్రవ్వ బట్టలు ఉతకడానికి బయటకు వెళ్లింది. తల్లి ఇంట్లోనే ఉందని భావించిన అశోక్ బయట గొళ్లెం పెట్టి ఇంటికి నిప్పంటించి పారిపోయాడు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించి అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపుచేశారు. బట్టలు ఉతికేందుకు వెళ్లిన చంద్రవ్వ అక్కడికి చేరుకుని తన కుమారుడు తనను చంపడానికే ఇంటికి నిప్పంచాడని పోలీసులకు తెలిపింది. పరారీలో ఉన్న అశోక్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. కన్నతల్లినే చంపడానికి ప్రయత్నించడం, ఇంటికి నిప్పంటించడం స్థానికంగా సంచలనం కలిగించింది. పలుమార్లు తల్లికుమారుడు ఘర్షణ పడేవారని, అనేకసందర్భాల్లో తల్లిపై దాడిచేసి గాయపరిచాడని స్థానికులు వివరిస్తున్నారు.

# రేపు ఎడ్‌సెట్-2023 పరీక్ష

## రెండు రాష్ట్రాల నుంచి 31,725 మంది దరఖాస్తు

## ఎపి, టిఎస్‌లో 49 కేంద్రాల్లో పరీక్ష

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీఈడీ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023 పరీక్షను రేపు(గురువారం) నిర్వహించనున్నారు. ఒకే రోజు మూడు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నట్టు ఎడ్‌సెట్-2023 అధికారులు తెలిపారు. ఎడ్‌సెట్-2023కి 31,725 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం తెలంగాణ, ఏపీలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూల్, విజయవాడలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. పరీక్షను గురువారం ఒక్క రోజే మూడు సెషన్స్‌లో నిర్వహించనున్నారు.

మొదటి సెషన్‌ను ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ సెషన్‌లో 10,565 మంది పరీక్షకు హాజరు కానున్నారు. రెండో సెషన్‌ను మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2.30 గంటల వరకు నిర్వహిస్తారు. సెకండ్ సెషన్‌కు 10,584 మంది హాజరవుతారు. ఇక మూడో సెషన్‌ను సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహిస్తారు. 3వ సెషన్‌కు 10,576 మంది హాజరు కానున్నారు.

పరీక్షా కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతించనున్నట్టు తెలిపారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబోమన్నారు. అభ్యర్థులు కోవిడ్-19 నిబంధనలను తప్పకుండా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు తప్పకుండా మాస్క్ ధరించి రావాలన్నారు.

# పూర్తిస్థాయి అటవీ సంరక్షణ ప్రధాన అధికారిగా ఆర్ఎం డోబ్రియాల్

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి, అటవీ దళాల అధిపతిగా రాకేష్ మోహన్ డోబ్రియాల్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత యేడాది ఫిబ్రవరిలో అప్పటి ప్రధాన అధికారి పదవి విరమణ అనంతరం డోబ్రియాల్‌కు పిసిసిఎఫ్‌గా పూర్తి అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. తాజాగా పూర్తిస్తాయి అటవీ సంరక్షణ ప్రధాన అధికారిగా ఆయననే కొనసాగిస్తూ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం అరణ్యభవన్‌లో ఆర్ఎండి డోబ్రియాల్ బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి కెసిఆర్, అటవీ, పర్యావరణశాఖ మంత్రి ఇంద్రకరణరెడ్డి, డోబ్రియాల్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతకు అనుగుణంగా హరిత తెలంగాణ సాధనకు అటవీశాఖ అధికారులు సిబ్బంది పనిచేస్తామన్నారు. కాగా తెలంగాణ అటవీ సంరక్షణ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని మర్యాద పూర్వకంగా సచివాలయంలో కలిసారు.

# ఎయిర్‌పోర్ట్ మెట్రో నిర్మాణానికి టెండర్ల ఆహ్వానం



**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణానికి హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) టెండర్లు ఆహ్వానించింది. బుధవారం నుంచి బిడ్డింగ్ పత్రాలను జారీ చేయనున్నట్లు హెచ్ఏఎంఎల్ వెల్లడించింది. బిడ్డింగ్‌కు జులై 5 వరకు గడువు విధించింది. మెట్రో కాంట్రాక్ట్ విలువ రూ.5,688 కోట్లుగా నిర్ధరించింది. ఎంపికైన కాంట్రాక్టర్ మెట్రో రైలు వ్యవస్థకు అవసరమైన ఎలివేటెడ్ వయాడక్ట్, భూగర్భ పనులు, మెట్రో స్టేషన్లు, ట్రాక్ పనులు, ఎలక్ట్రికల్ మెకానికల్ పనులు, రైలు బోగీలు, ఎలక్ట్రిక్ ట్రాక్షన్, విద్యుత్ సరఫరా సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్స్, రైలు నియంత్రణ వ్యవస్థలు, ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ గేట్లు మెదలైనవి పూర్తిచేయాల్సి ఉంటుందని మెట్రో ఎండి ఎన్వీయస్‌రెడ్డి అన్నారు. ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే తదితర పనులు ప్రాథమిక పనులన్నీ పూర్తయ్యాయని తెలిపారు. భూసామర్థ్య పరీక్షల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఎయిర్ పోర్టు మెట్రో కోసం చేపట్టిన కొత్త సర్వే ప్రకారం రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుండి ఎయిర్‌పోర్టు టెర్మినల్ స్టేషన్‌ల నడుమ మొత్తం దూరం 31 కి.మీ ఉంటుంది. ఇందులో ఆకాశమార్గం 29.3 కి.మీ, అండర్‌గ్రౌండ్‌లో 1.7 కి.మీ పొడవున పనులు జరుగుతాయి. కాగా విమానాశ్రయం టెర్మినల్‌కు అనుకొని ఒక భూగర్భ మెట్రో స్టేషన్‌తో కలిపి మొత్తం 9 స్టేషన్లు ఉంటాయి.

ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవసరమైన ఈపిసి టెండర్ డాక్యుమెంట్లను తయారు చేసేందుకు జనరల్ ఇంజినీరింగ్ కన్సల్టెంగ్‌గా సిస్ట్రా, రైట్స్ డీబి ఇంజినీరింగ్ సంస్థల కన్సార్టియంను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. జనరల్ కన్సల్టెంట్ ఎంపిక కోసం మొత్తం 5 అంతర్జాతీయ కన్సార్టియంలు పోటీ పడగా వాటి సాంకేతిక సామర్థ్యం, అనుభవం పరిగణనలోకి తీసుకుని కన్సార్టియంను ఎంపిక చేశారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణంలో పలు విభాగాల్లో నిష్ణాతులైన 18 మంది ఇంజినీరింగ్ నిపుణులు, క్షేత్రస్థాయిలో మరో 70 మంది సీనియర్ ఇంజినీర్లు తదితర సిబ్బందిని కన్సార్టియం సమకూర్చుతుంది. ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ వెంటనే తన పనిని ప్రారంభిస్తుందని ఎన్వీయస్‌రెడ్డి తెలిపారు. విమానాశ్రయం మెట్రో కారిడార్‌కు సమీపంలో అనేక వాణిజ్య బహుళంతస్తుల భవనాల నిర్మాణం పెద్దఎత్తున జరుగుతోందని ఎన్వీయస్‌రెడ్డి అన్నారు.

# నకిలీ విత్తనాల చెలామణిని అరికట్టాలి

## క్షేత్రస్థాయిలో అనుమానం వచ్చిన విత్తనాల నమూనాలను వెంటనే పరీక్షించాలి

## విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి నిరంజన్‌రెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, మే 16, ప్రభాతవార్త:** రైతుల ప్రయోజనాలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, రాష్ట్రంలో ఎక్కడా నకిలీ విత్తనాలు చెలామణి కాకుండా అరికట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుండి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, డిజిపి అంజనీకుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఉన్నతాధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై జిల్లాల కలెక్టర్లు, పటీలీస్ కమిషనర్లు, ఎస్పీలు, వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల విధానాలతో వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ప్రణాళికతో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించాలన్నారు. తెలంగాణలో ఉన్న విత్తన్న ఉత్పత్తి పరిశ్రమకు ఇబ్బంది కలగకుండా నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలని, నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి నిఘా పెంచాలని మంత్రి తెలిపారు. వానాకాలం పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదన్నారు. నకిలీ విత్తనాల తయారీదారులు, వాటి విక్రేతలను గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలన్నారు.

# 44వేల టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలి



నిరుద్యోగ ఉపాధ్యాయలతో విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య

## లేదంటే పాఠశాలలకు తాళాలు వేస్తాం

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని చేయాలని, లేని పక్షంలో పాఠశాలలకు తాళాలు వేస్తామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వం పేద కులాలైన ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ఒక పథకం ప్రకారం కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. తెలంగాణ నిరుద్యోగ జెఏసి ఆధ్వర్యంలో మంగళవారం వందలాది మంది నిరుద్యోగ ఉపాధ్యాయులు సైఫాబాద్‌లోని పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన సందర్భంగా ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి జెఏసి ఛైర్మన్ నీల వెంకటేష్, సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ నాయకత్వం వహించారు. ఆర్.కృష్ణయ్య మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 24 వేల టీచర్ పోస్టులు, ఎయిడెడ్ పాఠశాలల్లో 5 వేలు, ఆదర్శ పాఠశాలల్లో రెండు వేలు, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో 1500 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇవి గాక ప్రభుత్వ పాఠశాలల్లో 4 వేలు కంప్యూటర్ టీచర్ పోస్టులు, 10 వేలు పిఇటి పోస్టులు, 5 వేలు ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్ పోస్టులు, 3 వేలు లైబ్రేరియన్ పోస్టులు, 4 వేలు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 10 వేలు అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున ఖాళీగా పోస్టులు ఉంటే ప్రభుత్వం భర్తీ చేయకుండా ఇటు లక్షలాది మంది విద్యార్థులు, అటు నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్నదని ఆయన ఆరోపించారు. ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ప్రభుత్వం విద్య వ్యవస్థను పటిష్టంగా అమలు చేయకుండా రౌడిలు, గుండాలు, భూకబ్జాదారులు, కాంట్రాక్టర్లు, దోపిడీ దారులకు ప్రాధాన్యత ఇస్తున్నదని, దీంతో విద్యా వ్యవస్థ నాశనం అవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది ఎమ్మెల్యేలు, ఐఎఎస్‌లు, ఐపిఎస్ అధికారులు కబ్జాలకు ఎగబడ్డారని, వేల కోట్లు సంపాదనే లక్ష్యంగా ఉన్నారని, వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. 937 మంది కస్తూర్బాగాంధీ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని, వారికి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని కోరారు. పై డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని చెప్పారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే పాఠశాలలకు తాళాలు వేస్తామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈ ముట్టడిలో బిసి నేతలు సి.రాజేందర్, వేముల రామకృష్ణ, అనంతయ్య, భూపేష్‌సాగర్, నిఖిల్, పటేల్, నాని, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్‌నగర్‌లో దారుణం..

# భార్యను రాడ్‌తో కొట్టిచంపి.. చున్నీతో ఉరేసుకున్నాడు



జనార్దన్, ప్రేమలత(ఫైల్)

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), మే 16, ప్రభాతవార్త:** ఎస్సారనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. కట్టుకున్నవాడే కాలయముడ య్యాడు. భార్యను రాడ్‌తో కొట్టిచంపి, అతను చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సారనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎల్లారెడ్డిగూడ అమీర్‌పేటలో ఎర్ర జనార్దన్ (40) అతని భార్య ప్రేమలత (35)లు నివాసం ఉంటున్నారు. 2004లో వీరికి వివాహం జరిగింది. జనార్దన్ కూలి పని చేస్తుండగా, ప్రేమలత ప్రైవేట్‌జాబ్ చేస్తున్నది. వీరికి ఒక బాబు, ఒక పాప ఉన్నా రు. జనార్దన్ తాగుడుకు అలవాటు పడ్డాడు. తరుచుగా ఇద్దరి మధ్య గొడవ జరుగుతూ ఉండేది. సోమవారం ప్రేమలత తల్లిదండ్రుల వివాహ దిన్సోత్సవం సందర్భంగా తూంకుంట, మల్కాజగిరి వెళ్లి రాత్రికి ఇంటికి వచ్చింది. అనంతరం ఇంటి లోపల జనార్దన్ గడియపెట్టుకొని తన భార్య ప్రేమలతని రాడ్‌తో కొట్టిచంపి, అతను చున్నీతో ఉరి వేసుకొని ఆత్మ చేసుకున్నాడని పోలీసులు తెలి పారు. ఈ మేరకు ఎస్సారనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



కొలూర్లు గ్రామంలో యాత్రలో సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

## పాలమూరుకు చేరిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్ర సీఎల్పీ నేత మల్లు బట్టి విక్రమార్క చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మంగళవారం రాత్రి 9గంటల తర్వాత ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నవాబుపేట మండలం కొల్లూరు గ్రామానికి చేరుకున్నది. బట్టి విక్రమార్క కార్యకర్తలు, నాయకులతో కలిసి గ్రామంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని, కాంట్రాక్ట్ విధానాన్ని ఎత్తివేస్తాని హామీ ఇచ్చారు. హైదరాబాద్, వరంగల్ డిక్లరేషన్‌ను వందశాతం అమలు చేస్తామన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ వర్గీయుల మధ్య తోపులాట జరిగింది. యాత్ర ఉమ్మడి పాలమూరులోని జడ్చర్ల, నాగర్‌కర్నూల్, అచ్చంపేట మూడు నియోజకవర్గాల్లో 165 కిలో మీటర్ల పొడవునా యాత్ర కొనసాగనున్నది. అనంతరం నల్గొంగ జిల్లాలో అడుగుపెట్టనున్నట్లు నేతలు చెబుతున్నారు. ఇరు వర్గాల నాయకులు తమ నేతలను పైకి ఎత్తుకొని నినాదాలు చేస్తూ బట్టి విక్రమార్కకు స్వాగతం పలికేందుకు ముందుకు వస్తూ హల్‌చల్ చేశారు. యాత్రలో ఎమ్మెల్యే సీతక్క ఇతర నేతలు పాల్గొన్నారు.

# అవినాష్ రెడ్డికి మళ్లీ సిబిఐ తాఖీదులు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి సిబిఐ అధికారులు మరోసారి తాఖీదులు ఇచ్చారు. ఈ నెల 19వ తేదీన విచారణకు రావాలని అందులో ఆదేశించారు. వాస్తవానికి మంగళవారం నాడు ఉదయం 11 గంటలకు అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు హాజరు కావాల్సి వుంది. ఈ మేరకు ఆయనకు సోమవారం నాడే సిబిఐ అధికారులు నోటీసులు ఇచ్చారు. అవినాష్ రెడ్డి విచారణ కోసం కోఠిలో ని సిబిఐ కార్యాలయంలో ఆ విభాగం అధికారులు ఏర్పాట్లు కూడా చేసిన తరువాత ఆయన ఉన్నట్లుండి విచారణకు గైర్హాజర్ అయ్యారు. అతి తక్కువ సమయంలో తన కు నోటీసులు ఇచ్చి విచారణకు రమ్మంటే వీలుపడడం లేదని, ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు వుండడంతో కనీసం నాలుగు రోజుల గడువు అయినా కావాల ని ఆయన సిబిఐ అధికారులకు లేఖ పంపారు. అనంతరం హైదరాబాద్‌లో వున్న ఆయన తన అనుచరులతో కలిసి పులివెందులకు వెళ్లిపోయారు.

కాగా అవినాష్ రెడ్డి లేఖకు సిబిఐ వెంటనే స్పందించలేదు. అనంతరం మధ్యాహ్నం దీనిపై స్పందించి ఆయనకు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 19వ తేదీన విచారణకు హాజ రు కావాలని అందులో వుంది. కాగా వివేకానంద రెడ్డి హత్య కేసులో పలుమార్లు అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు విచారించడం తెలిసిందే. ఆయన తండ్రి భాస్కర్ రెడ్డితో పాటు ఇద్దరు అనుచరులను కూడా అరెస్టు చేయడం విదితమే. తన తండ్రి అరెస్టు తరువాత సిబిఐ అధికారులు తనను అరెస్టు చేయకుండా వుండేందుకు

**19న విచారణకు రావాలని ఆదేశం**

**విచారణకు హాజరైన సునీత దంపతులు**

అవినాష్ రెడ్డి హైకోర్టుతో పాటు సుప్రీం కోర్టులో కూడా ముందస్తు బెయిల్‌కు విఫలయత్నం చేశారు. ఇదే సమయంలో ముందస్తు బెయిలుపై తుది నిర్ణయం తీసుకునే వరకైనా సి బిఐ తనను అరెస్టు చేయకుండా చూడాలని అవినాష్ రెడ్డి సుప్రీం కోర్టును కోరినా ఎలాంటి ప్రయోజనం కలగలేదు. ఈ నేపథ్యంలో అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టు చేస్తారని వార్తలు రాగా ఇప్పటి వర కు అలాంటిది ఏమీ జరగలేదు. మంగళవారం నాటి విచారణ తరువాత సిబిఐ అధికారులు ఏం చేస్తారో...? అని రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొన్నా అవినాష్ రెడ్డి విచారణకు హాజరు కాలేదు. ఇదే సమయంలో ఆయన కోరినట్లుగా నాలుగు రోజుల గడువు కూడా సిబిఐ ఇచ్చింది.

**విచారణకు హాజరైన సునీత దంపతులు**

ఇదిలావుండగా ఇదే కేసులో వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి మంగళవారం నాడు సిబిఐ అధికారుల ఎదుట విచారణకు హాజర య్యారు. వివేకానంద రెడ్డి హత్య సమయంలో ఆయన ఇంట్లో లభించిన లేఖ సంచలనం రేపడం తెలిసిందే. ఈ లేఖ వివేకానంద రెడ్డి రాసినట్లుగా చెబుతున్నారు. ఈ లేఖను వివేకానంద రెడ్డి ఒత్తిడితో రాసినట్లుగా సిబిఐ అధికారులు భావిస్తున్నారు. ఈ లేఖలో వున్న దస్తూరి వివేకానంద రెడ్డిదేనా...? అనే కోణంలో పూర్తి వివరాలను తెలుసుకునేందుకు సునీతా రెడ్డి దంపతులను సిబిఐ అధికారులు మంగళవారం నాడు విచారణకు పిలిచారు. ఈ సందర్భంగా వీరిద్దరిని సిబిఐ అధికారులు వివేకానంద రెడ్డి రాసినట్లుగా వున్న లేఖలోని దస్తూరితో పాటు పలు అంశాలపై సుదీర్ఘంగా విచారించారు.

## బోధన్ వాణిజ్యపన్నుల శాఖలో రూ.231 కోట్ల కుంభకోణం

### నలుగురు నిందితులను అరెస్టు చేసిన సిఐడి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తొలిదశలో బోధన్‌లో వెలుగు చూసిన వాణిజ్య పన్నుల శాఖ నకిలీ చలాన్ల స్కాంకు సంబంధించి సిఐ డి అధికారులు మరో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. బోధన్‌లో వాణిజ్య పన్నుల శాఖలో వెలుగుచూసిన నకిలీ చలాన్ల కుంభకోణం 2017లో సంచలనం రేపడం తెలిసిందే. దీనివల్ల సర్కారుకు 231 కోట్ల 22 లక్షల 76 వేల 967 రూపాయల మేరకు నష్టం వాటిల్లినట్లు తేలింది. దీనిపై మొదట బోధన్ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. అనంతరం ఈ కేసును సి ఐడికి బదలాయించారు. ఈ కేసులో ఇప్పటి వరకు 17 మంది నిందితులను అరెస్టు చేయగా మిగతా నిందితులు పరారీలోనే వున్నారు. ఇలా పరారీలో వున్న వారిలో కె. విజయ్‌కుమార్, జాగంటి రాజయ్య, సాయులు, సిహెచ్ స్వర్ణలతలను తెలంగాణలోని పలు ప్రాంతాలలో సిఐడి అధికారులు అరెస్టు చేశారు వీరిని కరీంనగర్‌లోని ఎసిబి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు. ఈ కేసును సిఐడి ఆర్థిక నేరాల విభాగం ఎస్పి వెంకట లక్ష్మీ ఆధ్వర్యంలోని బృందం విచారిస్తోంది. 2017 నాటి కేసులో పరారీలో వున్న నలుగురు నిందితులను పట్టుకున్న సిఐడి అధికారులను ఆ విభాగం చీఫ్ మహేష్ భగవత్ అభినందించారు.

## దోస్త్‌కు మొదటిరోజు 4,722 దరఖాస్తులు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023కు మొదటి రోజు 4722 మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దోస్త్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ మంగళవారం నుంచే ప్రారంభించినట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. మొదటి విడతలో జూన్ 10 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారు ఈ నెల 20 నుంచి జూన్ 11 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది దోస్త్ ద్వారా మూడు విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టనున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 1054 డిగ్రీ కాలేజీల్లో 3,86,544 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 16న చేపట్టనున్నారు. జూన్ 16 నుంచి 25 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. జులై 17 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించనున్నారు. రెండో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 16 నుంచి 26 వరకు చేపట్టనున్నారు. ఈ ఏడాది బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ (హానర్స్) కోర్సుతోపాటు స్కిల్ ఓరియంటెడ్ కోర్సులను ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ప్రారంభిస్తున్నారు. ఈ ఏడాది అదనంగా భారత్ పేతోనూ ఫీజును చెల్లించడానికి అవకాశం కల్పించారు. ఈసారి దోస్త్ యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించి విద్యార్థులకు అందుబాటులోకి తేనున్నారు. ప్రత్యేకంగా వాట్సాప్ నంబర్‌ను దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ కోసం ఏర్పాటు చేశారు. 7901002200 నంబర్‌కు హాయ్ అని పంపిస్తే దోస్త్ మెను రావడమే కాకుండా ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెబుతుంది.

**ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**

**జూన్ 10 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్**

**20 నుంచి వెబ్ ఆప్షన్లు ప్రారంభం**

**జూన్ 16న సీట్ల కేటాయింపు**



## డిసెంబర్ లోపు 550 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తాం: మంత్రి పువ్వాడ

### హైదరాబాద్-విజయవాడ ఇ-గరుడ బస్సులను ప్రారంభించిన ఆర్టీసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 16:** వాయు కాలుష్యాన్ని నివారించేందుకు ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను టిఎస్ ఆర్టీసి ప్రారంభించింది. హైదరాబాద్-విజయవాడ రూట్‌లో పరుగులు పెట్టనున్న 'ఈ-గరుడ' బస్సులను మియాపూర్ క్రాస్‌రోడ్ సమీపంలోని పుష్పక్ బస్ పాయింట్ వద్ద రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండీ సజ్జనార్ జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్-విజయవాడ మార్గంలో మంగళవారంనాడు పది బస్సులను ప్రారంభించగా.. దశలవారీగా 50 ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని ఆర్టీసి నిర్ణయించింది. మిగతా బస్సులను ఈ ఏడాది చివరి నాటికి తీసుకొచ్చేలా సంస్థ ప్రణాళిక రూపొందించింది. ఇవి వస్తే ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని ఆర్టీసి చెబుతోంది. హైదరాబాద్ నుంచి విజయవాడకు ఈ-గరుడ చార్జి రూ.780గా నిర్ణయించారు. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్ లోపు 550 ఎలక్ట్రిక్ బస్సులను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల్లో అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో త్వరలో ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు ప్రారంభిస్తామని ఆర్టీసి ఎండీ సజ్జనార్ తెలిపారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ గడువు 19 వరకు పెంపు

### రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు నేటి వరకు అవకాశం

### ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు.. అలాగే తక్కువ మార్కులు వచ్చిన వారు తిరిగి ఇంప్రూమెంట్ రాసుకోవడానికి అవకాశం కల్పిస్తున్న అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు గడువును పెంచుతూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. మంగళవారం వరకు ఉన్న గడువును కాస్త ఈ నెల 19 వరకు పొడిగించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ తరపున కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ జయప్రదబాయి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెంచిన గడువును విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి నేడు(బుధవారం) కూడా అవకాశం కల్పించినట్టు తెలిపారు. మంగళవారంతో గడువు ముగిసిన నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి పలు విజ్ఞప్తులు వచ్చిన నేపథ్యంలో గడువును పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్టు ఇంటర్ బోర్డు ప్రకటించింది.

**ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ, ఇంప్రూమెంట్ ఫీజు గడువు పెంచాలి: ఎస్‌ఎఫ్‌ఐ విజ్ఞప్తి**

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 4 నుంచి జరగనున్న ఇంటర్మీడియటన అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ, ఇంప్రూమెంట్ పరీక్షలకు సంబంధించిన పరీక్ష ఫీజు చెల్లింపు గడువును పెంచాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్‌ఎఫ్‌ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారంతో గడువు ముగిసిన నేపథ్యంలో గడువు తేదిని పొడిగించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ కాలేజీల్లోని విద్యార్థులు సగం కంటే ఎక్కువ మంది ఫీజు చెల్లించలేదన్నారు. ఈ నేపథ్యంలో పరీక్ష ఫీజు చెల్లించడానికి గడువును పెంచి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు ఇంటర్‌బోర్డును డిమాండ్ చేశారు.

## వర్షాలకు ఏడు లక్షల ఎకరాల్లో పంట నష్టం

● కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వర్షాలకు ఏడు లక్షల ఎకరాలలో పంట నష్టపోయిందని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి మండి పడ్డారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టంకి ఎకరాకు రూ.10వేల ఇస్తా అన్నారు. ఇప్పటి వరకు నయాపైసా సాయం అందలేదన్నారు. పంట పరిహారంపై సిఎస్‌ని కలవడానికి అప్పాయింట్‌మెంట్ అడిగినా ఇవ్వడం లేదన్నారు. అధికారులు అప్పాయింట్‌మెంట్ కూడా ఇవ్వకపోతే ఎలా అంటూ ప్రశ్నించారు. రైతుల గురించి మాట్లాడతాం అంటే కూడా ఇవ్వరా అంటూ ప్రశ్నించారు. వ్యవసాయ, సివిల్ సప్లై రెవెన్యూ అధికారుల మధ్య అసలు సమన్వయం లేదన్నారు. రైతులకు రుణామాఫీ ఏమైందన్నారు. ప్రైవేటు అప్పులు మీద కంట్రోల్ లేదన్నారు. బిఆర్‌ఎస్ రైతు వ్యతిరేకి అన్నారు. కేంద్రం కూడా రైతులను పట్టించుకోవడం లేదన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్ రూ.1600 కోట్లు వచ్చాయని, ఆ డబ్బులు ఏమయ్యాయని అనే అడిగే వారు ఎవరు లేరన్నారు. రాజకీయ డ్రామలు వేయడం తప్పితే సమస్యలు పట్టవా అంటూ ప్రశ్నించారు.



మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

## కర్ణాటకలో 40శాతం కమీషన్లు తీసుకున్న బిజెపిని ఓడించాం

### తెలంగాణలోనూ అదే పరిస్థితి వస్తుంది: ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** కర్ణాటకలో 40శాతం కమిషనర్లు తీసుకున్న బిజెపిని ఓడించామని ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. కర్ణాటక ఫలితాలే తెలంగాణాలో పునరావృతం అవుతాయ న్నారు. తెలంగాణలో కూడా 30శాతం కమిషన్ల ప్రభుత్వం నడుస్తుందన్నారు. స్వయంగా సిఎం కెసిఆర్ కమిషన్ల గురించి మాట్లాడారు. దలిత బంధు విషయంలో 30శాతం కమిషన్లు తీసుకుంటున్నారని స్వయంగా చెప్పడం జరిగిందన్నారు. కర్ణాటక స్ఫూర్తితో వ్యూహంలో ముందకెళ్తామన్నారు. ఈ కమిషన్ల ప్రభుత్వాన్ని ఓడిస్తామన్నారు.

## చివరి బంతివరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్

### ఐదు పరుగుల తేడాతో ముంబయిపై గెలిచిన ఎల్‌ఎస్జీ

**లక్నో, మే 16:** ఐపిఎల్ 2023సీజన్‌లో 63వ మ్యాచ్ అత్యంత ఉత్కంఠగా సాగింది. చివరినిమిషంలో ఐదు పరుగుల తేడాతో లక్నోసూపర్‌జెయింట్స్ గెలిచింది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలిచే మ్యాచ్‌లో ఎల్‌ఎస్‌జి అద్భుతం చేసింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నోటీమ్ 177 పరుగులుచేయగా, ఛేదనలో ముంబయి ఇండియన్స్ చివరి ఆరుబంతుల్లో 11 పరుగులుచేయాల్సి వచ్చింది. అప్పటికి క్రీజులో హిట్టర్లు టిమ్‌డేవిడ్, కామెరూన్‌గ్రీన్‌లు ఉండటంతో ముంబయి గెలుస్తుందని భావించారు. కాని చివరి ఓవర్‌వేసిన మోసిన్‌ఖాన్ అద్భుతబౌలింగ్‌చేసి కేవలం ఐదు పరుగులే ఇచ్చాడు. ఆతడు సంధించిన యార్కర్లకు ముంబయి హిట్టర్లు కనీసం ఒక్కషాట్‌కూడా బలంగా ఆడలేకపోయారు. సీజన్‌లో 13వ మ్యాచ్ ఆడిన లక్నోకి ఇది ఏడో విజయం కాదా ముంబయికి ఆరో ఓటమి. 178 పరుగులఛేదనలో ముంబయి ఓపెనర్లు ఇషాన్‌కిషన్ 59 పరుగులు రోహిత్‌శర్మ 37 పరుగులుచేసారు. తొలివికెట్‌కి 9.4 ఓవర్లలోనే ఈ జోడి 90 పరుగులు సాధించింది. కానీ రెండు ఓవర్ల వ్యవధిలోనే ఇద్దరూ ఔట్ అయిపోగా అక్కడినుంచి ముంబయిలో తడబాటు మొదలయింది. సూర్యకుమార్ యాదవ్‌ఏడు, నేహాల్ వధీర 16, విష్ణువినోద్ రెండు పరుగులకే ఫెయిల్ అయ్యారు. కానీ ఒకెండ్‌లో నిలకడగా ఆడిన టిమ్‌డేవిడ్ 32పరుగులతో నాటౌట్‌గా నిలిచి ముంబయిని గెలిపించేయత్నంచేసాడు. కానీ చివరిలో ఆతడికి కామరూన్‌గ్రీన్ నాలుగు పరుగులు సాధించాడు. లక్నో బౌలర్లలో రవిబిష్ణోయ్, యశ్‌ఠాకూర్ చెరోరెండు వికెట్లు తీస్తే మోసిన్‌ఖాన్ ఒక వికెట్‌తీసాడు. మ్యాచ్‌లో అంతకుముందు మార్కస్ స్టొయినిస్ 89 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు.

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన లక్నోజట్టు టీమ్ మూడు వికెట్లనష్టానికి 177 పరుగులుచేసింది. కెప్టెన్ కృనాల్‌పాండ్య 49 పరుగులుచేసాడు. ముంబయి బౌలర్లలో జేసన్ బెరండ్రాఫ్ రెండు, పియూష్ చావ్లా ఒకవికెట్‌తీసారు.



## మఫ్టీలో ఉన్న పోలీసులు మా కార్యాలయంపై దాడి చేశారు

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** మఫ్తీలో ఉన్న పోలీసులు సోమవారం రాత్రి మా కార్యాలయంపై దాడి చేశారంటూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి మండిపడ్డారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మంగళవారం ఉదయం వరకు తమకు ఎలంటి సమాచారం లేదన్నారు. చాల రోజుల క్రితం ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. దాన్ని ఇప్పుడు చూపించి దాడుల చేసామని అంటున్నారు. ఒక నెంబరు నుంచి తప్పుడు ప్రచారం చేస్తే ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవాలన్నారు. కానీ మా సిస్టంలను ఎలా తీసుకుని పోతారని ప్రశ్నించారు. అన్ని జిల్లాల యూత్ కాంగ్రెస్ వార్ రూంలలో డేటా ఉందన్నారు. కర్ణాటక తరువాత బయపడి మా డేటాను ప్రభుత్వం దొంగిలించిందన్నారు.

## వైఎస్సార్ పేరుతో పార్టీ పెట్టింది విలీనం చేసేందుకు కాదు

### అంతకుముందే నాకు ఎన్నో ఆఫర్లు వచ్చాయి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** వైఎస్సార్ పేరు మీద పార్టీ పెట్టింది విలీనం చేసేందుకు కాదని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని ఆలోచన ఉంటే 3800 కిలోమీటర్ల పాదయాత్ర ఎందుకు చేయాలన్నారు. విలీనం చసేఏందుకు అనుకుంటే పార్టీ పెట్టకముందే నాకు ఎన్నో ఆఫర్లు ఉన్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 2014లో 21 గెలిచిందని, 2018లో సీట్లు గెలిచింది. పెద్ద చరిత్ర ఉన్న పార్టీ గెలిచిన సీట్లను ఎంతమందిని నిలుపుకుందన్నారు. కేవలం ఐదుగురు మాత్రమే పార్టీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో లీడర్ షిప్ కొరత ఉందన్నారు. అందుకే ఎమ్మెల్యేలను నిలుపులేకపోతుందన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఎంతో వైభవం ఉందన్నారు. వైఎస్సార్ హయాంలో రాష్ట్రంలో ఒక ప్రాంతీయ పార్టీలా ఉండేదన్నారు. వైఎస్సార్ లేని కాంగ్రెస్ ఇప్పుడు జిరో అన్నారు. కేడర్, లీడర్‌ను నిలుపుకుంటే కాంగ్రెస్‌పై నమ్మకం ఉందన్నారు. ఇప్పుడు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం లేదన్నారు. ఇప్పుడు లీడర్లను నిలుపుకునే సత్తా ఉందా లేదా అన్నది సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని అనుకుంటే నేను పార్టీ ఎందుకు పెట్టాలన్నారు. విలీనం చేయాలని అనుకుంటే రెండేళ్లుగా కిందపడి మీదపడి పార్టీని ఎందుకు నడపాలని ప్రశ్నించారు.

రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు చేసి వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఒక ఫోర్స్‌లా తయారైందన్నారు. తెలంగాణలో షర్మిల అంటే తెలియని వాళ్లు లేరు అన్నారు. ఢిల్లీకి చెందిన ఒక సర్వే సంస్థ 44 సీట్లలో ప్రభావం చూపిస్తుందన్నారు. 44 సీట్లలో నా ప్రభావం ఉంటే ఐదు సీట్లకో, 10 సీట్లకో పొత్తులకు పోవాల్సిన అవసరం నాకు లేదన్నారు. కాంగ్రెస్‌కు లీడర్ షిప్ ఉన్నా, దాన్ని నిలుపుకునే సత్తా రాష్ట్రంలో లేదన్నారు. కర్ణాటక కాంగ్రెస్‌లో కష్టపడి పని చేసే వాళ్లు ఉన్నారన్నారు. కర్ణాటకలో డికె శివకుమార్ చాలా కష్టపడ్డారని, అందుకే పార్టీ అదికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణలో పక్కా పార్టీల నాయకులను తీసుకొచ్చిన వీళ్లే నాయకులు అంటే ఎలా అంటూ ప్రశ్నించారు. 19 మంది గెలిస్తే ఐదుగురు మిగిలితే ఇక్కడ కాంగ్రెస్ క్రెడిబిలిటీ ఉన్నాట్లా అంటూ ప్రశ్నించారు. కెసిఆర్ తరుపున ఒక అఫిడవిట్ తయారు చేవామని, ఈడిక్లరేషన్‌ను కెసిఆర్‌కు పంపుతున్నామన్నారు. మీరు తెలంగాణకు ముఖ్యమంత్రి అని గుర్తుచేస్తున్నామన్నారు. ఈ డిక్లరేషన్‌కు చదవుకుని సంతకం పెట్టాలని కోరుతున్నామన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన అగ్రికల్చర్ ఆఫీసర్ పరీక్ష

### 72.5 శాతం మంది హాజరు: టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వ్యవసాయ శాఖలోని అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన అగ్రికల్చర్ ఆఫీసర్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ప్రకటించింది. మంగళవారం జరిగిన అగ్రికల్చర్ ఆఫీసర్ పరీక్షకు ఉదయం 73.04 శాతం మంది..మధ్యాహ్నం సెషన్‌కు 72.74 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు కమిషన్ ప్రకటించింది. వ్యవసాయ శాఖలోని 148 ఏవో పోస్టులకు టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ నంబర్27/2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఏవో పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 8961 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 8074 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని కమిషన్ ప్రకటించింది. మంగళవారం రాష్ట్రంలోని 3 జిల్లాల్లో 27 కేంద్రాల్లో కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో పరీక్షను నిర్వహించినట్టు కమిషన్ తెలిపింది. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు జరిగిన సెషన్‌కు 6546 మంది(73.04శాతం) హాజరు కాగా.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు జరిగిన సెషన్‌కు 6519 మంది(72.74శాతం) హాజరైనట్టు టీఎస్‌పీఎస్‌సీ అధికారులు ప్రకటించారు.

**అందుబాటులో ఎఇఇ (సివిల్ ఇంజినీరింగ్) హాల్‌టికెట్లు 21, 22న పరీక్షలు**

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఏఈఈ) లోని సివిల్ ఇంజనీర్స్ నియామకం కోసం టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించనున్న పరీక్షకు సంబంధించిన అభ్యర్థుల హాల్ టికెట్స్‌ను కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు కమిషన్ కార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన పరీక్షను సీబీఆర్‌టీ విధానంలో 21, 22 తేదిల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పరీక్షకు 45 నిమిషాల ముందు వరకు కూడా అభ్యర్థులు తమ హాల్ టికెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు.

**హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టుకు ఎడిట్ ఆప్షన్ నేటి నుంచి 20 వరకు అవకాశం**

రాష్ట్రంలోని వివిధ సంక్షేమ శాఖల్లోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-1, గ్రేడ్-2 పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎడిట్ ఆప్షన్‌ను కల్పిస్తూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్ణయం తీసుకుంది. అభ్యర్థులు తమ బయో డేటాలోని తప్పులను సరి చేసుకోవడానికి ఈ నెల 17 నుంచి 20వ తేది సాయంత్రం 5 గంటల వరకు అవకాశం కల్పించినట్టు కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఎడిట్ ఆప్షన్‌ను అభ్యర్థులు వినియోగించుకోవాలని కమిషన్ కార్యదర్శి ప్రకటనలో పేర్కొన్నారు.

స్వప్న సినిమా నిర్మాణంలో నందిని రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'అన్నీ మంచి శకునములే'.. సంతోష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌తోపాటు పాటలు కూడ సినిమాపై అంచనాలను పెంచేశాయి.. మే 18న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ఈచిత్రానికి సంగీతం అందించిన మిక్కీ. జే. మేయర్ మీడియాతో మాట్లాడారు.



## మెలోడీ అంటేనే ఇష్టం..

**నందిని రెడ్డి కథ చెప్పినపుడు మీ ఆలోచనలు ఎలా ఉన్నాయి? ఏమి షేర్‌చేసుకున్నారు?**

నందినిరెడ్డి గారు కథచెప్పినపుడు మ్యూజిక్ ఎలా ఇవ్వాలనేది అర్థమైంది.. విక్టోరియా పురం అనే ఊరి కథ కాబట్టిఊరికి తగిన విధంగా మ్యూజిక్ , బ్యాగ్రౌండ్ ఉండాలి.. ఆదే కొత్త ప్రపంచం.. ఎందుకంటే లిటిల్ బిట్ ఆఫ్ బ్రిటీష్ టైప్‌లో ఉంటుంది.. వాటికి ట్యూన్ మ్యాచ్ అయ్యేలా చూసుకున్నాను. పాటలు డిఫరెంట్‌గా పీస్ ఫుల్‌గా ఉంటాయి..

**మూవీ బాగుంటే సంగీత దర్శకులు పెద్దగా స్ట్రగుల్ పడాల్సిన అవసరం లేదుకదా?**

జనరల్‌గా ఏ సినిమాకైనా వందశాతం ఎఫర్ట్ పెడతాం.. ఒకవేళ సినిమా బాగోలేకపోతేన ప్రతిదీ స్పాయిల్ అవుతుంది.. బాగోకపోతే ప్రతి దానికీ విమర్శలు ఎదురవుతాయి.. స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, బాగుంటే మా జాబ్ సక్సెస్ అవుతుంది.

**మహానటి మూవీ తర్వాత వైజయంతి లోపనిచేయటం, ఈ నిర్మాతలతో మీకున్న అనుబంధం ఎలా ఉంది?**

స్వప్న, ప్రియాంక అశ్వనీదత్‌గారు, నాగ్‌అశ్విన్‌తోపనిచేయటం ఒకరకంగా కష్టమైన జాబ్ (నవ్వుతూ).అయినా కంపోజర్స్ ఆలోచనలను వారు గౌరవిస్తారు. నా అభిప్రాయాలకు ఫ్రీడమ్ ఇస్తారు. మహానటి తర్వాత అన్నీ మంచి శకునములే.. లాంటి మంచి ప్రాజెక్టు వచ్చింది నాకు.. ఇది రెండేళ్లనాడే మొదలైంది.. స్వప్నగారు రెగ్యులర్ ఛాటింగ్‌లో మూవీ గురించి అభిప్రాయాలు చెబుతుంటారు.. నేను వారికి షేర్ చేస్తుంటాను.

**ఇందులో ఆరు పాటలు ఉన్నాయి కదా.. ఏ పాట మిమ్మల్ని ఇబ్బంది పెట్టింది?**

పాండమిక్‌కు ముందే వీటి గురించి పనిచేశాం.. ఒక పాట చేశాక ఆరె నెలలు గ్యాప్ వచ్చింది. ఆ తర్వాత కాలానుగుణంగానే అదిబోర్ అవుతుందేమోనని ఫీలింగ్ కలిగింది.. అందుకే అప్పటి నుంచి ప్రతి ట్యూన కోసం స్ట్రగుల్ పడ్డాం.. కొత్తకొత్త ఆలోచనలతో తగినట్టుగా పనిచేశాం..

**మిక్కీగారంటే సెన్సిటివ్ కథలే చేయాలనుకుంటారా? మరి మాస్ సినిమాలు తగ్గించారా?**

నాకు మెలోడీ అంటేనే ఇష్టం.. వాటినే ఎంజాయ్ చేస్తాను.. మిగతావి కొంచెం కష్టమైనవిగా అన్పిస్తాయి.. మాస్ మూవీస్ గద్దలకొండ గణేష్, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటిసినిమాల్లో నాబెస్ట ఇచ్చాను. కానీ మెలోడీ నేను ఎంజాయ్ చేస్తాను. నేను మూడు గంటలపాటు ట్రావెల్ చేయాల్సి వస్తే.. కొత్త బంగారులోకం,హ్యాపీడేస్ పాటలు వింటూ ఎంజాయ్ చేస్తాను.. దీనికి ప్రత్యేకమైన కారణం ఏమీ లేదు.. అందుకే మెలోడీ ఎక్కువగా చేస్తుంటా.. ఒకరకంగా చెప్పాలంటే మెలోడీ అనేది లాంగ్ టర్మ్ ఉంటుంది.. మాస్ కొద్దికాలం వరకు ఉంటుంది.

**మీ కొత్త సినిమాల గురించి?**

వరుణ్‌తేజ్‌తో ప్రవీణ్ సత్తారు సినిమా ఒకటి.. బాలీవుడ్ దర్శకుడు శక్తితో చేయబోతున్నా.. అందులోనూ వరుణ్‌తేజ్ హీరోనే.. ఆ తర్వాత శ్రీకాంత్ అడ్డాల గారితో చేయబోతున్నా.. దిల్‌రాజు సెల్ఫిష్ మూవీ రన్నింగ్‌లో ఉంది.. స్వప్న సినిమాపై చాంపియన్ సినిమా చేయబోతున్నా.. ఇంకొకటి ఓ చిన్న సినిమా అమెరికన్ డైరెక్టర్‌తో చేయబోతున్నా.

## 'టైగర్ నాగేశ్వరరావు' ఫస్ట్‌లుక్ డేట్

మాస్ మహారాజా రవితేజ హీరోగా వంశీ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రం టైగర్ నాగేశ్వరరావు.. ఈ ఏడాది విడుదల కానున్న కేజీ ప్రాజెక్టుల్లో ఇదొకటి.. కశ్మీర్ ఫైల్స్, కార్తి కేయ 2 వంటి రెండు బ్యాక్‌టుబ్యాక్ బ్లాక్ బస్టర్‌లను అందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మాత అభిషేక్ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఇది.. తాజాగా మేకర్స్



సినిమా ఫస్ట్‌లుక్ విడుదల తేదీని ప్రకటించారు. మే 24న ఫస్ట్‌లుక్ విడుదల కానుంది.. టైగర్ నాగేశ్వర రావు 1970 నేపథ్యంలోస్టూవర్ట్‌పురం లోని గజదొంగ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతోంది.. ఈ పవర్‌ఫుల్ పాత్ర పోషించేందుకు రవితేజ తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్నారు.. ఇది వరకు ఎన్నడూ చూడని విధంగా సరికొత్త బాడీ లాంగ్వేజ్, యాసతో ఆకట్టుకుం టారు.. ఈ సినిమాలో రవితేజ సరసన నుపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తు న్నారు.. అత్యున్నత నిర్మాణ విలువలు, సాంకేతిక ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో ఆయన ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. 5 ఎకరాల స్థలంలో సినిమా కోసం సువర్టుపురం గ్రామాన్ని రీక్రియేట్ చేయటానికి భారీ బడ్జెట్‌ను కేటాయించారు.. ఈచిత్రానికి జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నా రు.. అక్టోబర్ 20న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## 'మేమ్ ఫేమస్' థర్డ్ సింగిల్ ..

లహరి ఫిలింస్, ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ నుంచి వస్తున్నరెండోచిత్రం 'మేం ఫేమస్'.. ఇప్పటికే ప్రామిసింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో టీం బజ్ క్రియేట్‌చేసింది. తాజాగా దర్శకుడు తరుణ్ భాస్కర్ ఈచిత్రం నుంచి థర్డ్‌సింగిల్‌ను దోస్తులం..పాటను లాంచ్ చేశారు. దోస్తులం, స్నేహం ఒకరితో ఒకరు మంచిగా ఉండటంలో ఉన్న గొప్పతనాన్ని వివరించే పాట.. గుడ్ టైంను సెలబ్రేట్ చేసుకుని,



చెడు సమయాల్లో సహాయాన్ని అందించేది ఫ్రెండ్‌షిప్.. కల్యాణ్ నాయక్ ఈపాటను స్వరపరిచారు.. ఈ పాటలో డిఫరెంట్ లేయర్స్ ఉనానయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈసినిమాను సుమంత్ ప్రభాస్ స్వయంగా రచించి, దర్శకత్వం వహించారు.. అనురాగ్‌రెడ్డి , శరత్‌చంద్రు మనోహరన్ కలిసి నిర్మిస్తున్నారు.. కాగా బుధవారం క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో జరగనున్న ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు నాచురల్‌స్టార్ నాని హాజరుకానున్నారు.. అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయనుంది.. మే 26న ఈచిత్రం థియేటర్లలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.



న్యూ ఫొటోషూట్
నోరా ఫతేహి

## 'మేజర్' హీరోకి మాజీ రాష్ట్రపతి అభినందన



మేజర్ పందీప్ ఉన్నికృష్ణన్ టైటిల్ పాత్రలో అడివి శేష్ నటించిన పాన్‌ఇండియా మూవీ మేజర్. బ్లాక్‌బస్టర్ కావటమే కాకుండా విమర్శకుల ప్రశంసలు కూడ అందుకుంది.. ఆర్మీ సిబ్బంది, రాజకీయనేతలు, సినీప్రేక్షకులు తదితర అన్నివర్గాల ప్రజలను ఈచిత్రం ఆకట్టుకుంది.. ఇదిలా ఉండగా హీరో అడివి శేష్, భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుంచి ఆహ్వానం అందుకున్నారు.. సందీప్ ఉన్నికృష్ణన్ బయోపిక్‌ను రూపొందించినందుకు అడివి శేష్‌ను అభినందచారు.. ఈసినిమా అపూర్వ ఇజయం సాధించినందుకు అభినందించి ఆశీర్వదించారు. కాగా ఈ క్షణాన్ని అతిపెద్ద విజయంగా మేకర్స్ భావించారు. ఈచిత్రానికి శశికిరణ్ తిక్క దర్శకత్వం వహించిన సంగతి విదితమే.. జీఎంఇ ఎంటర్‌టైన్‌మెంట్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, ఎప్లస్‌ఎస్ మూవీస్‌సంయుక్తంగా నిర్మించాయి..

## 'ప్రత్యక్ష దైవం షిర్డిసాయి' గీతావిష్కరణ

దత్త ఫిలింస్ నిర్మాణంలో మచ్చా రామలింగారెడ్డి షిర్డీసాయిగా ప్రధానపాత్రలో నటించిన చిత్రం ప్రత్యక్ష దైవం షిర్డిసాయి.. భానుచందర్, సీత ముఖ్యపాత్రల్లో నటించారు.. ఈచిత్రం ఆడియో, వీడియో ప్రదర్శన హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది.. శ్రీభం సాయి ట్రస్టు ఆధ్వర్యంలో విశ్రాంత ఇన్‌కంటాక్స్ చీఫ్ కమిషనర్ నరసింహప్ప అధ్యక్షతన జరిగిన ఈపాటల ఆవిష్కరణలో దర్శకుడు ఓం సాయి ప్రసాద్, రేలంగి నరసింహారావు, ఇన్‌కంటాక్స్ మిషనర్ జీవన్‌లాల్, పాటల రచయిత బిక్కి కృష్ణ, ఎసిపి రామ్ దాస్ తేజ, లయన్ డాక్టర్



విజయ్‌కుమార్, విడి రాజగోపాల్, శ్రీమతి గిడుగు కాంతికృష్ణ, సీనియర్ జర్నలిస్టులు ప్రభు, దీరజ్ అప్పాజీ, తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు మాట్లాడుతూ,సాయితత్వాన్ని ప్రచారం చేయటానికి తనను కర్ణాటకు పంపించారని, ముచ్చా రామలింగారెడ్డి సాయిపాత్రను ధరించి సాయిబక్తుల అనుభవాలతో చిత్రం తీయటం అభినందనీయమని అన్నారు. దర్శకుడు కొండవీటి సత్యం, నిర్మాతలు వెంకట్, వి.సుబ్బారావు, సంగీత దర్శకుడు కిషన్ కనాడియా తదితరులు పాల్గొన్నారు.

## 'నేను స్టూడెంట్ సార్' నుంచి పాట



యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ నేను స్టూడెంట్ సార్ చిత్రంతో థ్రిల్ ఇవ్వటానికి రెడీ అవుతున్నారు. ఈచిత్రానికి రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహించగా, ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్‌పై నాంది సతీష్ వర్మ నిర్మించారు.. యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రం టీజర్ సినిమాపై మంచి అంచనాలు నెలకొల్పింది.. ఫస్ట్‌సింగిల్‌కు కూడ మంచి స్పందన వచ్చింది. తాజాగా ఒకేటే ధ్యాస ..సాంగ్‌ను రామానాయుడు ప్రివ్యూ థియేటర్‌లో యంగ్ ఎనర్జిటిక్ హీరో విశ్వక్ సేన్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు. జూన్ 2న సినిమా విడుదల అవుతుందని అన్నారు. కార్యక్రమంలో రచయిత కృష్ణచైతన్య, గీతరచయిత హర్ష, నటి రితిక, దర్శకుడు రాఖీ, నటి అవంతిక, చిత్ర నిర్మాత నాంది సతీష్ వర్మ తదితరులు మాట్లాడారు.

## 'ఓ మంచి ఘోస్ట్'



ప్రపంచాన్ని శాసిస్తున్నది అక్షరాలా డబ్బు మాత్రమే అనే కాన్సెప్ట్‌తో ' ఓ మంచి ఘోస్ట్' చిత్రం నుంచి విడుదలైన ఫస్ట్‌సింగిల్ నెట్టింట్లో రచ్చ చేస్తోంది.. త్వరలో ఈచిత్రం విడుదల కానుంది.. ప్రస్తుతం డబ్బు ప్రాముఖ్యతపై అద్భుతమైన అంతే చమత్కారమైన పాటన రాసి పాడారు సంగీత దర్శకుడు అనూప్‌రూబెన్స్.. ఆయనతోపాటు శ్రీనివాస్ చింతల ఈపాటకు రచయితలుగా పనిచేశారు.. మంచి బీట్‌తో ఉన్న ఈసాంగ్‌కు డాన్స్‌మాస్టర్ బాబా భాస్కర్ కొరియోగ్రఫీ అందించారు. హారర్ కామెడీగా ఈచిత్రం రాబోతోంది.. తాజాగా ఫస్ట్ సింగిల్‌కు సోషల్‌మీడియాలో అనూహ్యస్పందన లభిస్తోంది..

## జూన్ 11న వి.మధుసూదనరావు శతజయంతి వేడుక

తెలుగు సినిమా పుట్టడానికన్నా తొమ్మిది ఏళ్ల ముందే పుట్టిన వ్యక్తి వీరమాచనేని మధుసూదనరావు.. సినిమా కంటే ముందుగా ఆయన పుట్టారని చెప్పటం కాదు.. సినిమాతో సమానంగా ఆ వేగాన్ని అందుకుని ఎప్పటికపుడు తనను అప్‌డేట్ చేసుకుని తన వ్యక్తిగత ఆశయాలను ఏవైనా, ప్రజలను రంజింప చేయటమే తన జీవిత ధ్యేయంగా అత్యధిక చిత్రాలు డైరెక్టు చేసిన మహా దర్శకుడు వి.మధుసూదనరావు ..జూన్ 14, 1923న జన్మించిన ఆయన శతజయంతి ఉత్సవాన్ని జూన్ 11న హోటల్ దస్పల్లాలో నిర్వహించనున్నారు.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.. ఈసందర్భంగా నిర్మాతల మండలి కౌన్సిల్ హాలులోజరిగిన మీడియా సమావేశంలో ప్రముఖ దర్శకుడు ఏ.కోదండరామిరెడ్డి, నటుడు శివాజీరాజా, వి.మధుసూదనరావు కుమార్తె



వాణిదేవి, మధు ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్ ప్రసాదరావు, ప్రిని పాల్ డాక్టర్.జి.కుమారస్వామి, యాక్టింట్ లెక్చరర్ గడ్డం ప్రశాంత్, ఆల్‌మండ్ అధినేత మధుసూదనరావు మేనల్లుడు నాని, దర్శకుడు కామేశ్వరరావు, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు కోదండ రామిరెడ్డి మాట్లాడుతూ, మధుసూదనరావుగారి వంటి మహానుభావుడి వద్ద తాను శిష్యరికం చేయటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. నేను చదువు మానేసి సినిమా పిచ్చితో మద్రాసు వెళ్లానని, అపుడు పి.చంద్రశేఖరరెడ్డిగారు మధుసూదనరావుగారి వద్ద అసోసియేట్‌గా పనిచేసేవారన్నారు. ఆయన ద్వారా గురువుగారిని కలిసే భాగ్యం, ఆయన వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసే అదృష్టం దక్కాయన్నారు. నా చేతి రాత నచ్చటంతో ఆయన నా తల రాత మార్చేశారన్నారు.. ఇపుడు ఆయన మహానుభావుడి శతజయంతి అంటే చాలా సంతోషంగా ఉందని మనిషిగా ఆయన మన ముందు లేకపోయినా దర్శకుడిగా ఆయన ప్రతిభ మరికొన్ని వందల ఏళ్లు బతికే ఉంటుందన్నారు. మధుసూదనరావు కుమార్తె వాణిదేవి మాట్లాడుతూ, నాన్నగారి శతజయతి సందర్భంగా ఆయన భావాలు కొంతవరకైనా జనాల్లోకి తీసుకెళితే బాగుంటుందని భావించామని అన్నారు. మీడియా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరవ్వాల్సిందిగా కోరతున్నామని, సినీ పరిశ్రమకు మొత్తానికి ఇదే మా ఆహ్వానం అన్నారు. కార్యక్రమంలో మధుసూదనరావు మేనల్లుడు నాని, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కుమారస్వామి తదితరులుమాట్లాడారు.. ఈసందర్భంగా మధు ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులకు దర్శకుడు కోదండ రామిరెడ్డి చేతులమీదుగా సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు.

## ఎన్టీఆర్ నేషనల్ లెజెండరీ అవార్డులు

ఫిలిం అండ్ టెలివిజన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దివంగత ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల ముగింపుని పురస్కరించుకుని తెలుగు సినిమా వేదిక సౌజన్యంతో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ లెజెండరీ నేషనల్ అవార్డ్స్ కర్టెర్ రైజర్ తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఆవిష్కరించారు.. మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నటుడు మనసైతం' వ్యవస్థాపకుడు కాదంబరి కిరణ్ అతిథిగా పాల్గొన్నారు. ఎఫ్‌టిసిసి అధ్యక్షుడు చైతన్య జంగా, తెలుగు సినిమా వేదిక




అధ్యక్షుడు వీస్ వర్మ పాలకపాటి, అవార్డుల కమిటీ సభ్యులు విశ్వనాథ్, రాంచంద్, నాగార్జునరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ ఆవిష్కరణకు గ్లోబల్ మోడల్ అవార్డు విన్నర్ ఐశ్వర్యరాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎన్టీఆర్ శతజయంతి ముగింపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనుండటం పట్ల మంత్రి తలసాని హర్షం వ్యక్తం చేశారు. ఎనిమిది రాష్ట్రాల ప్రతినిధులతో కూడిన ఈ సినీ సామాజిక పురస్కార సంబర ఈనెల 28న ప్రసాద్ ల్యాబ్స్ ఆడిటోరియంలో జరగనుంది.. సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొననున్నారని జంగా, వీస్ రమ్మ పాలకపాటి తెలిపారు.

## దేశభక్తితో కూడి యాక్షన్ ఎంటర్‌టైనర్

నిఖిల్ సిద్ధార్థ్ రా ఏజెంట్‌గా నటిస్తున్న చిత్రం 'స్పై'.. గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖరరెడ్డి, సిఇఒగా చరణ్‌తేజ్ ఉప్పలపాటి నిర్మిస్తున్నారు. సుభాష్‌చంద్రబోస్ జీవిత రహస్యాలపై ఈచిత్రం ఉంటుందని ముందే చెప్పారు. అందుకే తాజాగా న్యూఢిల్లీలోని చంద్రబోస్ విగ్రహం కర్తవ్య పథ్ వద్ద ఈచిత్రం టీజర్‌ను విడుదల



చేశారు.. కాగా ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వచ్చేసరికి 3మిలియన్ వ్యూస్‌కు చేరుకోవటంతో చిత్ర యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది.. అందుకే మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడింది యూనిట్.. నిఖిల్ మాట్లాడుతూ, ఎన్ని హిట్లు ఇచ్చినా ప్రతి సినిమా కొత్త ప్రయత్నమే అన్నారు. సై ప్ర మూవీకి హీరో కథే అన్నారు. ఈ మధ్య ప్రజలు ఇష్టపేడది మంచి కథనేఅన్నారు.. హీరో, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్నా కథ అనే సోల్ లేకపోతే బ్లాక్ బస్టర్ అవ్వదు అన్నారు. ఇలాంటి కథను రాజశేఖర్‌రెడ్డిగారు ఇచ్చారన్నారు.. సుభాష్ చంద్రబోస్‌గారి గురించి చాలా విషయాలు మనకు తెలియవు అని,, ఆయన స్థాపించిన ఆజాద్‌హింద్‌ఫౌజ్ దాని పనులుచాలా మందికి తెలియవు అన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు దేశానికి తెలియజేయాల్సిన పాయింట్ ఇందులో ఉందన్నారు.. చిత్ర దర్శకుడు , ఎడిటర్ గ్యారీ బిహెచ్ మాట్లాడుతూ, ఈసినిమాకు మొదటి తనను ఎడిటర్‌గా తీసుకున్నారని, ఆతర్వాత ఏమైందో కానీ నువ్వే డైరెక్టర్ అన్నారన్నారు. నా దర్శకత్వంలో తొలి చిత్రం నిఖిల్‌తో చేయటం ఆనందంగా ఉందన్నారు.. ఆయనతోపనిచేయటం చాలా గొప్పగా ఉందన్నారు. సాన్య, ఐశ్వర్య,లీడ్ రోల్స్ చేశారని అన్నారు. జూన్ 29న సినిమాతో మీకు ముందుకు రాబోతున్నామని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల, మరో సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్, సినిమాటో గ్రాఫర్ వంశీ పచ్చిపులుసు, ఫైట్ మాస్టర్ బాబీ, మాస్టర్ రాబిన్ సుబ్బు, నితిన్ మెహతా, నిర్మాత చరణ్‌తేజ్ ఉప్పలపాటి, నటి సాన్యఠాకూర్, ఐశ్వర్య మీనన్, మాటల రచయిత అనిరుధ్ కృష్ణమూర్తి, అభినవ్ గోమటం మాట్లాడారు.

## దీపావళికి 'జిగర్ తండా డబుల్ ఎక్స్'



రాఘవ లారెన్స్, ఎస్‌జె సూర్య ప్రధానపాత్రల్లో నటిస్తున్న యాక్షన్ డ్రామా 'జిగర్ తండా డబుల్ ఎక్స్' దీపావళికి రిలీజ్ కానుంది. ఈచిత్రాన్ని తమిళ, తెలుగు, హిందీ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.. దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో స్టోన్ బెంచ్ ఫిలింస్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ఈ కార్తికేయన్ నిర్మిస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌లోనే ఈసినిమా షూటింగ్‌ను స్టార్ట్ చేశారు. అప్పటి నుంచి శరవేగంగా చిత్రీకరణ పూర్తిచేసుకుంటోంది.. 2014లో విడుదలైన బ్లాక్‌బస్టర్ జిగర్ తండా చిత్రానికి ఇది సీక్వెల్... మూవీ అనౌన్స్‌మెంట్ వచ్చిన రోజు నుంచి ఈసినిమాపై మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయి.. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ మాట్లాడుతూ, జిగర్ తండా డబుల్స్ ఎక్స్ చిత్రాన్ని ఈఏడాది దీపావళి సందర్భంగా విడుదలచేయనుండటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రం కూడ బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందని భావిస్తున్నానని అన్నారు.

# అవహేళన ఎదుర్కొంటూ..ముందుకు



**మణిపూర్‌లో జరిగిన 59వ ఫెమినా మిస్ ఇండియా పోటీలో ఆ రాష్ట్రానికి చెందిన స్టెలా లువాంగ్ గూర్చి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. చిన్నప్పుడే మూర్ఛ వ్యాధి బారిన పడిన ఆమె అందగత్తె కావాలని కలలుకంది. వాటిని సాకారం చేసుకోవడానికి శక్తివంచన లేకుండా శ్రమించింది. ఇటీవలే జరిగిన అందాల పోటీల్లో రెండవ రన్నరప్‌గా నిలిచింది స్టెలా. నటిగా, యాంకర్గా, రైటర్‌గా కూడా రాణిస్తోంది. ఈ క్రమంలో ఆమె గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం..**

వారి నుంచి అవహేళనలు ఎదురయ్యాయి...

స్టెలా తల్లిదండ్రులు రతన్, ఆశలత, వీరికి ఎనిమిది మంది సంతానం. వారిలో స్టెలా ఆరో అమ్మాయి. వీరిది మణిపూర్‌లోని ఓ మారుమూల ప్రాంతం. స్టెలా బాల్యం ఎనిమిదేళ్ల వరకు సాఫీగానే సాగింది. ఆ తర్వాత ఆమెకు అనుకోని సమస్య వచ్చింది. దీని గురించి మాట్లాడుతూ 'నాకు ఎనిమిదేళ్ల వయసులో మూర్ఛ వ్యాధి వచ్చింది. ఒత్తిడి, ఆందోళన వల్ల ఈ సమస్య వచ్చింది. ఆ సమయంలో స్నేహితులు, టీచర్ల నుంచి మద్దతు లభించక పోగా, వారి నుంచి అవహేళనలు ఎదురయ్యాయి. దాంతో దాదాపు రెండు సంవత్సరాల పాటు పాఠశాలకు దూరమయ్యాను. ఆ సమయంలో నేను ఒంటరిదాన్ననే భావన కలిగేది. దానివల్ల నాలో ఆందోళన మరింత పెరిగేది. అప్పుడు నా తల్లిదండ్రులు ఎంతో తోడ్పాటు అందించారు. అమ్మ ఎక్కువ సమయం నన్ను కనిపెట్టుకునే ఉండేది. దాంతో నాలో క్రమంగా ధైర్యం పెరిగింది. ఆ తర్వాత నా మనసులోని భావాలను పేపర్‌పై రాయడం మొదలుపెట్టా. అది నాకు ఎంతో ధైర్యానిచ్చింది. ఆ తర్వాత యోగా, డ్యాన్స్ తరగతులకు వెళ్లాను. డాక్టర్ల దగ్గర పలు థెరపీలు తీసుకున్నాను. ఈ జాగ్రత్తలు పాటించడంతో రెండు సంవత్సరాల్లో ఈ సమస్య నుంచి బయటపడగలిగాను అని చెప్పుకొచ్చిందీ సుందరి.

**చదువులోనూ మేటి..** సాధారణంగా ఆరోగ్య సమస్యలుంటే చదువు కొనసాగించడం కష్టం. ఈ క్రమంలో స్టెలా రెండేళ్ల పాటు స్కూల్‌కు దూరమైంది. కానీ, చదవాలనే దృఢ సంకల్పం ఉంటే దేన్నైనా సాధించవచ్చని తను



నిరూపించింది. స్టెలా ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్ పూర్తి చేసింది. మరోవైపు మోడల్గా, టెలివిజన్ యాంకర్‌గా రాణిస్తోంది. స్టెలాకు మాజీ ప్రపంచ సుందరి ప్రియాంకా చోప్రా అంటే చాలా ఇష్టం ఆమెను స్ఫూర్తిగా తీసుకునే అందాల పోటీల్లో పాల్గొనాలని కలలు కంది. వాటిని సాకారం చేసుకోవడానికి యాంకరింగ్, మోడలింగ్ రంగాల్లో ప్రవేశించింది.

**కలను సాకారం చేసుకున్న వేళ..** అందాల పోటీల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో 14 ఏళ్ల వయసులోనే మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది స్టెలా. అలా 2016లో మొదటిసారి 'మిస్ మణిపూర్ పోటీలలో పాల్గొనడానికి దరఖాస్తు చేసుకుంది. కానీ, సాంకేతిక కారణాల వల్ల ఆమె అర్హత సాధించలేక పోయింది. హార్డ్‌వర్క్, స్వీయనమ్మకం ఉంటే దేన్నైనా సాధించవచ్చని బలంగా నమ్మే స్టెలా.. తిరిగి మరోసారి ప్రయత్నించింది. అలా 2017లో ఏకంగా మిస్ మణిపూర్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత మిస్ ఇండియా టైటిల్ కోసం రెండు సార్లు అడిషన్స్‌కు వెళ్లినా ఎంపిక కాలేకపోయింది. కానీ తన ప్రయత్నాన్ని మాత్రం ఆపలేదు. అలా ఈ సంవత్సరం మరోసారి 'మిస్ మణిపూర్ టైటిల్ గెలుచుకొని 'ఫెమినా మిస్ ఇండియా పోటీల్లో అడుగు పెట్టింది. ఈ పోటీల్లో రెండు రన్నరప్ గదా నిల వడంతోపాటు 'మిస్ గ్లామరస్ లుక్, 'మిస్ స్టైల్ ఐకాన్ టైటిల్లను కూడా సొంతం చేసుకుంది.

**సామాజిక సేవలోనూ...** మూర్ఛ వ్యాధితో బాధపడిన సమయంలో తనకెదురైన అవహేళన ఇతర చిన్నారులకు ఎదురుకాకూడదని ఆశించింది స్టెలా. ఈ క్రమంలో లింగ సమానత్వం, పిల్లలకు అనుకూలమైన విద్యావ్యవస్థ వంటి అంశాలపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే లింగ సమానత్వంపై తీసిన చిత్రంలో కూడా పాలుపంచుకుంది. ❑



**క్యారెట్లు నారింజ రంగులో అందంగా కనిపించడమే ఆరోగ్యానికెంతో మంచిది. వాటివల్ల ఎన్ని లాభాలున్నాయో తెలుసుకుందాం..**

- క్యారెట్‌లో ఎసికెబి విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియంలు ఉన్నందున ఇది మంచి పోషకాహారం.
- నెలసరి సక్రమంగా రాకపోవడం, రక్తం ఎక్కువ పోవడం లాంటి సమస్యలను నివారిస్తాయి. మెనోపాజ్ దశలో ఒంట్లోంచి వేడి ఆవిర్లు రావడం, మూడ్స్ మారిపోవడం కద్దు. అలాంటప్పుడు రోజూ ఒక క్యారెట్ తినడం వల్ల ప్రయోజనం ఉంటుంది.
- గర్భిణిగా ఉన్నప్పుడు, శిశువు పుట్టాక క్యారెట్లు తినడం వల్ల పాలు పడతాయి.
- అమ్మాయిలు ఎక్కువగా బాధపడే అంశాల్లో జుట్టు రాలిపోవడం ఒకటి. క్యారెట్లు తినడం వల్ల జుట్టు రాలదు. బాగా పెరుగుతుంది. చర్మానికి నిగారింపు వస్తుంది. ముడతలు రానీయవు కనుక వయసు మీదపడినట్లు అనిపించదు.
- ఆకలిని పెంచుతాయి. గుండెకు మంచిది. హైబీపిని తగ్గిసాయి. టైప్-2 డయాబెటిస్‌ను తగ్గిస్తాయి. మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు నయమౌతాయి. కేన్సర్ కారకాలను నియంత్రిస్తాయి.
- ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిలో కొవ్వు ఉండదు. కెలోరీలు తక్కువ కనుక ఊబకాయం రాదు. బరువు తగ్గాలనుకునే వారికి ఇవెంతో ఉపకరిస్తాయి.
- పిల్లలకు మంచి పోషకాహారాన్ని అందించాలనుకునే తల్లులు ఏదో రూపంలో చిన్నారుల చేత క్యారెట్ తినిపిస్తారు.
- మనకు ఎక్కువగా అందుబాటులో ఉండేది ఆరెంజ్ రంగు కారెట్లు. కొన్ని ప్రాంతాల్లో ఇతర రంగులూ దొరుకుతాయి. ఎర్రటివి శరీరంలో చేరిన మలినాలను బయటకు పంపితే, ఊదారంగు వావు, ఊబకాయ నివారణకు దోహదం చేస్తాయి. ముల్లంగికి మల్లే తెల్లగా ఉండే క్యారెట్ల పీచు అధికంగా ఉన్నందున జీర్ణప్రక్రియకు మరీ మంచిది.
- క్యారెట్ జ్యూస్ తాగొచ్చు. ముక్కలు లేదా తురుము తినొచ్చు. ❑

# మెనోపాజ్‌లో క్యారెట్..



# వేడుకల వేళ.. మెరిసిపోండిలా !

పెళ్లిళ్లు!
**ఎటు చూసినా వేడుకలు, పార్టీలే కనిపిస్తున్నప్పుడు మెరిపిపోవాలిగా మరి! అందుకు సాయపడేవే ఈ చిట్కాలు**

మీ చర్మ రంగుకు తగ్గ గ్లాసీ ఫౌండేషన్‌ను ఎంచుకోండి. ఇది చర్మానికి అంటిపెట్టుకొని ఉండటమే కాకుండా ముఖం నున్నగా కనిపించేలా చేస్తుంది. లేకపోతే మ్యాటే ఫౌండేషన్‌కు రెండు చుక్కల హైలైటర్‌ను కలిపినా సరిపోతుంది. తర్వాత కన్సీలర్ రావాలి. ఆపై పౌడర్‌ను రాసుకుంటే సరి. అన్ ఈవెన్ టోన్‌నీ సరిచేస్తుంది. . ఒమిక్రాన్ ఉన్న కాలం. కాబట్టి, మాస్క్ తప్పనిసరి. దీంతో ఫోకస్ అంతా కళ్లమీదకే పోతుంది. కాబట్టి వీటిపై ఎక్కువ శ్రద్ధపెట్టాలి. కనుబొమ్మలను తప్పక హైలైట్ చేయాలి. కనురెప్పలకు వాటర్ ప్రైఫ్ మస్కారా ఎంచుకోవాలి. కళ్లపై కాస్త హైలైటర్ రాస్తే సరిపోతుంది. 'చెంపలకు లేత గులాబీ బ్లష్, పెదాలకు లిప్‌బామ్, ఆపై లిప్‌టింట్‌ను రాస్తే మాస్క్ తీసేది కాసేపే అయినా మీ లుక్ మాత్రం అదిరిపోతుంది. ❑

# రొయ్యల కిచిడీ



**కావలసినవి**: శుభ్రం చేసిన రొయ్యలు, కారం, ఉప్పు పట్టించిన రొయ్యలు - కప్పు, పసుపు - అరచెంచా, సాంబార్‌పొడి - చెంచా, పచ్చిమిర్చి తరుగు - చెంచా, అల్లం వెల్లుల్లి పేస్టు - చెంచా, ఉప్పు - తగినంత, కరివేపాకు రెబ్బలు - రెండు, టమాటో, బంగాళాదుంప-ఒక్కోటి చొప్పున, కొబ్బరి తురుము - రెండు చెంచాలు, ఉల్లిపాయలు - రెండు బియ్యం -రెండు కప్పులు, నానబెట్టిన పెసరపప్పు -టేబుల్ స్పూను, మినపప్పు-టేబుల్‌స్పూను (నానబెట్టుకోవాలి), నెయ్యి - రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానం**: కుక్కర్‌ని పొయ్యిమీద పెట్టి నెయ్యి వేయాలి. అది కరిగాక ఉల్లిపాయముక్కలు వేయించాలి. అవి వేగాక పచ్చిమిర్చి గరుగూ, అల్లం వెల్లుల్లి ముద్ద, టొమటో ముక్కలూ, కరివేపాకు రెబ్బలూ, కొబ్బరితురుమూ, బంగాళాదుంప ముక్కలూ, రొయ్యలు వేయాలి. రొయ్యలు కొద్దిగా వేగాయనుకున్నాక కడిగిన బియ్యం, పెసరపప్పు, మినపప్పు, తగినంత ఉప్పు, పసుపూ, సాంబార్‌పొడి, నాలుగున్నర కప్పుల నీళ్లుపోసి మూత పెట్టేయాలి. మూడు కూతలు వచ్చాక దింపేస్తే చాలు. ❑

# ఏ సమయానికి ఏది మంచిది ?

**పాలు, పెరుగు, అరటిపండ్లు.. ఇవన్నీ ఆరోగ్యానికి మంచివే. కానీ ఏ వేళలో ఏది తినాలో తెలియపోతే మాత్రం మంచికన్నా హానే ఎక్కువగా జరుగుతుందట..**



**ఆపిల్:** ఈ పండ్లలోని పెక్టిన్ రక్తంలోని చక్కెర స్థాయుల్ని నియంత్రించి.. కొలెస్ట్రాల్‌ని అదుపులో ఉంచుతుంది. పెక్టిన్ అరగడానికి చాలా సమయం పడుతుంది. అందుకే ఆపిల్‌ని పొద్దున, మధ్యాహ్నం తినాలి కానీ రాత్రిపూట వద్దు.



**అరటిపండ్లు :** పొటాషియం పుష్కలంగా ఉండే అరటిపండ్లని చాలామంది తెలియక రాత్రిపూట తింటూ ఉంటారు. అలా తినడం వల్ల అజీర్తితోపాటు మ్యూకస్ చేరడానికి కారణం అవుతాయి. వీటిని వ్యాయామాలు చేయడానికి ముందు తింటే కావాల్సిన శక్తి అంది. శరీరం చురుగ్గా ఉంటుంది. అలాగే మధ్యాహ్నం భోజనం తర్వాత తిన్నా మంచిదే. రాత్రి భోజనం తర్వాత మాత్రం వద్దు.



**అన్నం :** కొంతమంది రాత్రిపూట అన్నం తినకపోతే నిద్రపట్టదు. కానీ అన్నం బరువు పెరగడానికి కారణం అవుతుంది. అందుకే రాత్రిపూట అన్నం తినేవాళ్లు వీలైనంత త్వరగా తినడం అది కూడా తక్కువ తినడం మంచిది.



**పాలు :** వీటిని ఉదయం పూట కన్నా.. రాత్రి నిద్రించే ముందు తాగడం వల్ల ఎక్కువ ఫలితాలు ఉంటాయట. మంచి నిద్ర పట్టి మరుసటి రోజుకి శరీరం చురుగ్గా ఉంటుంది. శరీరానికి అందాల్సిన క్యాల్షియం అందుతుంది.

**చికెన్ :** మాంసాహారం.. ఏదైనా సరే అరగడానికి ఆరుగంటల సమయం పడుతుంది. అందుకే దీన్ని రాత్రిపూట తినకపోవడమే మంచిది. ఒకవేళతినాలనుకుంటే గ్రిల్ లేదా బేక్ చేసిన చికెన్ మంచిది. ❑

# అతి మొహమాటం వద్దు..

మీకు తెలియకుండానే మిమ్మల్ని అతిగా పొగిడేసి నువ్వు మాత్రమే నాకీ పని చేసి పెట్టగలవని అనేవారూ ఉండరు. అలాంటప్పుడు పాపం నిజమే కావొచ్చు అని ఒప్పేసుకుంటాము. అది మనకి తలకి మించిన భారం అవుతుంది. చచ్చీచెడి ఒకసారి పూర్తి చేస్తాం. పదేపదే ఇలాంటివే జరిగితే మాత్రం సున్నితంగా నేను చెయ్యలేనని చెప్పేయండి.



1. బంధువులో, స్నేహితులో ఇంటికి వచ్చినప్పుడు నాకు అది తినాలనుంది. ఇది కావాలి. అనే గొంతెమ్మ కోరికలు సహజమే మీకు చేయటం రానివైనా, ఆ పని కోసం ఎక్కువగా కష్టపడాల్సొచ్చినా కూడా మొహమాటంతో చేస్తానని ఒప్పేసుకుంటాం. దాని కోసం బోలెడు శ్రమ పడి నాన హైరానా పడాల్సొస్తుంది. ఎవరైనా పని చెప్పగానే మన శక్తి సామర్థ్యాలేంటో అంచనా వేసుకోవాలి. ఆ తర్వాత వారికి అర్థమయ్యేలా దాన్ని వివరించాలి. నేను ఇప్పుడు దీనికి సమయం కేటాయించలేను. ఏమనుకోవద్దు అనే మాటలతో సానుకూలంగా తప్పించుకుంటే ఇద్దరికీ మంచిది. ❑

# అడుగులేసినా చాలు !

**వ్యాయామం చేస్తున్నారా? అంటే మనలో చాలామంది సమాధానం.. 'ఇంటి పని, వంట పని, ఆఫీసు.. ఇక టైమెక్కడ?' అని. కానీ ఏకబిగిన కాకపోయినా రోజులో వీలున్నప్పుడల్లా కొంత సమయం కేటాయించినా, కొన్ని అడుగులు నడిచినా చాలంటున్నారు నిపుణులు.**



వారంలో కనీసం 150 నిమిషాలకు తక్కువ కాకుండా రోజూ అరగంట వ్యాయామానికి కేటాయించాలంటున్నారు నిపుణులు. ఈ నియమం పాటిస్తే పక్షవాతం, గుండె పోటు, టైప్-2 డయాబెటిస్‌ల తోపాటు కొన్ని రకాల క్యాన్సర్‌ల నుంచీ దూరంగా ఉండొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు లెత్తడం, పరుగు లాంటి కఠిన వ్యాయామాలకు సమయం లేదనుకుంటే కాస్త మధ్యమస్థాయిని చేసినా మేలేనట. అంటే శ్వాస తీసుకునే, గుండె కొట్టుకునే రేటుని పెంచాలన్నమాట.

వ్యాయామం కోసం నడుస్తున్నారనుకుంటే అది రన్నింగ్‌లా కాకుండా, మెల్లగానూ కాకుండా మధ్యస్థంగా ఉండాలన్న మాట. రోజులో 10-15 సార్లు రెండు మూడు నిమిషాల చొప్పున వ్యాయామం చేసినా మంచిదేనన్నది నిపుణుల మాట. ఇలా విడిగా చేసినా, ఒకేసారి 30 నిమిషాలు చేసినా ఫలితాలు ఒకేలా ఉంటాయట. 2-3 నిమిషాలు వేగంగా నడవడం, మెట్లు ఎక్కడం, షాపింగ్ చేసినప్పుడు సంచులు మోయడం.. ఇవన్నీ వ్యాయామానికి చక్కటి ప్రత్యామ్నాయాలంటున్నారు. 2.30 నిమిషాల వ్యాయామానికి బదులు.. 60 ఏళ్లలోపు వారు రోజుకి 8-10 వేల అడుగులు, 60 దాటిన వాళ్లు 6-8 వేల అడుగులు నడిచినా సమానమైన ప్రయాజనాలుంటాయట. కాబట్టి వ్యాయామానికి సమయం లేదనే మాట మర్చిపోయి, వీటిలో ఏదోక మార్గాన్ని ఎంచుకోండి. ❑

# పిల్లల ఎదుగుదలలో..

**కొంత మంది పిల్లలు ఉత్సాహం, చురుకుదనంతో ఉంటారు. కొంతమంది పిల్లలు మాత్రం తరచూ అనారోగ్యంగా, పీలగా కనిపిస్తారు. పిల్లలకు ఆహారంలో పోషక విలువలు తగ్గితే, అది వారి ఎదుగుదలను ప్రభావితం చేస్తుందంటున్నారు నిపుణులు. ఎలాంటి ఆహారాన్ని అందించాలో సూచిస్తున్నారు.**

**ప్రొటీన్లు..** పిల్లల్లో ఎదుగుదల, జీవ క్రియలుసక్రమంగా జరగడంలో ప్రొటీన్లు ముఖ్యపాత్ర వహిస్తాయి. కణ విభజన, కొత్త కణాలు తయారీ, కండరాల్లో బలం, వ్యాధి నిరోధక శక్తి పెరగాలంటే ఇవి ఆహారంలో ఉండాలి. చర్మం, ఎముకలు, గోళ్ల ఆరోగ్యంలోప్రొటీన్లదే ప్రాముఖ్యం. చిక్కుడు, శనగలు, ఆకుకూరలు, గింజధాన్యాలు, విత్తనాలు, గోధుమ, బ్రౌన్‌రైస్, మొలకెత్తిన గింజలు, కూరగాయలు, మొక్కజొన్న, బంగాళాదుంప, బ్రకోలీ, గుడ్డు మంచిది. వీటితోపాటు పాల ఉత్పత్తులూ తప్పనిసరి.

**కార్బొహైడ్రేట్లు..** ఎక్కువ శాతం పీచు ఉండే కూరగాయలు, పండ్ల ద్వారా అందుతాయి. ఓట్స్, బ్రౌన్ రైస్, బంగాళాదుంపలు, తాజా పండ్లు, చిలగడదుంప, గుమ్మడికాయ వంటివి ఆహారంలో ఉండాలి. ఎదిగే చిన్నారులకు కొవ్వు అత్యవసరం. ఆలివ్, అవకాడో, కొబ్బరి నూనెలతో పాటు పచ్చికొబ్బరి, కొబ్బరిపాలు వంటివి పిల్లలకు ఇస్తే మంచిది.

**పీచు..** జీర్ణవ్యవస్థను మెరుగు పరచడంలో ప్రముఖపాత్ర వహిస్తుంది. క్యారెట్, బీట్‌రూట్, బ్రకోలీ, చిలకడ దుంప, ఆకుకూరలతో పాటు రాజ్మా, చిక్కుడు, శనగ గింజలు, ఓట్స్, విత్తనాలు, మొలకల్లో పీచు ఉంటుంది. అరటి, స్ట్రాబెర్రీ, అవకాడో, యాపిల్ వంటి పండ్లు తీసుకున్నా ఆహారాన్ని జీర్ణం చేయడమే కాదు, తిరిగి ఆకలి వేసేలా చేస్తాయి.




**విటమిన్లు..** ఎముకల ఎదుగుదలకు కాల్షియం తప్పనిసరి. ఆకుకూరలు, బాదం, చిరు విత్తనాలు, నువ్వులు వంటివి ఇవ్వాలి. అలాగే ఐరన్ రక్తాన్ని ఆరోగ్యంగా ఉంచి, ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్‌ను అవయవాలన్నింటికీ సక్రమంగా చేరేలా చేస్తుంది. గుమ్మడి, బాదం, జీడిపప్పు, ఆకు కూరలు, ఓట్స్, ఎండుద్రాక్ష వంటివి మంచివి. ఎసిడి, ఇకె విటమిన్లుండే ఆహారం వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్లవారీ వచ్చే పండ్లను తినిపిస్తే ఆరోగ్యం మీ చిన్నారుల సొంతమవుతుంది. ❑

# భవసాగరాన్ని దాటించు..



**ఆశా,** మోహాలనే రెండు చేతులతో భవ సాగరాన్ని దాటడానికి ప్రయత్నిస్తూ అష్టకష్టాల పాలవుతున్నాం. కానీ భగవన్నామమనే నావను ఆశ్రయించిన సులభంగా తరించవచ్చు అనే వివేకం మనలో ఉదయించకపోవటం వల్ల భవసాగరంలో మునిగిపోతున్నాం. ఒకసారి ఓ వ్యక్తి, విభీషణుడి వద్దకు వచ్చి నేను లంకా నగరం నుంచి భారత దేశానికి వెళ్లాలనుకుంటున్నాను. సముద్రం దాటటానికి ఏదైనా ఉపాయం చూపండీ అంటే, అప్పుడు విభీషణుడు అతని అంగవస్త్రానికి చివర ఒక వస్తును ముడివేసి, అతనితో ఇప్పుడు నీవు నిశ్చంతగా సముద్రం మీద నడుచుకుంటూ వెళ్లిపోవచ్చు. కాని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ ముడిని విప్పి చూడవద్దు అని హెచ్చరించాడు. ఆ వ్యక్తి విభీషణుడి మాటపై విస్వాసం ఉంచి సముద్రంపై నడక ప్రారంభించాడు. నేలమీద నడిచినంత సులభంగా నడిచి వెళుతున్నాడు. అలాకొంత దూరం వెళ్లాక అంగవస్త్రం చివర ఏమి కట్టాడో తెలుసుకోవాలనే కుతూహలంతో ముడివిప్పి చేశాడు. ఆకు మీద 'శ్రీరామ' అని రాసిఉంది. దానిని చూసిన వెంటనే 'ఓహో! ఇంతేనా!' అని అనుకున్నాడు. అలా అనుకున్న మరుక్షణం అతను నీటిలో మునిగి పోయాడు. భగవన్నామంపై విశ్వాసం ఉంటే సాగరంలో నావపై ప్రయాణించినంత సునాయాసంగా భవసాగరాన్ని దాటవచ్చు అదే పై సారంశం. భగవన్నామాన్ని భజించమంటూ 'సర్వదా సర్వభావేన నిశ్చింతైః భగవానేవ భజనీయ ః ఓ మానవులారా భగవంతుని పట్ల విశ్వాసాన్ని సడలనీయకుండా చింతలన్నీ వీడి ఆయనను భజించండి. అని హితవు పలికారు. భగవంతుని పట్ల సంపూర్ణ విశ్వాసం కలిగినప్పుడు అనన్య ప్రేమ జనిస్తుంది. అప్పుడు భగవంతుని స్మరించకుండా ఒక్క క్షణమైన ఉండలేం. అలాంటి స్థితి ఎలా లభిస్తుంది. అంటే 'అఖండ భక్తి ద్వారా అనన్యభక్తి సిద్ధిస్తుంది'. అని నారదమహర్షి వివరించారు. భగవన్నామస్మరణను భంగం కలిగించు వాటిని వదిలి నిరంతరం భగవంతుని స్మరించుట అనన్యభక్తి లక్షణం అలాంటి స్థితి పొందిన ఒకాకి కథను శ్రీ రామకృష్ణులు ఇలా ఓసారి శ్రీ రామలక్ష్మణులు పంపానది తీరాన నడుస్తూ వెళుతున్నారు. అప్పుడు లక్ష్మణుని దృష్టి ఓ కాకిమీద పడింది. ఆ కాకి దాహం తీర్చుకోవటానికి నది దగ్గరకు వెళ్లి నీటిని తాగకుండా తిరిగి వస్తుంది. ఆ కాకి మళ్లీ మళ్లీ అలాగే చేస్తుంది. ఆ కాకి వింత చర్యను చూసి లక్ష్మణుడు 'అన్నయ్యా! అదేమిటి ఆ కాకి దాహం తీర్చుకోడానికి నది దగ్గరకు వెళుతోంది. కానీ నీటిని తాగకుండా వెనుకకు వస్తుంది? అని రామున్ని అడిగాడు అప్పుడు శ్రీరాముడు 'లక్ష్మణా! ఆ కాకి రేయింబవళ్లు రామ నామాన్ని జపిస్తుంది. నీళ్ల తాగుతున్నప్పుడు రామ నామ జపం ఎక్కడ ఆగి పోతుందోనని దాని భయం అని కాకి అనన్యభక్తి గురించి వివరించాడు. ❑

ఆధ్యాత్మికం



# అభిషేక్‌కు చెప్పి మరీ సిక్స్‌కొట్టా!

## ఐపిఎల్‌లో సెంచరీ హీరో శుభ్‌మన్‌గిల్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్‌తోజరిగిన బ్యాచ్‌లో శుభ్‌మన్‌గిల్ 58 బంతుల్లో 13 ఫోర్లుసిక్స్‌లో 101 పరుగులుచేసాడు. సెంచరీ నమోదుచేసిన గిల్‌కుఐపిఎల్‌లో ఇదే తొలిశతకం. తన సెంచరీతో గుజరాత్ విజయంలో కీలకపాత్రపోషించిన గిల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. అవార్డు అందుకున్న సమయంలో తన ఇన్నింగ్స్‌పై గిల్ కొన్ని కామెంట్స్‌చేసాడు. ఎస్సార్‌హెచ్ టీమ్‌తో మ్యాచ్ ఆడితే తనకు పూనకాలు వస్తాయన్నాడు. సన్‌రైజర్స్‌తోనే ఐపిఎల్ అరంగేట్రం చేసిన తాను ఇపుడు సెంచరీకూడా అందుకున్నట్లు తెలిపాడు. భవిష్యత్తులో మరిన్ని సెంచరీలుచేస్తానన్నాడు. అభిషేక్‌శర్మ బౌలింగ్‌లోకొట్టిన సిక్స్ హ్యాపీ అనిపించింది. ఎందుకంటే ఆతనికి ముందే చెప్పాను. నువు బౌలింగ్‌చేస్తే సిక్స్‌కొడతానని చెప్పినట్లే సిక్స్ కొట్టాను. దేశవాళీ క్రికెట్‌లో అభిషేక్‌శర్మ, శుభ్‌మన్‌గిల్ పంజాబ్‌కుఓపెనర్లుగా ఉంటారు. ఈ చనువుతోనే గిల్ ఈ వ్యాఖ్యలుచేసాడు. తనకు సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లీ ఆరాధ్య క్రికెటర్లని చెప్పినగిల్ వారివల్లనే తానుక్రికెటర్ అయ్యానన్నాడు. తనకు క్రికెట్ అర్థమైనప్పటినుంచి కోహ్లీ నాకు హీరో అన్నాడు. ఆటపై ఆతడికి ఉన్న పిచ్చి, అంకితభావం, ఎనర్జీ నన్ను చాలా ప్రోత్సహించాయన్నాడు. ఆటపై ఎంతో మక్కువచూపేలా చేసాయని శుభ్‌మన్‌గిల్‌చెప్పాడు.

ఆట



## అర్జున్ టెండూల్కర్‌కు
# కుక్కకాటు

**ముంబయి:** ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ ప్లేయర్ సచిన్‌తనయుడు అర్జున్ టెండూల్కర్‌ను కుక్కకరిచిందని తెలిపాడు. లక్నోసూపర్‌ఝెయింట్స్ ంచుకున్న ఒక విడియోలోనే ఈ ఆసక్తికర సమాచారం వెల్లడి అయింది. యుద్వీర్‌సింగ్; మోసిన్‌ఖాన్‌తో మాట్లాడుతూ అర్జున్ టెండూల్కర్ తనను కుక్కకరిచిన విషయం బయటపెట్టాడు. ఎలా ఉన్నావ్ అని యుద్వీర్‌సింగ్ అడగ్గా కుక్కకరిచిందని అర్జున్ వెల్లడించాడు.
దీనితో ఒక్కసారిగా షాక్ అయిన యుద్వీర్ ఎప్పుడు అని అడిగాడు.
ఒకరోజు ముందు అని అర్జున్ టెండూల్కర్ బదులిచ్చాడు. ఈ విడియో ఇపుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీనితో ఆతని ఫ్యాన్స్ గెట్‌వెల్‌సూన్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.
కాగ ఆముంబయి ఇండియన్స్ మ్యాచ్‌తో ఈఐపిఎల్‌లో మంచి ఫామ్‌లోకి రావాలని అర్జున్ తహతహలాడుతున్నాడు. కొన్ని మ్యాచ్‌ల్లో అరంగేట్రంచేసినా ఫామ్‌లో మరింతగా రాణించాల్సిన అవసరం ఎంతో ఉంది.

## ఆరెంజ్ ఆర్మీ పతనానికి
# ఆ మూడే కారణం!



**హైదరాబాద్:** ఐపిఎల్ 2023సీజన్ ఆరెంజ్ ఆర్మీకి కలిసిరాలేదు. జట్టుసభ్యులు మారినా, కెప్టెన్‌ను మార్చినా, కోట్లఖర్చుతో స్టార్ బ్యాటర్లను కొనుగోలుచేసినా జట్టుతీరు మారలేదు. రెండుసీజన్ల మాదిరిగానే పేలవమైన ప్రదర్శనతో కనీసం ప్లే ఆఫ్స్‌చేరకుండానే నిష్క్రమించింది. 12 మ్యాచుల్లో నాలుగు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో తొమ్మిదోస్థానంలో నిలిచింది. చివరి రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా సన్‌రైజర్స్‌కు మేలు లేదు. వేలంలో స్టార్ ఆటగాళ్లను కొనుగోలుచేసి కోచ్, కెప్టెన్లను మార్చినా ఆరెంజ్ ఆర్మీ దశమారలేదు. వికెట్‌కీపర్ హెన్రిచ్‌క్లాసెన్ మినహా జట్టులోని ఓవర్‌సీస్ ఆటగాల్లు విఫలం అయ్యారు. హ్యారీబ్రూక్ పేలవంగా ఆడాడు.
కెకెఆర్‌పై సెంచరీ మినహా ప్రతిమ్యాచ్‌లోను విఫలం అయ్యాడు. కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ కూడా మారలేదు. గ్లెన్‌ఫిలిప్స్ సైతం ఆకట్టుకోలేదు. ఈ వైఫల్యాలు హెన్రిచ్‌పై ఎఫెక్ట్‌చూపాయి. స్టార్ బ్యాటర్లు రాహుల్‌త్రిపాఠి, మయాంక్ అగర్వాల్‌లవైఫల్యం ఆరెంజ్ ఆర్మీ కొంపముంచింది. బౌలింగ్‌లోకూడా ఏమాత్రం మెరుగుపడలేదు. సాధారణంగానే కనిపించింది. భువనేశ్వర్ మినహా మార్కోజాన్సన్, నటరాజన్; ఉమ్రాన్ మాలిక్, ఫజల్‌హక్, ఫరూఖీలు దారుణంగా విఫలం అయ్యారు. మయాంక్ మార్కెండే ఒక్కడే పదిమ్యాచ్‌ల్లో 12 వికెట్లుతీసాడు.
సులువుగా గెలిచే మ్యాచ్‌ల్లోకూడా ఓడిపోయారు. ఢిల్లీకేపిటల్స్, లక్నోసూపర్‌జెయింట్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో విజయం చివరినిమిషంలో వెనక్కుపోయింది. ఢిల్లీకేపిటల్స్‌తో 145పరుగుల స్వల్పలక్ష్యాన్ని కూడా ఛేదించలేకపోయింది. చేతిలో ఐదు వికెట్లు ఉన్నా చివరి 30 బంతుల్లో 30 పరుగులుచేయలేక ఓటమికి తలవంచింది. ఈమూడు మ్యాచ్‌లు గెలిచి ఉంటే సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్‌రేసులో నిలిచి ఉండేది.

## గుజరాత్ బ్యాటింగ్ ఆర్డర్‌పై కోచ్ సీరియస్

**అహ్మదాబాద్:** గుజరాత్ టైటాన్స్ కోచ్ ఆశిష్‌నెహ్రా ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌లో జట్టు బ్యాటింగ్‌తీరుపైఆగ్రహం వ్యక్తంచేసాడు. మ్యాచ్లట గిల్‌సెంచరీచేసినా గుజరాత్ గెలిచినా నెహ్రా మొహంలో మాత్రం సంతోషం కనిపించలేదు. అందుకు కారణం గుజరాత్ టైటాన్స్ బ్యాటింగ్ చివరిలో కుప్పకూలడమేనట. తొలి విన్నింగ్స్ అనంతరం కెప్టెన్ పాండ్యాతో ఆశిష్‌నెహ్రాడగౌట్‌లో నిలిచి సీరియస్‌గా చర్చించడం కనిపించింది. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. వాస్తవానికి ఎస్సార్‌హెచ్‌తో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. సాహా డకౌట్ అయ్యాడు. ఈక్రమంలో గిల్ సాయికిషోర్‌లు వేగంగా ఆడుతో రెండో వికెట్‌కు 14 ఓవర్లలోనే 147 పరుగులు తెచ్చారు. వీరి దూకుడుచూసి గుజరాత్ స్కోరు సులువుగా 220 లేదా 240 మధ్య ముగుస్తుందని అంతా భావించారు. కానీ సీన్ రివర్స్ అయింది. సెంచరీకోసం గిల్ మెల్లగా ఆడటం, అదేసమయంలో చివరి ఆరువోర్లలో కేవలం 41పరుగులుమాత్రమేచేసి ఎనిమిది వికెట్లు నష్టపోయింది. అందులో నాలుగు వికెట్లు చివరి ఓవర్‌లో నష్టపోవడం గుజరాత్ వీక్‌నెస్ బయటపెట్టింది. ఇదే ఆశిష్‌నెహ్రా కోపానికి కారణం అయింది. గిల్‌సెంచరీచేసినఅ భినందించకపోవడం కెమేరాలకు చిక్కింది. సాయికిశోర్, పాండ్యాలు ఔట్ అయ్యాక గుజరాత్ బ్యాటింగ్ ఆర్డర్ దెబ్బతినడంపై నెహ్రా సీరియస్ అయ్యాడు. బ్యాటింగ్ విఫలంపై పాండ్యాతో చాలాసేపు చర్చించాడు. ప్లే ఆఫ్స్ చేరే క్రమంలో ప్రతి మ్యాచ్ మరీముఖ్యం. అందునా ఎస్ఆర్ హెచ్ ఎప్పుడు ఎలా ఆడుటుందో తెలియదు కాబట్టే నెహ్రా అంత ఆగ్రహానికి లోనయ్యాడు.



# నాకిష్టమైన ఫుడ్ ఇక్కడ లేదు!

## రవిశాస్త్రితో గుజరాత్ బౌలర్ మహ్మద్‌షమీ

**న్యూఢిల్లీ:** గుజరాత్ టైటాన్స్ మరో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో చెలరేగింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 34పరుగుల తేడాతో గెలిచి ప్లే ఆఫ్స్‌లోకి వెళ్లిన తొలిజట్టుగా నిలతిచింది. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్‌గిల్ సెచరీతో వీరవిహారంచేస్తే బంతితో షమీ నాలుగు వికెట్లు తీసి జట్టు విజయానికి కీలకం అయ్యాడు. మ్యాచ్ అనంతరం ఎలాంటి డైట్ పాటిస్తావు అని కామెంటేటర్ రవిశాస్త్రి మాట్లాడితే దానికి షమీ సరదా సమాధానం ఇచ్చాడు.
నేను గుజరాత్‌లో ఉన్నానని, నాకిష్టమైన ఫుడ్ ఇక్కడ దొరడంలేదు. అయితేనేను గుజరాత్ వంటకాలను ఆస్వాదిస్తున్నట్లు చెప్పాడు. ఈమ్యాచ్‌లో షమీ నాలుగు వికెట్లు తీసిన మరో సీనియర్ బౌలర్ మోహిత్‌శర్మపై ప్రశంసలు కురిపించాడు. నేను నా బలాలపై దృష్టిపెడతాను. ఎప్పుడూ గుడ్ ఏరియాస్‌లో బంతులు సంధించేందుకే కృషిచేస్తానని రవిశాస్త్రికి చెప్పాడు. మిడిల్‌ఓవర్లలో మోహిత్‌శర్మలాంటిపేసర్ ఉండటంజట్టుకు ఎంతో కలిసివస్తోంది. ఆతడు తెలివిగా వైవిధ్యాన్ని జోడించి బంతులు వేస్తుంటాడని షమీ అన్నాడు. ఇప్పటికే ప్లే ఆఫ్స్‌లోకి చేరడంతో గుజరాత్ తన తర్వాత మ్యాచ్‌లో పలువురు కీలక ఆటగాళ్లకు విశ్రాంతి నివ్వనున్నట్లు సమాచారం. బెంగళూరు ఆర్సీబితో ఈనెల 21న గుజరాత్ తన చివరిలీగ్‌మ్యాచ్ జరగనుంది.

## ఐర్లాండ్‌తో సింగిల్‌మ్యాచ్‌కు లండన్ టీమ్!


**డబ్లిన్:** ఐర్లాండ్‌తోజరగనున్న ఏకైక టెస్ట్‌మ్యాచ్‌కు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. జూన్ ఒనటిన లండన్ వేదికగా ఈ టెస్టుమ్యాచ్‌ప్రారంభం కానుంది. ఈ టెస్టుమ్యాచ్‌కు ఇంగ్లండ్ స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ గాయం కారణంగా దూరం అయ్యాడు. అదేవిధంగా కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడుతూ గాయపడ్డ ఆ జట్టు వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ పూర్తి ఫిట్‌నెస్‌సాధించాడు. దీనితో ఆతడికి ఐర్లాండ్‌తో టెస్టు జట్టులో చోటుదక్కింది.



మరోవైపు కాలిగాయం కారణంగా సుమారు ఏడాదినుంచి జట్టుకు దూరంగా ఉన్న వికెట్‌కీపర్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టోకూడా ఈ టెస్టుతో మైదానంలోకి వస్తున్నాడు. ఇక టెస్టుల్లో ఇంగ్లండ్ వైస్ కెప్టెన్‌గా ఆలీపోప్‌ను సెలక్షన్‌కమిటీ నియమించింది. ఇక జట్టుపరంగా కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్, జేమ్‌స ఆండర్సన్, జోనాథన్ బెయిర్‌స్టో, స్టువర్ట్‌బ్రాడ్, హ్యారీబ్రూక్, జాక్‌క్రాలే, బెన్‌డకెట్, డాన్ లారెన్స్, జాక్‌లీచ్, ఆలీపోప్, మాథ్యూపాట్స్ ఆలిరాబిన్సన్, జోరూట్ క్రిస్‌వోక్స్, మార్క్‌వుడ్‌లు జట్టుసభ్యులుగా ఉన్నారు.


# విండ్‌ఫాల్ టాక్స్‌ను తొలగించిన కేంద్రం

**న్యూఢిల్లీ, మే 16:** చమురు మార్కెటింగ్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. పెట్రోలియం క్రూడాయిల్‌పై విధించే విండ్‌ఫాల్ పన్నును కేంద్రం రద్దు చేసింది. విడ్‌ఫాల్ టాక్స్ రద్దు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ప్రకారం ఈ సమాచారం అందింది. గత యేడాది జులైలో తొలిసారిగా ప్రభుత్వం ఈ విండ్‌ఫాల్ టాక్స్‌ను విధించింది. అప్పటి నుంచి ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. ఏవియేషన్ టర్బైన్ ఇంధనంపై విండ్ ఫాల్ టాక్స్ లేదు. ప్రతి 15 రోజులకు చమురు ధరల హెచ్చుతగ్గుల ఆధారంగా, ప్రభుత్వం చమురుపై విండ్‌ఫాల్ పన్నును సమీక్షించి మారుస్తుంటుంది. మే 1న ప్రభుత్వం పెట్రోలియం క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ టాక్స్‌ను టన్నుకు రూ.4100కి తగ్గించింది. దీనిని డాలర్ రూపంలో టన్నుకు 50.14డాలర్లుగా ఉంచారు. ఏప్రిల్ 19న క్రూడాయిల్‌పై రూ.6400 లేవీ పెంచారు. ఏప్రిల్ 4న ప్రభుత్వం క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ పన్నును టన్నుకు రూ.3500 నుంచి పూర్తిగా తగ్గించింది. వాస్తవానికి ప్రైవేట్ రిఫైనరీలు ఈ పెట్రోలియం ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించడం ద్వారా ఎక్కువ లాభం పొందుతున్నాయి. దేశీయ మార్కెట్‌కు బదులుగా చమురు ఉత్పత్తులను విక్రయించడానికి ప్రయత్నిస్తున్నాయి. దీనిని తగ్గించడానికి ప్రభుత్వం ఈ విండ్‌ఫాల్ పన్ను విధించింది. అంతేకాకుండా రష్యా నుంచి తక్కువ ధరకు చమురును దిగుమతి చేసుకుని ఎక్కువ ధరకు విదేశాలకు విక్రయించి లాభాలు పొందుతున్నారు. అయితే విండ్ ఫాల్ టాక్స్ తగ్గించడం వల్ల చమురు మార్కెటింగ్ సంస్థలకు లాభమని, ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం ఉండదని కొందరు చెబుతున్నారు.





# శాంటియాగో మార్టిన్‌పై ఇడి నజర్

**ముంబై, మే 16:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 2002 మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) నిబంధనల ప్రకారం లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ రూ.457 కోట్ల విలువైన చర, స్థిరాస్తులను స్తంభింప చేసింది. లాటరీ రారాజు నివాసాలు, కార్యాలయాల్లో మే 11, 12 తేదీల్లో సోదాలు జరిగాయి. మార్టిన్ మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని ఈడీ ఆరోపించింది. మార్టిన్, ఇతరులపై పిఎంఎల్ఎ కింద కేసు నమోదు చేశారు. కోయంబత్తూరులోని ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్ రిజిస్టర్డ్ ఆఫీస్ ప్రాంగణాన్ని, సిక్కిం లాటరీల మాస్టర్ డిస్ట్రిబ్యూటర్ శాంటియాగో మార్టిన్ నివాస ప్రాంగణాన్నే కాకుండా చెన్నైలోని అతని కుటుంబసభ్యుల వ్యాపారం, నివాసాల్లో ఈడీ సోదా చేసింది. కేరళ రాష్ట్రంలో సిక్కిం ప్రభుత్వ లాటరీల విక్రయాలకు సంబంధించి వివిధ శిక్షార్హమైన నేరాలకు సంబంధించి సిబిఐ తుది నివేదిక ఆధారంగా మనీలాండరింగ్ దర్యాప్తు ప్రారంభించింది. పిఎంఎల్ఎ పరిశోధనల నుంచి ఎస్.మార్టిన్, అతని అసోసియేట్ కంపెనీలు అండ్ సంస్థలు సిక్కిం ప్రభుత్వానికి ప్రైజ్-విజేత టిక్కెట్ల క్లెయిమ్‌ను పెంచి రూ.910 కోట్ల మేరకు చట్టవిరుద్ధంగా లాభపడ్డాయని కనుగొన్నారు. విలువైన చరాస్తులను స్తంభింపచేయ డానికి పిఎంఎల్ఎ కింద ఆదేశాలు జారీచేశారు. ఫిక్స్‌డ్‌డిపాజిట్లు, మ్యూచువల్‌ఫండ్స్‌తో సహా రూ.157.7 కోట్లు, రూ.299.16 కోట్లు విలువైన స్థిరాస్తి పత్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



# సెల్లర్ ఫీజులతో అమెజాన్ బాదుడు


**ముంబై, మే 16:** ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ కొన్ని కేటగిరీ వస్తువులకు సెల్లర్ ఫీజును పెంచింది. దుస్తులు, బ్యూటీ, కిరాణా, ఔషధాలు వంటి వివిధ రకాల వస్తువులపై విధించే సెల్లర్ ఫీజును సవరించింది. మే 31 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ఈ ఫీజు పెంచడం వల్ల ఆ భారాన్ని విక్రేతలు వినియోగదారుల నుంచి వసూలు చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అమెజాన్‌తో తమ వస్తువులను విక్రయించినందుకుగానూ విక్రేతల నుంచి కొంత మొత్తాన్ని అమెజాన్ వసూలు చేస్తుంది. ఇది ప్రతి కేటగిరీలో ఒక్కోలా ఉంటుంది. అమెజాన్ ప్రస్తుతం రూ.300 లోపు ఉన్న హెయిర్‌కేర్, బాత్, బ్యూటీ, షవర్ ఐటమ్స్‌కు 7శాతంగా ఉన్న ఫీజును 22.5 శాతానికి పెంచుతున్నట్లు అమెజాన్ ప్రకటించింది. మూలికలు, మసాలా దినుసులపై తక్కువ మొత్తంలో కొనుగోళ్లకు ఫీజును తగ్గించింది. అదే ఎక్కువ మొత్తంలో కొనుగోళ్లపై మాత్రం ఫీజును పెంచింది. కస్టమర్లకు చేసే తిరిగి చెల్లింపుల ఫీజును కూడా కొన్ని సందర్భాల్లో 40శాతం వరకు సెల్లర్లు చెల్లించాల్సి ఉంటుంది.



# వాణిజ్యం

# వొడాఫోన్‌లో 11వేల మంది ఇంటికి..

**ముంబై, మే 16:** అంతర్జాతీయ కంపెనీలు వరుసగా ఉద్యోగాలకు కోతలు పెడుతున్నాయి. అమెజాన్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 18వేల మందిని తొలగించగా, మరో 9వేల మందిని కూడా ఇంటికి పంపించనున్నట్లు తాజాగా ప్రకటిం చింది. ఇందులో భారత్ నుంచే 500 మంది ఉన్నారు. దీనికి తోడు ఇప్పుడు బ్రిటిష్ టెలికం జెయింట్ వొడాఫోన్ కూడా 11వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. కంపెనీ షేరు ధర రెండు దశాబ్దాల కనిష్ట స్థాయికి పడిపోయిన సమయంలో ఈ నిర్ణయం వెలువడడం విశేషం. పోటీతత్వాన్ని పెంచుకునేందుకు, కస్టమర్ల సేవల అనుభవాన్ని పెంచేందుకు పునర్ నిర్మాణంపై దృష్టిపెడతామని వొడాఫోన్ ప్రకటించింది. కంపెనీ వ్యయాలను పెద్ద మొత్తంలో తగ్గించుకోవడం ఉద్యోగుల తొలగింపునకు కారణంగా ఉంది. సులభంగా, చురుగ్గా సంస్థ నిర్మాణం ఉండాలని కోరుకుంటున్నట్లు వొడాఫోన్ నూతన సిఇఒ మార్గరిటా డెల్లా వల్లే తెలిపారు. ఆమె గత నెలలో వొడాఫోన్ కొత్త సిఇఒగా నియమితులయ్యారు. 'నా ప్రాధాన్యం కస్టమర్లు, సులభత్వరం, వృద్ధి. సంస్థను మరింత సరళంగా మార్చేస్తాం. సంక్లిష్టతలను తగ్గించి పోటీతత్వాన్ని పెంచుతాం. కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించడంపై వనరులను వినియోగిస్తాం అని ప్రకటించారు. 11వేల మందిని తొలగించడం అనేది వొడాఫోన్ చరిత్రలోనే అతిపెద్ద కోత కావడం విశేషం. వొడాఫోన్ నిర్ణయం భారత్‌లోని వొడాఫోన్ ఐడియా ఉద్యోగులపై ఎలాంటి ప్రభావం పడదు.



అమెజాన్ వెబ్ సర్వీసెస్, మానవ వనరులు, సపోర్ట్ ఫంక్షన్‌ల నుంచి ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సమాచారం. ఈ తాజా తొలగింపులు మార్చి 2023లో చేసిన 9వేల ఉద్యోగాల కోత ప్రకటనలో భాగమని అమెజాన్ తెలిపినట్లు తెలిసింది. మార్చిలో అమెజాన్ తన క్లౌడ్ సేవలు, ప్రకటనలు, ట్విచ్ యూనిట్ల నుంచి మాంద్యం భయాల కారణంగా దాదాపు 9వేల ఉద్యోగాలను తగ్గించేందుకు నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత కంపెనీ సుమారు 18వేల మంది ఉద్యోగులను తొలగించారు. గత కొన్ని సంవత్సరాలుగా కంపెనీ గణనీయమైన మొత్తంలో ఉద్యోగుల్ని తీసుకుంది. అయితే అనిశ్చిత ఆర్థిక వ్యవస్థతో ఉద్యోగుల కోత తప్పలేదని కంపెనీ తెలిపింది. 'మేము నివసించే అనిశ్చిత ఆర్థిక వ్యవస్థ, సమీప భవిష్యత్తులో ఉన్న అనిశ్చితి కారణంగా మేము మా ఖర్చులు, హెడ్‌కౌంట్‌లో మరింత క్రమబద్ధీకరించాలని ఎంచుకున్నాము' అని సిఇఒ ఆండీ జాస్సీ ఉద్యోగులకు జారీచేసిన మెమోలో పేర్కొన్నారు.


# కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించిన గూగుల్

**న్యూఢిల్లీ, మే 16:** ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం కారణంగా దిగ్గజ కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా గూగుల్ కూడా ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ చేపట్టింది. యూట్యూబ్ వివిధ సేవలకు మద్దతిచ్చే దానికి సంబంధించిన కాంట్రాక్ట్ వర్క్‌ఫోర్స్‌ను గూగుల్ తగ్గిస్తోంది. బిజినెస్ ఇన్‌సైడర్ ప్రకారం ప్రభావితమయ్యే కార్మికులు ప్రధానంగా యూట్యూబ్‌కి పనిచేసేవారే అని తెలుస్తోంది. వీరంతా యూట్యూబ్ సోషల్ మీడియా ఖాతాలకు పనులను నిర్వహిస్తారు. గూగుల్ జనవరి నెలలో కంపెనీ పేరోల్‌లో ఉన్న తన ఉద్యోగులను తొలగించడం ప్రారంభించింది. సెర్చ్ దిగ్గజం దాదాపు 12వేల మంది ఉద్యోగుల ఉద్యోగాలను తొలగించింది. కాగ్నిజెంట్ తన మొత్తం శ్రామిక శక్తిలో దాదాపు ఒక శాతం ఉన్న 3,500 మంది ఉద్యోగులను రెండేళ్ల వ్యవధిలో తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఐటి కంపెనీ పొదుపును పెంచుకోవడానికి కార్యాలయ స్థలాన్ని కూడా ఆప్టిమైజ్ చేస్తుంది. ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. భారత్‌లోని తనకున్న వివిధ వ్యాపారాల్లో 500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. నివేదిక ప్రకారం తొలగింపు ప్రక్రియ కొనసాగు




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే బాటలో పయనించాయి. ఏ దశలోనూ సూచీలకు కొనుగోళ్ల మద్దతు దొరకలేదు. చివరికి సెన్సెక్స్ 413.24 పాయింట్లు క్షీణించి 61,932.47 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 131.95 పాయింట్లు నష్టపోయి 18,266.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.21 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్‌కంపెనీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, సన్ ఫార్మా, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నాలుగవ త్రైమాసికంలో వెసువియస్ ఇండియా ఫలితాలు ఇన్వెస్టర్లను మెప్పించడంతో మంగళవారం ఈ షేరు 20శాతానికిపైగా పెరిగి రూ.2,268.80 వద్ద అప్పర్ సర్క్యూట్‌ని తాకింది. రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుపై ఎంపిఎస్ లిమిటెడ్ రూ.20 డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఈ షేరు 20శాతం ర్యాలీ తీసి 1082 రూపాయల వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.